శ్రీరస్తు.

శ్రీమత్పరదేవతాయైనమః.

పాణిగృహీత

ఇది

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులచే

రచియింపఁబడినది.

రెండవ కూర్పు.

కాకినాడ.

కాకినాడముద్రాక్షరశాలలో

ముద్రింపించి ప్రచురింపఁబడియె.



తిరుపతి వేంకటేశ్వరులు,

శతావధానులు.

ఉపోద్ఘాతము.

ఈకల్పితప్రబంధము పుచ్ఛా సీతారామయ్యగారి కంకితమీఁ బడినది. ఇది యధికప్రయత్నముచేఁ గను బలవంతపెట్టి యతనిచే రచియింపఁజేసినాఁడు. తుదకు జరుగకపోయినను మా కాయన చేయఁదలంచుకొన్న బహుమానము వేయిన్నినూటపదార్లు. ప్రకృతము గ్రంథనేత మృతిచెందినను దీనినిరచించి వినిపించినపిదప నాలుగుసంవత్సరములవఱకును చక్కఁగాజీవించియుండి మొదటఁ బ్రతిశ్రుత మొనర్చినధనము నీఁజాలక యేదోమిషవెట్టి నానాఁటికి మాకు విసుపుపుట్టించి "ఇఁకనితఁడు సన్మానించినను స్వీకరింపఁగూడ" దనునభిప్రాయమును బూర్తిగాఁగలిగించి యట్టి యుత్తరముగూడ మావలనఁగొనెను. ప్రప్రథమము చిత్తుకాగితములమీఁదనే పుస్తకమును బూర్తిగావిని పరమానందమునంది వెంటనే యచ్చొత్తింప నెంతో యత్నమొనర్చి "సన్మానానంతరమునఁ గాని ముద్రణమునకు వలనుగా" దని మేమడ్డుపెట్టుటచే నించుకయాగ్రహించి పైమొత్తమునకు నోటొకటి వ్రాసియంపెను. వెంటనే దానిపై వసూలుపెట్టి తిరుగఁగొట్టితిమి. పదపడి కొన్నాళ్ళ బందరుపురమ్ముననే యుండెనుగాని ధనలోభముచే సన్మానముమాత్రము జరిగింపఁజాలఁడయ్యె. అనంతరము తన యగ్రహారగ్రామమగు సిరిపురమునకు వాసముమార్చికొని యటనుండి యుత్తరముల మూలమున సన్మానించు నభిప్రాయమును తెలుపుచ్చుఁజొచ్చెనుగాని దైవ మనుకూలింపమిచేఁ గృతార్థుఁడుమాత్రము కానేరఁడయ్యె, తక్కినవిషయములెట్లున్నను నితఁడు ధనవ్యయమునకు మాత్రమించుకయు వెనుదీయువాఁడుకాఁడు. దాతృత్వముతోఁ పాటుగా నవ్యవస్థిత చిత్తత్వమీతనికి సహజగుణము. "అవ్యవస్థిత చిత్తస్యప్రసా

దోఽపి భయాకరః" అనికదా! పెద్దలు చెప్పుదురు. కావున నిట్టివానికంకిత ముగాఁ గృతిచెప్పుట మాలోపమే యని మేము వ్రాయుచున్నను లోకము నిశ్చయించుకొనక యెట్లుమానును? ఇతఁడంతలో దైవవశమున మృతిచెందెను గాని జీవించియున్నను సన్మానము చేయఁజాలఁడనియే మా నమ్మకము. సన్మానము కేమి? అతఁడెట్టివాఁడైనను "యశముకాఁ జిక్కుఁగదా? అతిప్రయత్నమునఁ గృతిచెప్పించుకొనుట" యనియూహించి "మరణాంతాని వైరాణి" యనుమాట స్మరించి యీమాకన్యక నతని పేరుమీఁదనే ప్రకటించితిమి. విశంతూద్వాహమంతగాఁ దప్పు లేనియిక్కాలమ్మున నీకన్యకకు బాల్యవైధవ్య మనుభవింపవలసినంత నిర్బంధనము లేశమును లేదు గాని యేమైనను నన్యథాకరించుటకు మనసొప్పినది కాదు. దీనిని సహగమనము చేయించవలెనను నూహ గూడ నుదయించినది కాని, యదియిప్పటిశాసనమునకు విరుద్ధమని తిరిగి యణాగిపోయినది. పదపడి యీవిశ్వస్థకు భరణప్రాప్తికలుగునను కొనవంతి కలిగినది. "కాకమాంసం తదప్యుచ్ఛిష్టం స్వల్పంతదపి దుర్లభం" అనురీతి నున్న యీ భరణమునందును మాకృతికన్యకిష్టము లేదు.... గుణదోషములు రసజ్ఞలోకమే నిర్ణయింపఁగలుగునుగదా? యని...... ....యింతతో నీయంశమును ముగించుచున్నాము.

తిరుపతి వేంకటేశ్వరులు.

ద్వితీయ ముద్రణపీఠిక.

చదువరులారా ?

ఈ కబ్బమునుగూర్చి వ్రాయఁదగు నంశములన్నియు మొదటి పీఠికయందే వ్రాయఁబడియుండుటచే నిపుడు నూతనముగా నిందు వ్రాయఁదగు నంశము లెవ్వియును లేవు కాని ముద్రాయంత్రమునందలి యక్షరములు బొత్తిగా నలిగియుంటచేఁ బ్రతిపుటయందును నెన్నియో యచ్చుతప్పులు కలవు. అందు "ం, న, వ, మ, గ, వి, ఈయక్షరములు చాలభాగ మంటనే లేదు. మఱికొన్ని యక్షరములుకూడ నంటనివి కలవుగాని యవి యంత బొత్తిగా నంటకపోలేదు. ఇఁక ప్రూపుచూచువారి ప్రమాదమువలనఁ గలిగిన లోపములు మాత్రమీక్రిందఁ జూపి విరమించుచున్నాఁడను.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	2	కఁట	కట
6	4	నేమమూ	నేమమో
6	20	భంబు	భంపు
8	12	స్నైక	న్నైక
8	23	గజ్జు	గుర్తు
8	24	జాతి	జాతిక
14	18	లోగ	లోఁగ
15	23	[illegible]	[illegible]
19	3	జని	జాతి
19	12	బెంకి	బెంకె
20	14	ల్లాలి	ల్లాలు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
24	24	నొక్క	కొక్క
25	6	లును	లను
26	27	వ్యా	వ్యాని
27	11	ఁగుటెఁ	గుటి
27	15	గోర	గోరి
30	13	నిచ్చలు	నిచ్చల
33	24	గ్గునడ	గ్గుండ
34	8	బిడ	బిడి
38	9	తఁగా	తిఁగా
38	9	మురన్	ముఁన్
38	15	యమున్	యముం
39	10	దజలె	దఁజల్లె
42	1	డునున్	డుమాన్యుఁడునుఁ
44	7	చెప్పిన	చెప్పినన
46	9	చెనటి	చెనఁటి
46	27	నీటి	నీటు
47	4	భుజఁగు	భుజగు
50	8	దుండు	తుండు
50	10	నది	నయది
51	3	లేద	లేవ
51	20	నొప్పు	నొప్ప
52	4	బోవు	వోవు
54	17	టొప్ప	టొప్పు
58	1	సల్సె	సల్పె

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
58	4	సూపి	జూపి
59	10	వటందు	వటంచు
60	2	దున	దన ?
61	5	జల	బల
62	3	యిచు	యించు
66	10	స్యాందా	స్యానందా
68	23	వేళ్ళనో	వేనోళ్ళ
70	10	దేని	డేని
70	11	గుర్తై	గుర్తై
76	7	మిాతని	మూతని
77	22	సందు	నందు
78	4	త్రోష	రోష
83	23	ట్టుల	నట్టుల
88	24	చవు	చనవు

ఈచూపినవి ముఖ్యమైన ప్రమాదములు అంటలేదని మొదట సూచించిన పూర్ణానుస్వారములోనగునవి దిద్దనేలేదు. అవి తఱచుగా బ్రాసస్థానమందుఁగూడ నున్నవి. కావున దిద్దకున్నను సులభముగాఁ బ్రాసస్థానమందుఁగూడ నున్నది. కావున దిద్దకున్నను సులభముగాఁ దెలిసికోవచ్చును. అట్టివి కొన్ని యితరస్థలములయందును గలవు. ప్రాజ్ఞులే ప్రమాణమని యుపేక్షింపఁబడియె.

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి,
శతావధాని.

శ్రీమత్పరదేవతాయై నమః.

పాణిగృహీత.

(తిరుపతి వేంకటీయము.)

ప్రథమాశ్వాసము.

శ్రీదుం డాప్తుఁడు గౌరి భార్య, యచలశ్రేష్ఠమ్ము వాసమ్ము, వి
ఘ్నాదుల్ వాపెడివాఁడు పుత్త్రుఁడు, శుభం బర్పించు శబ్దమ్ము సే
రై దైవారెడి వేల్పు నిత్యకరుణావ్యాప్తుండు పుచ్ఛాశ్వయుం
డాఁ దాత్పర్య మెఱుఁగఁ బ్రోచు నలసీతారామనామాంకితున్. 1

చ. గురు వగు బ్రహ్మపండితుఁడు స్నతిసల్ప జగత్ప్రసిద్ధవా
గురు లగు సంస్కృతాంధ్రకవియోగుల మ్రొక్కుదు నేఁటిమేటులన్
గరము బహూకరించి యిఁకఁ గాకవితాభువనైకరాజ్యభా
స్వరులగు నామమాత్రకవిచంద్రులకున్ బొనరింతు మంజలుల్. 2

తే. గీ. లజ్జ గల్గిన పూర్వకాలమ్మువారుఁ, గోటి కొక్కఁడు గల్గెఁబో! కవి, నేఁటి
కాలమం దేమికర్మమో కవులనాఁడు, దొంబరులు కుపదమ్మునఁ దూఁగుమండ్రి. 3

ఉ. కైత యొకండు గా దిపుడు కాలము సర్వకు మారె వ్యర్థపుం
జాతురి హెచ్చె నల్ప మగుసాహితితోఁ బెదపెద్దపత్త్రముల్
చూతురు తప్పు దిద్దురు, కురత చచ్చెఁ గవీంద్రులందు సీ!
మాతులు గట్టిపెట్టికొనఁ బోలదె? సత్కవులైనవారికిన్. 4

చ. తగుదుమొ లేదొ యంచు మదిఁ దత్తరపాటొకయింత లేక "మీ
దగుకయితమ్ము సూచితిమి బాం దది యుం దిది" యంచుఁ బత్త్రముల్
దగులుతు రందుకోసమె మొదల్ దమ రంపుదు రిక్కవుల్ వృథా
యగుఁగద! వీరిసమ్మతము, లహో! తగువారి కివేల? కాల్పనే. 5

తే. గీ. అన్ని పాత్రమ్ములకు మొద లెన్ని ప్రటలో, నింక సభిసందనములతో దండుగకట్టు
యొక్కఁ డేనియు నిజముగ నూహ వ్రాయఁ, డట్లు వ్రాసిన నద్దాని నడఁతు రొకఁట. 6

తే. గీ. భారతముపై నెవరి యభిప్రాయ ముండె, మనుచరిత మొద లేరి సమ్మతులు నిలిచెఁ
దీపి లేని ఫలమ్ముపైఁ దేనె చిలుక, నేమి యగుఁ దీపి గలదాని కేమి వలయు. 7

తే. గీ. చేతఁ గాని శతావధాని చేతివ్రాఁడ, సర్టిఫికెట్లు కట్టలే, సహజశక్తి
గలుగువారల, కవి యేల? కాల్పనే స్వతఃప్రకాశుఁడు గోరునే? తనకు దివ్వె 8

క. "సంగీతసాహిత్యులు వా, గంగనకుఁ గుచము" లనుట "హాస్యాస్పద" మం
చుం గన్నులుగా దిద్దెడి, శృంగారవిదుల్ కవీంద్రు లిక్కాలమునన్. 9

ఉ. ఇంతకు నింత మాత్ర మగు నీక నిన్నయనంబులుగూడఁ జూఁబనా
శ్రాంతము లౌట మోటనుచుఁ గాళ్ళకు మార్తురొ వేఱె శృటందురో
తింత్రిణికాఫలమ్ము లనఁ దీఱదె? పూర్వకవీంద్రు లక్కటా!
యింత వివేకముం దెలియరే? యది దిద్దెడిపాటివారమే? 10

క. స్తనశల్యపరీక్షకుఁ బో, యిన ఫలముం గలదె! వాని నిటు పోల్చినచో
య్యానఘునిభావము నెఱిఁగినఁ, జనుఁ దేఁగతి దిద్దు? నది రసం బెటు లిచ్చున్. 11

తే. గీ. ఇంతమార్దవ మెఱిఁగియు నిహిహి! వీరు, బాలకుల కంచుఁ జేసిన పాఠపుస్త
కమ్ముల నఖరోగములఁగథ నిముడఁజేసి, రటను పాధ్యాయు లెటు చెప్పఁగునో? యకట!

ఉ. కంకురుకుంక లైనఫలు గాకికలార్థుల కెట్లు పాఠ మీ
యంకుపురాణముల్ నయభరప్రద మంచు వచింప నొప్పు? నా
శంక యొనర్పరే? నగరె? "సర్వము నీతికె" యందురేని మీ
సాంకునిఁ జెల్పు నారతిరహస్యము పాఠము సెట్టరాదొకో! 13

తే. గీ. తగినసామగ్రి దొరకిన ధార లేదు, ధార గల్గిన సామగ్రి దనరఁ బోదు
రెండు గల్గినవారితో నొండు గల్గు, వారు డీకొన నది గుంబాటు గాదె? 14

ఉ. కొంచెము గొప్ప సంతసము గొల్పినఁ జూడుఁడు చించివేయుఁ డే
మంచియు లేనిచో, నివియె మా నమనమ్ము, లనుగ్రహించి మ
న్నించుఁడు కాశినాథబుధనేతవిధాన వృథావివాదముల్
పెంచకుఁ డాగ్రహించకుఁడు "పెప్పెపె" యందురు మే మెదుర్కొనన్. 15

చ. పరిణతశక్తులైన యలభారతపుంగవు లట్టులుండ ము
ష్కరుఁ డనిపించుకొన్న కవిసామజసింహము రామకృష్ణ వా
గ్విరచనగూడఁ జూడుఁడు ప్రివేశఫలమ్ములు చిన్నచిన్న వ్యా
కరణపుఁబొత్తముల్ గొణిగి కయ్యముఁ బెంచకుఁడయ్య! వాగ్విదుల్. 16

క. తొలిబాసయందుఁబలె నీ, తెలుఁగుంబాస వెలయించుదీపము లేమిన్
విలువగలకవులలక్ష్య, మ్ములె తా మీభారమెల్ల మోయఁగవలయున్. 17

క. ఈభాగము మే మల దే, వీభాగవతమ్మునందు వివరించితి మీ
క్షోభ యిట్లు మరల నేల? ప, రాభవ మందకుఁడు పైకి రాకుఁడు కవుల్. 18

ఉ. కాలముఁ బట్టి దేశమును గాంచి ప్రభుత్వము నెంచి దేశభా
షాలలితాంగి మాఱు టది సత్కవిసమ్మత మౌట నన్యదే
శ్యాలను నాంధ్రభాషఁ గలపౌటను నౌచితిఁబట్టి మేము క
బ్బాలను వాడుచుంటి మని పండితు లేగతి నొప్పకుందురో. 19

మ. అగుఁ గావ్య మ్మిది, యైనన్ బ్రహసనప్రాయమ్ము, ప్రారంభమా
దిగ దీనన్ బలుచోటులన్ బొసఁగు నెంతేనిన్ రసాభాస, రో
మగునన్ నాయికచేఁత, దుర్విటులనిర్మర్యాదవాక్యమ్ము, లొ
ప్పుగ దానిన్ వెలయించుఁ బండితులు తప్పుల్ దీతురేమో కదా! 20

తే. గీ. కవిత యన్నపు డెవరివాగ్రచన యెట్లొ, దాని కనుకృతి సేయుటే తగినఫణితి
అంతియేకాని యెల్లెడ ననుగుణపు, శైలి గల్పించు టది యేట్రిచంద మకటా! 21

తే. గీ. మాలపల్లె వర్ణించుచో మహినుతులను, జెప్పుగతి దుర్విటులు వాడుతప్పుమాట
లెంతమృదువుగా మార్చినఁ గొంతయైనఁ, బచ్చి యుండక మాన దప్పట్లు నిజము. 22

క. అనరాదు గాని యప్పక, విని "గనులున్ జనులు మొదలు వేయఁదగని" వం
చనయె నివి భారతాదులఁ, గనుఁగొనెనో లేదొ, శతము గన్నదు నకటా! 23

ఉ. తా నొనరించుకట్టునకుఁ దప్పినపాత్రము లెన్నియెన్నియో
మానుగ లక్ష్యసంగతుల మన్ననచేసి యదేమిపాపమో!
మానెను బోతరాజకవిమండనువాగమృతంబు గ్రోలతే,
కైనను దోసముల్ గలవె? యయ్యెడఁ జక్కఁగఁ జూచువారికిన్. 24

ఉ. ఊషను రేఫను జెలిమి రాదని పెద్దవివాద పెంచెఁ దా
నేకళనుండి వ్రాసెనొ కవీంద్రుఁడు నన్నయ, కల్పయాని వా
రే? కవు లొక్కరే, మధురేఫలె యివ్వి? ననల్, కసల్, లడల్,
గాక యభేద మీయొకటి కా? తగుమంచుట, మేలు మేల్! బళీ! 25

శా. శ్రీనాథాదుల లేనిలోపములు వర్ణించెన్, రలాభేదసం
ధానంబున్ దోఁదెంచె దిద్ది, యది గన్నన్ నవ్వరే! శాబ్దికుల్,
తా నేయేయువి లేవనెన్ దనకు నంతర్వాణు లౌనత్కవీ
శానుల్ వారిరి విస్తరించుటకు శాస్త్రం బెట్లు వీ లయ్యెడన్. 26

క. ఎటేఁగి ప్రయోగించినదో, యెఱుఁగనిదో తెలియవలయు నిచ్చో నలవ్యా
కరణపుభాష్యములో వ్రా, సిరి చీవా ట్లిడిరి లక్ష్యసిద్ధి దెలుపుచున్. 27

క. ఎన్నెన్ని పొత్తములు కవు, లెన్నెన్ని విధాలఁ జెప్పి రెన్నెన్ని విశే
షోన్నతు లరయ్యెడఁ గన్నను, నన్నియుఁ దెలియంగ శక్యమా? యొక్కనికిన్. 28

తే. గీ. వాడిదౌర్బల్యమే కాని లేమ వాద, దుర్బలత్వము, లక్ష్యముల్ దొరక వనుట
బొత్తిగాఁ దప్పు, తెలుఁగున బొంకి రిట్లు, సంస్కృతమ్మున నింతగా సాగ దాట 29

ఉ. ఇంతకుఁ బోతరాజకవి నీరఁడు దాఁ బహిపెట్టె దానిచే
నింత లిఖింపఁగావలసె నిందుకుఁ దిమ్మకవీంద్రుఁ డేమి, ను
ప్పొంకులు తక్కలాక్షణికు లందఱు నేమి, యెదిర్చి యక్కవిన్
గాఁతికిఁ దెచ్చి గప్పకవి కా దనుమాత్రములోనఁ బోయెనే. 30

మ. యతియో ప్రాసయొ తప్పు చేరికిని రాదా? దానఁ బాండిత్యవి
స్ఫురికిన్ లోపమె? భ్రాంతి పండితులకే, "యేవార్థమప్యర్థయ"
న్మితిపూర్వోక్తి దలంపఁ డొందఱును దా మీపూర్వపుంబొత్తముల్
వతి మన్మఖ్యులు దిద్దకే కలిగెఁ బ్రామాణ్యమ్ము, యోజింపుఁడీ. 31

ఉ. వారికి నిచ్చరచ్చుగతి వారును వారును దిద్దరేని యా
భారతమాదిగాఁ దెలుఁగుబాసను సంస్కృతమందు నొక్కటే
దారిని బోవు పాఠములు, దానికిఁ గారణ మేమి? యిప్పు డు
ద్ధారరచయితాల్లయమ్ములకు దప్పులుప్పులు కొన్ని చొప్పడున్. 32

వ. అని శిష్టాచారచ్ఛలమ్మున నాత్రిప్రాయమ్ముగ నించుక చర్చించి యొక్కడఁ గార్య
వశమ్మున బృందావనపురమ్మున కరుగుటయు నయ్యెడ నా బాల్యమిత్రుండును నశా
దిపవిత్రతర పుచ్చావంశసంభూతుండును గానరసకోవిదుండును గవితామాధురీసురీ
ణుండును నగు సీతారామనామకవిప్రధనదతనూజుం డొక్కవాఁడు.

ఉ. తా నొకపార్శ్వనిన్ శ్రుతినుతారముగాఁ దగు దాని నూని డెం
దానపుఁ బ్రీతి గొల్పఁగతిఁ దానముఁ బల్కఁగఁ జేయుచున్ మఱిన్
దానికి వేఱుగానిగతిఁ దంబుర మీటుచుఁ గొంద ఱెల్ల "రా
నా" నమరీతిఁ బాడ నది పాయుగ వించుఁ దదేకచిత్తుఁడై. 34

వ. కొండొకసేపు విస్మృతసకలప్రపంచుండై కాలక్షేప మ్మొనరించి చిఱునవ్వు నవ్వు
చు భక్తిపురస్సరమ్ముగా నిట్లనియెను. 35

చ. "తిరుపతివేంకటేశ్వరులు దివ్యనిమాటలతోడ నూతి పా
మరులకు మెచ్చుగాఁ గవిత మంచిగఁ జెప్పెద" రంచు వించు సం
బరపడుచుంటె కాని యొకపాటిప్రబంధము నైనఁ గైకొనన్
జిరమునుండి యత్నమును జేసితిఁ గానయితిన్ గృతార్థుఁడన్. 36

తే. గీ. ఆత్మకూరునృపాలునియట్లు మిమ్ము, నేనుఁగంబారి నెక్కింప నేమి కాని
తక్కసమ్మాన మొనరింపఁ దగినపాత్రి, సిరి గలదు నుంచు నాకు లచ్చిపతికరుణ. 37

చ. అన విని "నీ కొసంగు టొకయబ్బురమే? మఱి విప్రులందు శుల్
ధనమున దాతృతాగరిమఁ దక్కప్రశంసల నూటనాఁటఁ ద
క్కిన గలరే? నినుఁ దొరయఁ కీర్తిపరుల్, కయికొమ్మవశ్యమున్
మనమున శిష్టమైనకృతి మాన్యతరున్ దగుదాని" నావుడున్. 38

ఉ. ఇప్పటికెంత లేదనిన నిర్వదికిన్ బయినుండు మీకృతుల్
తప్పక సేయ నాశతవధానపుఁబద్దెములున్ నృపాళిపై
గుప్పినపద్యముల్ గలవు కొల్లలు, భాగవతంబు దీనిలో
గొప్పది, దాని నేను మనుగోరితి, నీ యకపోతి రెందునో? 39

మ. ఋతువుల్ పర్వతముల్ సముద్రములు నీరేజాకరమ్ముల్ శత
క్రతుముఖ్యామరసంఘముల్ తఱచుగాఁ గబ్బమ్ములన్ దెల్పెడన్.

శ్రితులన్ దన్పుచు నటంచు జేసి యిఁక నేఁ జోద్యమ్ముగా నూత్నపుం
గృతి నిర్మింపఁగఁ గోరెదన్ నయమునన్ శృంగారమున్ మీఱఁగన్. 40

చ. మనుజున కెద్దిరా యొకతె మానినియుండుట యొప్పునో? కుల
మ్మున కనుకూలమైన విరిబోణియె యెంచఁ గనేమమా? యిటన్
మనమున నెంచిచూడ నెటు మంచియిహమ్ముఁ బరమ్ము వాయదో?
వినవలె దీని కెంతయును వీలగు గాథ రచింపఁ జొప్పగన్. 41

వ. అని సకర్పూరతాంబూలమ్ము గట్టి యంబరాద్యర్పణమ్ముల సంతుష్టి గావించుట యు
నలరి యతని డెందమ్ము చందమ్ము గుఱుతెఱిఁగియు మఱింత విశదీకరింపఁదలంచి
యతనిన్ గూర్చి. 42

ఉ. పాణిగృహీతి యందురు వివాహితయైనసతిన్, దనంతఁ దాఁ
బాణి గ్రహించి యుంచుకొను బానిసతొత్తును శాబ్దికాగ్రణుల్
పాణిగృహీత యందు రొక వర్గమునందు నెకాక యెన్నిరో
పాణిగృహీతికిన్ గలవు పాణిగృహీతకునన్ బ్రభేదముల్. 43

ఉ. దున్నయు నేనుఁగున్ సరిగఁ దూఁగునె? యంచయుఁ గొంగ యొందు నే
నెన్నఁడు గాని సాటిగను నే? మఱియెక్కడి కెక్కడి? దక్కటా!
వన్నెయు వాసియున్ సుపథవర్తనమున్ జెలువారు భార్యకున్
మున్నరికంపుఁదొత్తునకు మాధురులెట్లుఁ గలుగు లే రహో? విటుల్. 44

వ. అన నతం డిట్లనుఁ.

చ. విటులకు బుద్ధివచ్చుగతి వేశ్యలకున్ దలవంపుగా వికం
కటపదగుంభనమ్ములను గాక కడున్ సులభంబుశైలి నొ
క్కటి రచియింపుఁడీ! కృతిని గైకొనఁ జిన్నటనాఁటనుండి మి
క్కుటముగ నన్ను నెక్కలుపు కోరిక లిప్పటి కీరికల్ గనన్. 45

వ. అనుటయు

ఉ. ఇందుకు గ్రంథజాలము లనేకము లున్నవి దుష్ప్రవర్తనం
బందుఁ బురాకృతంపుసుకృతాతిశయమ్మునఁ గాలువెట్టకే
డెందము తక్కయుండదట చెప్పరమై యటుగాక తక్కినన్
విందుమె? యెందు నేనియును వెన్కకుఁ దీయఁగఁ జేయు కబ్బముల్. 46

చ. సుకృతపుబుద్ధి మూఁటఁబడె సుందరియే గుణవంతుఁ డోఁచు దు
ష్కృతులె యాగమమ్ములగు జావళులే నయబోధకమ్ములౌ
నకటకటా! యొకానొకని కగ్గలమై తగుజన్మమునం,
దొకనికి బుద్ధిమార్పడకయుండుఁ బురాకృతపుణ్యసంపదన్. ౪౭

వ. అయినను బోధించువార లసదని నీతన్ బోధింపమానఁదగదు గాన నీమనోరథంబుచొప్పున నట్లన చెప్పెదమని యంగీకరించి యాచార్యులు కతఁడు కృతినేతయగు నతని వంశ మొక్కింత వర్ణించెదము. ౪౮

బ్రహ్మముఖోత్పన్నంబై యొప్పుచు ప్రశస్తి కెక్కు బ్రాహ్మణవర్ణంబునం దొక యవాంతరశాఖ యగు వెలనాటి వంగడమ్మునందు గౌతమసగోత్రమ్మున "పుచ్చా" నామక వంశమ్మున ననేకులు మహామహు లుద్భవించి యశమును గాంచి మించిరి. అందుఁ గాలక్రమమ్మున విశ్వనాథభొట్లు ధన్యుండుదయించె, నియ్యనఘునికి విశ్వేశ్వరసోమయాజులు జనించి యఖండ పండితుండై ప్రశస్తిన దుటయే గాక దంతులూరను నొక యగ్రహారంబు సంపాదించె. నీమహనీయు కొమరుండు లక్ష్మీనారాయణశాస్త్రి, ఈతనికి వెంకటసోమయాజియు, విశ్వేశ్వర సోమయాజియు, సీతారామ సోమయాజియు, లక్ష్మీపతి సోమయాజియు, కామేశ్వరసోమయాజియు ననునేవురు సాగ్నిక సాము లుదయించిరి. అందుఁ గనిష్ఠునకు సీతారామశాస్త్రి, రామయ్య, రాజయ్య అను సుతత్రితయ మావిర్భవించె. వీరిలో రామయ్యకు పూర్ణయ్య, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, శ్రీరాములు, విశ్వనాథము ననునేవురు సుతులుదయించిరి. ఈ యైదుగురును సుప్రసిద్ధులే యైనను నిందు ద్వితీయుండగు లక్ష్మీనారాయణాహ్వయుండు స్వార్జితాఖండసంపత్సంపన్నుండును నిరతాన్న దాన నిరతుండును మహావదాన్యుండునునై మిగుల యశమునందె, ఈ యన్నదాతయే బెజవాడలో సత్రముంచిన పరోపకారి. ఈతని యన్నదాన మహత్త్వముంగూర్చి యేమి యితరయోగ్యతలను గూర్చి యేమి యెంతయైనను వ్రాయవలసియే యుండును. ఈతఁడనపత్యుం డగుటచేఁ దన పిన్నతమ్ముఁడగు శ్రీరాముని కుమారుని దత్తుఁగాఁ బిన్ననాఁడె గైకొనియె. అతని పేరు సీతారామయ్య, ఈయనకుఁ గన్నతల్లి జోగాంబ, పెంపుడుతల్లి లక్ష్మాంబ ధర్మపత్ని లక్ష్మీదేవి, వీరలందఱును సద్గుణసంపన్నలు, ఈవంశము వేదవేదాంగాది విద్యలకు నాకర మనియు తద్విహిత కర్మానుష్ఠానమునకుఁ గుదురనియు నిందలి

మహాపురుషుల నామములే కొన్ని సహస్రముఖముల వాక్రుచ్చుటంజేసి యావిష యమును మరల విస్తరించుట పునరుక్తి యని యాజోలికిఁబోక యీయన్వయమునం దెల్ల నెక్కుడు త్యాగభోగరాయఁడని లోకులచే నెన్నఁబడు సీతారామాహ్వయుం డీకృతికి నధినేత కావున నారసికునకు నభ్యుదయ పరంపరాభివృద్ధిగా మాయొనర్పఁ బూనిన పాణిగృహీతయను కల్పిత ప్రబంధమునకుఁ గథాక్రమంబు. 29

ఉ. పత్తన మొక్కఁడొప్పు "హరిపావకముఖ్య దిగీశలోక సం
పత్తులకెల్ల నొక్కయెడఁ బద్మభవుం డిరవొంద జేయఁగాఁ
జిత్తమునన్ దలంచి యిది చేసె నిజ" మ్మని యెల్ల పాండితీ
వేత్తలు దన్నుతింప నరవిందసమాఖ్యఁ బరీమళించుచున్. 50

మ. నదికిం దాపఁట చుట్టుపట్టులను నానందమ్ము పుట్టించు చె
ల్వొనవన్ వత్తిలు తోఁటలొప్పునఁట వాయుప్రేరణన్ సౌరభా
భ్యుదయం బెప్పటికప్పు డుండునఁట యే యుద్యోగము న్లేక సౌ
ఖ్యదశన్ జీవన మయ్యెడన్ గలదఁట నన్యం బట్టి దొం డుండునే? 51

ఆ. వె. లచ్చి యెల్లవేళలను నందుఁ గాపుర, మ్మొందుకతన దాని కొదవుపట్టి
పేరు సార్థకంపుఁ బెంపునఁదగె నేతి, బీరకాయరీతి నీఁ సిలక. 52

తే. గీ. వెండికొండల మాదిరి వెల్లదీవు, లవిధమున మల్లెపూలరాశి వడఁవునను
సంతత సుధామహోల్లసత్సౌధ పటలి, కనులపండువు సేయునక్కటకసీమ.

మ. కనకమ్మన్నను లోష్టమన్న సరిగాఁ గన్గొంచు నన్యాంగనన్
జననింగాఁ దలపోయుచున్ నిగమశిక్షాసమ్మ పోనీక నె
మ్మనమెల్లప్డు విరాగమంద యిడె ధర్మప్రక్రియన్ బొల్చి తా
మనసూయా పరులౌట నతులీసుమీ? యాగ్రపోలి విప్రోత్తముల్. 54

చ. అరిమదభంజనమ్మునన యాగ్రహ, మాగ్రహ మబ్బినప్పుడున్
శరణను వారిఁ బ్రోచుట యశమ్మను జ్ఞానపు మేలిగుత్తు, సం
సరణమసారమం చెఱుక, క్షత్రియజాతిఁ బెట్టెసొమ్ముల
పురమున, నేల శూన్యమయి పోవు నిహమ్ముఁ బరమ్ము వారికిన్ 55

తే. గీ. సాధుసజ్జన నామముల్ సంతరించి, నట్టి తమపూర్వపురుషుల యశము చూచి
కాని క్షత్రియకృత్యమ్ము కై కొనంగఁ, దగుదు రప్పురికోమటుల్ ధనదసములు. 56

ఉ. ఎండలవేళ దున్న రది యెద్దులగాసికి హేతువంచు, బ్రి
హ్మాండము క్రిందుమీఁదయిన వాడినమాటకుఁ దిర్గులేదు వ
ట్టొండలు రాముసచ్చరిత గాక యనేకపురాణజాలముల్
మెండుగఁ దామెఱింగిన సుమేధసు లప్పురి నున్నపాదజుల్. 57

తే. గీ. పూవులమ్ముటఁ గని పుష్పలావికలని, గుబ్బతుట్టుదురే కానిగోనబుత్తనపుఁ
బలుకులను మేనితళుకులఁ గులుకుఁజూపు, లాం! వారాంగన లటన్న యాసగొలుపు

మ. ఎలనీటిం బురణించు నీగ్గలిగి తా మేకాలమం దింక క
ప్పలతోనిండియు నూరకే యెవరినిం బోనీక పంకమ్ము లో
పలనుం దాల్పక యోగిచిత్తములరేవం దోల్చు నవ్వీటి బా
వులు గన్గొన్న మ తెట్టి పాంథులకుఁ బోవున్ మేనిగూ యాసముల్. 59

తే. గీ. శాంతియార్జించుపాంతె వేదాంతములను, జనున నేటికి? క్షమకునై జపతపమ్ము
లూన నేటికి? నప్పురినున్న మత్త,గజముల పవిత్రనముగన్నఁ గలుగవో కోర్కె. 60

క. తమసహాఖుఁ డుచ్చపదవిం, గొమరారుట తానుకిందఁ గుబ్రుమ్మరుటయు నైఁ
పమి నచటి సైంధవములు న, భమువయికిం దుముకు దవుసువారసిపట్లం. 61

ఉ. తాళి యొకండు లేదనెడి తప్పిద మొక్కటితప్ప గేహినీ
లీలలఁ దమ్ముఁ జేకొనిన లేఁతబోజుంగులఁ దన్పుచున్ గళా
శాలిను లౌటకుం ఫల మసత్యము దూరముచేయుం టద్ధన
స్త్రీలు నిజమ్ములంజెలఁ బతివ్రత లన్న మ తేమి దోసమా. 62

ఉ. అందొక భూసురుండు సకలాగమవేత్త యనాదిసుప్రసి
ద్ధిం దగువంశమున్ మఱియుం దీప్తికిఁ దెచ్చెడి సద్గుణప్రజం
బందిచెలంగువాఁడు నిరతాన్నవితీర్ణికి సాటుపట్టు న
స్పందితచిత్తవర్తనుఁడు భాసిలు శంకరుఁ డన్న పేరునం. 63

మ. పరకాంతాపరకీయవిత్తహరణప్రారంభముల్ సేయుము
చ్చరులం దీనులఁబెట్టుఁ డొక్కరొకఁ డాక్రందమ్మునం జేసి ద
గ్గఱిఁ దా విన్నను హా! శివా! యనుచు లోఁగంపించుటే కాక యు
ద్ధురతం బుం బెడఁబాపఁ జేసికొను తొందుం దేని సత్కర్మముల్. 64

ఉ. వైదికుఁడయ్యు లౌకికప్రవర్తనమందును బ్రజ్ఞ గల్గి సం
పాదనచేసె లక్షలకుఁ బైఁ గడు హెచ్చుగు ద్రవ్య, మగ్రిజ
శ్రీవర సిట్లు కాంచియును జిత్తజుబారికి లోఁగియుండె వే
శ్యావియు నేని దుర్వ్యసన మేర్పడియుండె వ్యయింపఁ డింతయున్. 65

సీ. కట్టించె మిగులఁ జక్కనిరీతి నన్నదానము సల్పసత్రములగములు
చేయించె నెంతయో చేసాచి యడిగిన బ్రహ్మచారులకు వివాహములను
శివకేశవులకు హెచ్చినభక్తి నూరూర నమరఁగాఁ జేసె దేవాలయములు
వేయించె ధర్మార్థమై యింపుసొంపారునట్టి తోఁటలు నూటికన్న హెచ్చు;

తే. గీ. యజ్ఞములు సేయఁజేసెఁ బైనందెఁ గృతుల, నగ్రహారమ్ము లొకకొన్ని యాచరించెఁ
దిక్కునిఁక లేను సప్తసంతానములను, నొక్కసంతానమే లేకయుండెఁ గాని 66

ఉ. ఆతనిభార్య యందులకె యాత్మ సదా దిగులొందుచున్ బురా
రాతికి గౌరికిన్ సిరికి రాక్షసహారికి వాణికిన్ సదా
ధాతకుఁ దక్కువేల్పుల కెదన్ మద మిచ్చువ్రతమ్ము లెన్నియో
చేతికొలంది దానములు సేయుచుఁ జేసెఁ బ్రియుండు మెచ్చఁగన్. 67

క. ఇట్లుపతివ్రత యనేక కాలమ్ము నానావ్రతమ్ము లొనర్చియు వివిధనదీపదమ్ములఁ
గ్రుంకులిడియుఁ దదకు వినువ్రుటయు నతఁడు 68

క. "అన్నతనూజునకును దాఁ, గన్నతనూజునకు భేదగతి గల్గునె?" యం
చున్నతరూపవిశాలుల, సన్నయుఁ దనయన్నకొడుకు సాఁకఁగ నెంచెన్. 69

తే. గీ ఎంచి తనభార్యఁ గాని యిట్లులనియె, "గలికి! యెవ్వాఁ డిల్లలిటు కష్టపతికి నోర్చి
కల్పములనన్న వ్రతములు కడఁగిచేతు?, విధి పురాకృతకర్మమ్ము లిట్టులుండఁ జు? 70

క. సంతానమ్ము లేకయుండుట యిహలోకానందమ్మునకె కొఱఁతఁగలిగించుఁ గాని పర
మ్మునకించుకయు భంజకమ్ము గానేరదు. "అపుత్రస్య గతిర్నాస్తి" యని కేవలకర్మ
ఠులు చెప్పుదురే గాని యద్దాని జ్ఞాను లొప్పరు. 71

తే. గీ. ముక్తినందెడి వానికి ముఖ్యమొక్క, జ్ఞానముగు గాని యితరమ్ముగాదు దాని
సేనయ లేనందు నొకపాటిహీనసుల, కియ్యదియు నొక్క తెరువని యెఱుఁగు మబల.

సీ. భీష్మున కెందఱుబిడ్డలు పుట్టిరి? శుకయోగి కెందఱు సుతులువొడమి?
రల యాంజనేయున కాత్మజు లెందఱు? గణపతి కేపాటి కాన్పుగలదు?
పైవారలందఱు పడిరె? దుర్గతుల, సంతానమ్ము గల్గనెందఱు మనుష్యు
లిపుడు పిశాచాది హీనజన్మమ్ముల నెత్తుట లే దింతయేల? పుత్రుఁ 72

తే. గీ. డెంతయును యోగ్యుఁడగునేని యిహమునందుఁ
దమకుఁ బరిచర్య సలుపుట దక్కఁ బరము
నందొకింతయుఁ గాఁడు సహాయుఁ డొక్క
యెడల నగునందువేని నీ విదియు వినుము. 73

వ. పుత్రునివలన ముక్తిగలుగునని చెప్పెడిపురాణమ్ములే వారు పదితెఱంగులని యం
దందు దత్తుండును బరగతికి సాధన మ్మగుననియు ఘోషించుచున్నయవి
కావున. 74

క. నాయన్నకు సుతులెందఱొ, శ్రీయుతులున్నారు మొన్న చిన్నసుతుఁడొకం
డాయుర్భాగ్యసమన్వితుఁ, డై యుద్భవమందె వాని నగుఁ గైకొనఁగన్. 75

వ. ఉదారుం డను పేరున నొప్పు వానికిప్పుడు వయస్సు మూఁడునెలలగుటయుఁ గర్మ
వశమ్మునఁ దలిదండ్రు లిరువురు గతించుటయు నీ వెఱుంగనిది కాదుగదా! అట్టి
శిశువున్ బోషించుటయె మనకు నిహపరలోకమ్ములకు సాధనం బగునప్పు డవ్వానికి
మనసకలసంపత్తునుంగూడ నొసంగుట యెట్టి సుకృతం బొనఁగూర్ప నేరదు?
మఱియు నొక్కవిశేషంబు గల దాకర్ణింపుము. 76

చ. కనుఁగవతీరు నెమ్మొగము కాంతియుఁ జెక్కులసౌరు నాసయు
ప్పును నళికంబు చందమును ముద్దులుగుల్కెడి లేఁతనవ్వుపా
ల్పును వెడఁదైన పేరురముపొడిమియున్ మిసిమిన్ జెలంగు మే
నును గన వానిఁ బ్రాకృతజనుం డనబోల దొకించుకేనియున్. 77

ఆ. వె. "ఎచట రూపమబ్బు నచటన గొనములు, సంభవించు" ననుచు శాస్త్రవిదులం
పలుకుచుందు రింకఁ బనిలేదు యోజింప, వాని స్వీకరింపవలయు ననుచు

చ॥ పతిఁగని యిట్లు పల్కు నలపావని "యోయనఘాత్మ! మీరలా
నతి యిడి నప్పుడే యదియు నాకును సమ్మతమైన నిందులో

వెనకటి దోసముల్ గలవు వీటికిమై యొకసారికి వానిచే
సతమును గుందుమన్న మనుజన్ముల నెందఱిఁ జూడ మిద్ధరన్. 79

చ. కలిగినవాఁడు యోగ్యుఁడగుఁ గాక యయోగ్యుఁడె యౌనుగాక తా
ములుగరు తల్లిదండ్రు, లతఁ డాడిన దాటుఁగ సాగఁజేతు ర
న్యుల వినువన్న భేద మొకఁ డుంచుటచే మఱి యెంతమంది యో
కలిగిన మీఁద నైనఁ దమకానుపునన్ బలెఁ జూడ రివ్విధిన్. 80

చ. అతులిత బుద్ధిశాలి దమ సత్యము రాగము మీఱఁ జూచినన్
గ్రమముగ నత్తవాఁ డొకఁడు గన్పడఁ డేతి నేని యేరిలో
పమునను భేద మబ్బుట ధ్రువం, బటు గావున దత్తపుత్రులో
కమునకు స్వర్గలం బరుదు కన్నను పేక్ష కెట్టి యున్నదే. 81

ఉ. వాఁడొక వేళ నత్తినను వానితలోదరి యత్త దేగతిన్
గూడెడి సౌఖ్య! మెట్టు లొనగూడెడి? సంసరణమ్ము, లేనిచో
లేఁ దనువంతయొక్కటియె తే దితరం, బిటులైన సంస్కృతుల్
పాడఁ బెల్లుఁగ్గనే వివాదలు, స్త్రీజను లుబ్బి యార్యకన్. 82

తే. గీ. ఎందఱొ జమీను దారులు హీనులైరి, యెంద ఱగ్రహారస్థులు నంతమొంది,
రెందఱొ ధనాఢ్యు లియ్యెడ నిందుచెడిరి, గాన దత్తునిగొనుట దుఃఖంపుతెరువు.

మ. కులవిభ్రంశకు లెందు, ముండల మటాకోయల్, స్వకర్మస్థితుల్
దెలియన్ జాలని మాలుబాస మురకుల్, దీపించుచున్నారు పు
త్రులు కాలస్థితిఁబట్టి, యిట్టి వెడఁ గందొకమ్ములో నేమి! వీ
రలు సేవల్ పొనరింతురో? మఱి గయాశ్రాద్ధమ్ములన్ జేతురో? 84

ఉ. ఈకలికాలమందు "సుతులే పరసాధన"మంచు నెంచువా
రేకదుమూర్ఖచిత్తు, లదిగో మొకొ యొక్కని నోటఁ జూచినన్
వాడు "మమ్మీల! తద్దినము వైదికకర్మము లెందు! కంచునే
సోఁడు నెవండొ యొక్కఁడుఁ జూడఁబడున్ గువియౌన్ మహాత్ముఁడున్.

చ. పితరులసద్గతిన్ గుఱించి పెంచుకొనం దగు నెవ్వరేని నేఁ
టి కులువబాలకుల్ సలుపు తీవ్రు నిరంతరమ్ము లిట్టటుల్

గతిచెడి ఘోరమైన నరకమ్మునఁ గూలుట నిక్కువంబు, సం
తతిఁ ఘనమ్ము నోవృకతి దాపరమయ్యె నిఁకేటి సద్గతుల్. 86

చ. అన విని డిట్లు పల్కు "నెపుడైన గొందఱు యోగ్యులవ్వరీ
తిని మతిఁగొంద ఱుండు టది ధీరహితం బిపుడంత నెక్కుడై
కననగు దుష్టపద్ధతులు, కాఁదగు కార్యము కాకతీఱ దె
వ్వని కళవాఁ! యుగానుగతి వచ్చెడి చెట్టతనమ్ము గాఁగఁగన్. 87

తే. గీ. ఇంతసందియమేల? యే నెపుడు మనకు, లమ్మనం దెన్ని యేనితరమ్ములాయెఁ
గాని నేఁటి కయోగ్యుఁడొక్కఁడును బుట్టి, నట్టువిన నిప్పుడిట్లేల యగునో? చెపుమ?

చ. మనుజుఁడు మంచి కార్యమును మానక చేసెడి పట్లు "పోనివ
చ్చు" ననుచు జంకఁగూడ దొకచో నయినన్ కడు కార్యమౌని "దా
న నగును మే" లటంచు మనంబిడ రా "దిది శాస్త్రచోదితం"
బని మన మాచరింపదగు పోని యిటన్ సమకూర దింతయున్. 89

క, అని పలువిధముల బోధిం, చిన నామెయు నొప్పె నంతఁ జన్నికొమరుఁ గై
కొని తల్లిదండ్రులై హెచ్చిన ప్రేమము మీఱఁ బెద్దఁజేసిరి, కడఁకన్. 90

తే గీ. ఎనిమిదవయేఁడు దాఁటకమునుపె యుపన
యనముగావించి బ్రాహ్మణజనములకును
నిత్యమును గావలసినంత నిగమభాగ
మభ్యసింపఁగఁ జేసి రయ్యాత్మజాతు. 91

తే. గీ. అగ్నికార్యమ్ముసల్పు సంధ్యనొగివార్చు, బడికిఁజని లౌకికపువిద్యఁ బఠనసేయుఁ
"బెంచుకొన్నను నిటువంటి పిల్లవాఁడు, దొరకఁడతె" యంచుఁ దన్నెల్లరు నుతింప.

క. ఆకారము నైశ్వర్యము, శ్రీ కలయును నొక్కరూపు చెందిన కరణిన్
లోకోత్తర గుణగణముల, కాకరమై పొల్చు నయ్యుదారుం డెందున్. 93

ఉ. పెద్దలయందు భక్తి మఱి పిన్నలయందు ననురక్తి నేమమున్
సుద్దులయందు సక్తి పెడసోయగమందు విరక్తి యెంతయున్
వద్దు నతిక్రమించు కృతులందు నశక్తియుఁ గల్గి యెందునన్
ముద్దునుగారవున్ గొనవు మూలధనంబన మాతఁ డొప్పెనన్. 94

మ. అతఁ డీరీతిని గానమందు ఘనమౌ నాసక్తి దీపింప నా
త్మ తదీయంబుగ దానికై యధికమౌ ద్రవ్యమ్ము వెచ్చించుచున్
గుతుక మ్మొప్పఁగ నభ్యసించుచును దక్కంగల్గు కార్యమ్ములన్
మతి పోనీయక తన్మయుండగుచు నున్మత్తాత్ముఁడై వర్తిలున్. 107

గద్య.

ఇది శ్రీ... తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం
బైన పాణిగృహీతయందుఁ
బ్రథమాశ్వాసము.

పాణిగ్రహీత.

ద్వితీయాశ్వాసము.

సచ్చారుకులదీపక
శోపాదికదూర గానశోభిద సుమశీల
ప్రాపక దాతృత్వగుణ
శ్రీపూరిత నిత్యసదయ సీతారామా!

తే. గీ. అవధరింపు మనంతరం బంత సకల, జనుల సంపత్తులను మేలికోర్కె యగుచుఁ
బస గలుగుదంపతుల పాలిపంట యగుచు, నలమె నెల్ల యెడల వసంతాగమమ్ము.

శా. ఆ కాలమ్మున నాతఁ డెట్టిదియొ కార్యం బుండుటం బట్టి తా
నక్కార్యమ్మును దల్లికిం దెలిపి యా యంగీకృతిం బొంది యా
ప్రక్కన్ బాయని ముద్దరాలిఁ దనభార్యన్ మెల్లఁ దొప్పించి తా
నొక్కండున్ జనె భాగధేయపుర మత్యుత్సాహ పర్యాప్తుఁడై. 3

ఉ. ఆ పురిలోన నాటకము లాడెడి శాలలు పెక్కులుంటఁ దా
నేపని కేగ పట్టిపని యెల్లను దీరినమీఁద నైనఁ బో
నోపక నాటకమ్ములను నొప్పుగఁ జూచుచు గానపుంజపుం
బాపురె! యంచు మెచ్చుచును బాడెడివారలఁ గూడియాడుచున్. 4

మ. తనయూరిన్ దనయిల్లు వాకిలియు నాత్మద్రవ్యసంపత్తియున్
దనయిల్లాలిని దల్లినిన్ దనదుభృత్యవ్రాతమున్ జిత్తమం
దున నైనన్ దలపోయ కెల్లపుడు సంతోషప్రదం బైన గీ
తనినాదామృతవార్ధిలో మునిఁగి యీఁదన్ జొచ్చె నశ్రాంతమున్. 5

క. గానంపువినికి నెపమున, మానము మర్యాద యనుచు మతి నెంచక యా
యానీచులతో వేశ్యల, నైన గృహమ్ములకు నేగు నహరహ మతఁడున్. 6

మ. ధనవంతుండఁట! రూపవంతుఁడఁట! విద్యావంతుఁ డౌ వాఁడఁటే
ధననారీమణి వానిఁ జూచి మదిలోఁ దాత్పర్యముల్ బూనదై
నను నాతం డొకకొంతకాల మటు గానం బౌను పేకాని య
క్కనకాంగీకుచకుంభసంభృతులకుం గాఁడయ్యె లోలాత్ముఁడై.

సీ. “ఇతఁ డబ్బుచో నామనసుకును నెల్లుండి కే చేయింప లేదె! కాంచీకలాప
మతిపురాతన మైనయట్టి హాయిలు మేడ గాకుండునె! యితండు కన్నె నైన

నీ యమాయికుఁడు మాయేణాక్షి నెనసిన మఱువాఁడు గొనవచ్చు మాన్యభూమి
ధనమునకేమి యీశుం డొప్పుకొన్నచో నూరక నాకూఁతు నొసఁగుదాన"

తే. గీ. నిట్లు వృద్ధవేశ్యలు తమయెడఁ బలుకలందు, "నెన్నఁ దెన్నఁపమ్మ నోచెనో యట్టిభాగ్య
మున" కటంచు మాటికిఁ బ్రశంసను బొనర్ప, దిరుగు నాతఁడు మిత్రులఁ దఱచుగూడి.

ఉ. మన్నరికమ్మునన్ వసుసుమర్యను మేనిహొరంగు వేసవిం
జెన్నను గాంచి యొంకయును జిన్నెలు వన్నెలు వొల్చుబోగవుం
గన్నెలు "వీనివంటి యెసకమ్మునఁ బొల్చెడి కోడెకాండ్రు లే
రెన్నఁగ దేనికబ్బునొకొ యట్టి బొజుంగుఁ గూడు భాగ్యముల్. 9

ఉ. పాడఁ గొలమ్మునన్ బొడమి పైకమొసంగినవాని కెల్లఁ దా
నూడిగముల్ బొనర్చుచు నయోమయ మైనమనమ్ము దాల్చరో
చేడెల ఫట్టువుల్ ఫలముఁ జెందఁగ నెక్కుడనో యొకండు చే
కూడు నటాలిలోఁ గొలము గొప్పసిరుల్ గలయట్టివాఁ డొగిన్. 10

సీ. గానమ్మునం దింత కాంక్ష గల్గిన వాని కేల లేకుండెఁబో! యింతులందు
లేకేమి యే లేమలీల లాతని మదియందు నచ్చెనో యెట్లు లరయవచ్చు
ముం దేమొ కాని యేపూవుఁబోఁడికిని నిప్పటికిఁ జిక్కఁ డటంచుఁ బలుకరాదు
గానాభినయము లాకాంక్షించినంతనే వ్యభిచారి యనుట యెట్లు వలనుపడను

తే. గీ. ఇల్లలికినంతనే పండు వెట్టులగును? నావగింజవు నరభాగ మైనఁ గాదు
విందుమో కందుమో వీనివిధము నేఁటు, రేపటను, దాఁగునే? లంజె కాఁపురములు.

వ. అనుచుఁ బ్రసంగించుకొనుచుండురఁట. ఇది యిట్టులుండ,

చ. "నిను మదిఁగోరి యుంటి నిదినిక్కము నమ్ము" మటంచు నెన్నిగా
తనమదికోరికల్ మృదుపదమ్ములతోడ లిఖించి యంతలో
నన తెలివొందె "యేకాలము నాతికి నియ్యది గొప్పతప్పు దా
నను జెడఁ బుట్టి రిక్కాలమునం గల యంగన లిట్టిపట్టునన్" 12

ఉ. నా కిటఁ జేవశుండయిన నాకొలపుం గొనముల్ త్యజించి యీ
పోకడ లెల్లఁ బోకడచి పూఁలు కొలిబుణము దీర్చుచున్
రాఁకలు పోఁకలున్ మఱచి రాణిగఁ దద్గృహమందె యుందు నీ
బాకలి మంగళిన్ దనపు చావునకున్ మది గల్గఁజేయుచున్. 13

ఉ. ఈగతి నుల్కినట్టి తరళేక్షణయున్ మది నుల్కి యాతనిన్
లోఁగొను నట్టిమార్గమును లోఁ దలపోయుని చూరుగాత్రియున్
సాగ దటంచుఁ జంతిలనిచానయు నొక్కతెయేని లేదఁ టే
రాగము లేనివారు లనురాగముఁ గాంచరె? యొక్కపట్టునన్. 14

ఉ. అం దొకసుందరాంగి జలజాక్షి యనన్ జనువన్నెలాఁడి తా
నెందు స్వవిద్యలందుఁ గడు నెన్నికగాంచిన యెమ్మెలాఁడి వా
నిం దననీధి నేఁగుతఱి నిక్కగనుంగొని లోఁగొనంగ నెం
చెం దననీచజన్మ మది శ్రేష్ఠత కాకరమై చెలంగఁగన్. 15

తే గీ. ఎంచి తనమదిలోన యోజించి తనకుఁ, దగినమేటియుపాయ మొకటి జాణ
గానఁ దనకెంతయును కళుఁ దైనయొక్క, విటునితో మంతనమునఁ దానిటులుపలికె.

ఉ. కన్నెతికమ్ము గాకమును కామ మొకించుక లేనియప్పుడే
పిన్నతనమ్మునన్ మిగులఁ బెంకితన మ్మలరారునన్నులోఁ
గొన్నవిటాగ్రగణ్యుఁడవు కోటు లొసంగియు నాఋణమ్ము, నీ
వెన్నఁడు దీర్పనేర విటు లెవ్వతె నిన్ను గణించుఁ? జెప్పుమా. 17

క. నగలా! నాణెములా! యే, వగలాఁడికి నైనఁ గాని వలపు నిలుచునే?
మగవాలికన్న హీనవె?, నగరే? నను వాకొలమ్మునం గలకన్నెల్. 18

ఉ. పిన్నటనాఁటు నన్నుఁ గొని పెంచినతల్లి ఋణమ్ము దీర్చితో !
కన్నెతికమ్మునాఁడు నొకకాసును గొంగునఁ గట్టనేర్చితో!
వన్నెలుఁ జిన్నెలున్ గలుగవచ్చెనె? భాగ్యము లేర కాఁడ! ని
న్నెన్నఁ బనేమి? వాదుమననే కడుమెత్తని దెన్నిభంగులన్. 19

ఉ. తల్లియుఁ దల్లితల్లియును దజ్జనయిత్రియు నెన్నికొంపలో
గుల్లలుచేసి గుట్టలిడికొన్నధన మ్మది యొల్ల నల్లయుం
బెల్లముగాక నీకతన పెల్లఁగ డొల్లఁగఁ జొచ్చె నింతకున్
దల్లికిఁ గాని పోకిళులఁ దాఁ జను రోఁచలి పేరు దెచ్చునే. 20

శా. "అమ్మా! అంకమునందు నీవు నను జో నావంతయున్ నల్పఁడే
నమ్మం బోసము రాజునైన నొరు నైనంగాని నీచేతిలో
సొమ్ముం బెట్టినవాఁడు దక్క మొగముం జూపెట్టకే" యంచు నే
ర్పు మ్మాయల్, చెవి నిల్లు గట్టుకొని పోరెన్, దల్లి నిన్నాపఁగన్. 21

ఉ. అయిన నదేమి నీ వనిన నావల వేలకువేలు వచ్చినన్
గాని వృథాప్రియోక్తు మిటుఁ గన్పడినన్ మన మింద చచ్చుఁ బో
నీ వెల కొక్క రూపికయు నీ విడనెంచ విఁకెన్ని వాళ్ళు ని
న్నాని చరింతుఁ? దల్లియును నున్నకుటుంబముఁ దిట్టిపోయఁగన్. 22

ఉ. ఈపురిలోని మాకులమునింతులయుం దొకవిద్దెఁ గాదు నా!
రూపమునందు నేరుపున రూఢిగ నా కెనయైన చాన నీ
వే పరికింపు మందఱును వేలకువేలు ధనమ్ము గూర్చి రే
నే పదనైతి నీకతన, నీవును రా విఁకఁ గొన్నివాళ్ళకున్. 23

తే. గీ. జనని నానంద మొనరింపఁ జాలనైతిఁ, గొలమువారలలోఁ బెద్దకూళనైతి
జేలనై పరివారలఁ బోలనైతి, నేల వేయును? నీకె యిల్లాలినైతి. 24

చ. ఇతరకులమ్ములం బాడమునింతులఁ బిన్నటినాఁడె తెచ్చి పెం
చి తగిన విద్దె బుద్ధియును జెప్పియు నొండొకజాతిపుత్ర్యఝుం
కృతుల నలుల్ స్వజాతి నటరించినభంగిని సానిఁ జేయ నా
సతి తమ కత్తె దాఁతయును సానులకున్ దలవంపు నింపుచున్. 25

చ. అనుచు నొకప్పుడున్ వినని యప్పలుకుల్ చెవి సోఁకినంత న
వ్వాతకు దాసుఁడైన విటవల్లభుఁ డుల్లవ గుండె జల్లనన్
గన లుదయింప నాఁచికొని తా దని యా నని పల్కలేక లో
నను కొనె నిట్లు "ఛీ! పడపుటుంగన లిట్టిర" యొకొ కేనియున్. 26

చ. నను గనికాని భోజన మొనర్పదు నన్విని కాని యన్యమున్
విన దొకవేళనైన నను వీడి యొకింతకు గర్వ మన్న మా
టన విన రాదు దీనివ్యవసాయం బిపు డింతట్రిలోన మారె, "రా
వనితల పేర్మికల్ల" యనువార్త లసత్యము లెట్టులో? భువిన్.

చ. జనని యొనర్చుబోధముల చందము దాఁ దలకెక్క యుండునా?
తనతొలికత్తియల్ సలుపుతంత్రము లాత్మఁ గలంచియుండునా?

ననుఁ దలఁదాఁటు నింక నొకనాయకునిన్ వరియించి యుంచుకొనా!
కనికర మింతలేక యిటు కాలుబ్రేవుట కేమిహేతువో. 28

చ తనపసిప్రాయమందు నిటు దైవముగాఁ గనువవ్వెలందియే
చనఁ జన మోటువాటి యొకచందమునన్ గనుఁ జూల్కఁ జూచు లోం
గినకోలఁదిన్ మఱింత వణకించును సేవకుకన్న హీనుఁ గాఁ
గను నిది తుచ్ఛజాతులకుఁ గాక మఱొక్కరుఁ గల్గ నేర్చునే. 29

వ. అని యచ్చెలి నుద్దేశించి.

తే. గీ. అడిగినను దమ్ము దివ్యమ్ము లడుగుకున్న, రాకపోవునె? మర్యాద రాదుగాని
మగువ! "యేడ్చినదానికి మగఁడువచ్చి, యేమలాడికినదానికి రాకపోఁడు."

తే. గీ. మొదలఁ దా నెంతచేసినఁ దుదకునొక్కఁ, మాటతో నదియెల్లను మట్టుపడును
వినవె! యీసామెతనునీవు వనజనయన! "నూఱునోములు ఒంటితోఁ దీఱిపోవు" 31

చ. తన మనుమాట వేశ్యకును దానికిఁ దోఁచన నీడవోతె నుం
డినయదియే, తగుంగతి గడింపకలెన్ సమయమ్ము మాని, యీ
నిశయపు డావు పాలిడదె? నీటి నొసంగవె? వర్ష కాలమం
దున జలదమ్ము. లింత మదిఁ దోఁచని దానికిఁ జెప్పనేటికిన్. 32

క. అన జలజాక్షియు మోమున, మనువగవు సెలంగ నోయనుంగుఁబోఁడా!
నిను దన మమ్మ మటుమ వెన్తినె! యెక్కడఁదెత్తు! వది, యొటింగింపు మొగిన్. 33

వ. ఇట్టిపట్టునఁ గృష్ణునకు నొక గొల్లచేడియ చెప్పిన సమాధానమ్ము గల దా
కర్ణింపుము. 34

మ. జనన మ్మాదిగఁ బొట్టునించితివి గా! చౌర్యమ్మె కార్యమ్ముగా
దన మొక్కింతయు నీయకే వ్రజసతీదాంపత్యముల్ గొన్న నీ
జననంబుల్ పదికోట్టు లీబుగము దీర్చన్నేర్చునే! యట్టి, నీ
కును నేమున్నది? యేమొసంగెద? వహో! గోపాలచూడామణీ. 35

వ. అని యాజలజాక్షి యతనిన్ గొంతబుజ్జగించి మఱియును. 36

మత్తకోకిల గానమన్ మిమచేతఁ గొందఱేఁ గన్నెలన్ వలపించి యా
వైరి కాట్యమటంచుఁ గొందఱి బాలలన్ గికుర్బిద్దిమ్ముగా

మానధనకళాపరిక్షీణతఁ జూపి కొందఱే బోధలన్
మానభంగ మొనర్చునీవును మా కొసంగెడి దేమిటో. 37

ఉ. కావున నిన్ను నేను ధనకాంక్షమెయిన్ జనసాఁటునుండియున్
బూవిలుకానిముచ్చటలఁ బొందఁగలే దిది నిక్కువంబు, నే
నేవిధినైన జన్మ మిది యెంతకునుండునొ యంతవట్టు నీ
తో విడకుండులే నిజము తొంబదివిఘ్నము లిందు వచ్చినన్. 38

క. మనచెలిమికి భంగ మ్మొందును గల్గకయుండునట్టి తోవను ద్రవ్యం
బును నార్జింపఁగవలె నే,మన! ద్రవ్యము లేమి నెట్టులగుఁ బోషణముల్. 39

ఆ. వె. "కూరుచుండి తినిన గుళ్లుగోపురములు, నాటు" వెన్ని నాళ్ల కగును నింట
నున్న ద్రవ్య మింక నొండొక్కసమపాయ, మెద్దియేనిఁ జూచుటే హితంబు. 40

క. ధన మెంత నీవొసంగిన, గొన నది యేమంటివేని? గూఢమ్ముగ వ
ర్తన గల్గుప్రియునిపై మన, మొనసినగతి నుంచుకొనిన నెనయుదు వింటే. 41

ఉ. ఎంతధన మ్మొసంగినను నెన్నివగల్ మెయినిండ వైచినన్
గాంతుఁ డొకండు వేఱొకఁడు గావలె నిష్టుఁడు రోవెలంది, కీ
యింతుల మర్మకర్మము లొకింత యెఱుంగ రహో! జమీనుదా
ర్లంతిపురమ్ములం దిడుదు రందును మానవు మాప్రవర్తనల్. 42

గీ. అభినయమటంచునో గానమనియొ వైద్య,మనియొ మఱియెద్దియోమిష యనువుపఱచి
తనకుఁ బ్రియుఁడగువాని నంతఃపురమున, కశ్రమమ్మున రప్పింతు రబ్జముఖులు. 43

క. అది యేమికర్మమో తొం,బదిలక్ష లొసంగ నేని మదనుండైనన్
గుదురదుమన మిక్కుటిల, కద నెఱిఁగినయట్టివిటునియందుం బోలెన్. 44

మ. ఇదియే నిక్కము గాకయున్న విను మీ వీయూరనే కాదు తొం
బదియూళ్లన్ గనఁగొమ్ము ద్రవ్యసహితుల్ మాజాతి పూఁబోణులన్
బదిల మ్మాగతి నుంచుకొంటయును నప్పద్మాక్షు లింకొక్కనిన్
గదికెన్ దూతిక నంపి తెచ్చుకొనుటే గన్పట్టు నీ కెల్లెడన్. 45

ఉ. కొందఱువెఱ్ఱులయ్యెడలఁ గొండొకమానిసి ద్వారమందుఁ గా
పుం దగుజీత మిచ్చి యిడిపోదురు వాని కొకింత యిచ్చినన్

జందనగంధికిన్ విటునిఁ జయ్యన వాఁ డొనఁగూర్చెఁ గొన్నిచో
ట్లుం దగ వాఁడె యా విటుఁడు; లంజెలనైజము లెన్న నేటికిన్. 46

ఉ. నమ్మవుగాని నీకు నొకనాతిచమత్కృతి చెప్పెదాన మా
యిమ్మున కావలన్ గల మృగేక్షణ నాథుఁడు శయ్య నుండఁగా
నమ్మక చెల్ల! యింకొకని నచ్చట నే రతిఁ దేల్చె నిద్ర నోఁ
దమ్మహితుండు దీపమును నా ఆదు కాంతల కెంత లిప్పనుల్. 47

చ. ఒక వెలచాన లేయనుచు నూహ యొనర్పకు స్త్రీలజాతికే
సుకరము మాయ యందు వెలసుందరు లిందులకై జనించుటన్
బ్రకటనకెక్కె నేనియును బాధయు నంతగ లేమిఁ జేతు రి
ట్టి కుటిల కృత్యముల్, విటు నటింపఁగఁ జేతురు కీలుబొమ్మగన్. 48

ఉ. నావుకు నాతఁ డిట్టులను నాతిరొ! పిన్నటినాఁటనుండి మీ
రోవెలఁదుల్ పొనర్చ కలుగోఁతలు నేను నెఱుంగువాఁడ నీ
వేవిధి బోధచేసెదవొ యేర్పడఁ జెప్పుము దివ్య మాగతిం
బావల, నద్ది యెట్టిదియునైనఁ బొనర్చెద శంకఁ దక్కుచున్. 49

క. అన జలజాక్షియు మనమునఁ, దనకోరిక సెల్లునని ముదం బందుచు నే
ర్పున నిట్టులనియె దానిగ్గనన నేమిటు నవ్విధాత నలిపెన్ బళిరే! 50

చ. అరసితిఁగాదె! నీ వలయుదారుని, నాతఁడు మేటిసంపదన్
ధరణిపునంతవాఁడఁట యుదారత నామమె చెప్పుచుండ నొం
డొరులు వచింపనేల! యతఁ డొక్కకనాఁ డొకనాతియింటి కే
గి రహిని గానమున్ వినెనికిలది నీవు నెఱుంగవుందువే. 51

తే. గీ. ఇప్పటికి దేనియందు నరమ్యవెన్ను కాని, మదిలగింపమి నిక్కువం బదియు నొక్క
నిముసమున నేను లోఁగొందు నీకు నాకుఁ, దగినద్రవ్యమ్ము సాధ్యింతు దానఁ జేసి 52

క. కావున నాతనితోఁ జన, వేఁధమునన్నైనఁ జేసి యిచ్చోడ కతనిన్
రావింపుము తక్కినపని, నీ పేమియుఁ జేయవలదు నేన యొఱుఁగుదున్. 53

ఆ. వె. అతనితగలు గాంచి యామీఁద నీమిఁది, పేర్మి విడతు నంచు భీతి నీకు
లేశమైన వలదు, లేఁబ్రాయమునఁ దగు, లొక్కన్న వాని విడచుగోల గలదె.

చ. అతఁ డొకవేళ నన్నుఁ దనయంతిపురమ్మున నుండఁజేసి భృ
త్యతతులఁ గాపువెట్టినను దప్పక నాదగు నేర్పుకల్మి నీ
కుతుకము నెట్టులేని సమకూర్చెద వేయును నేల? వాని "నా
ప్రీతి" యనిపించెదన్ వలపుఁ బెంచి క్రియమ్మగ నీకు రాఁకమన్ 55

క. అనవుడు నాతఁడు తనదువ్పదన మింమకఁ జేసికొనియు ధన మీలేమిన్
దన కది యీగతికిన్ దక్కినఁ దక్క దటంచు నెంచి కీ లెఱిఁగి యొగిన్. 56

ఆ. వె. అది యకృత్యమగుట నాత్మ నెఱింగియు, దానివలనఁ గలుగుతగు లుత్రిప్ప
కొనఁగలేక "వల్లె" యని యొప్పుకొనియె నెప్పటికిఁ దుచ్ఛవిటులు పాలుపడరు? 57

తే. గీ. రాణి నొరుఁ గూర్చి యున్న భల్లాణనృపతి
తనసతికిఁ దాన దూతయై చనియె నలుకు
పరుఁ గవయఁ బొందుఁ డిదె నాజ్ఞ భార్య, కంత
కన్న ఘనుఁడనె? యిది భార్య గాదు నాకు. 58

క. అని మనము సమాధానం,బును బొందఁగఁ జేసికొని సుముఖుఁడై నెలమె
ల్లనఁ, జని యొకదినమున ని,ట్లనియె నుదారుఁ గని మైత్రియులకనుకతనన్. 59

మ. తమ రీయూరికి వచ్చు కార్యమది సొంతం బాయె నే? యేపశే
షము లీప త్తనయందుఁ గాంచితిరి? నాస మ్మిచ్చుటన్ మీకు సౌ
ఖ్యముగా నున్నదియే? యిటన్ దమరు నింకన్ గొన్నినా ళ్లుందురే?
తమ రేగన్ మనుబోఁట్రిమిత్రులకుఁ జింతల్ సెప్పఁగా శక్యమే. 60

శా. గానమ్మున్ వినుచుంటి రొఁగద! సమగ్రప్రజ్ఞ యద్దాన నే
మీనాక్షీమణి కొప్పు! నాట్యమున నేమీ? యన్యుఁడేమి? యే
యేనాళీకముఖుల్ నటింపఁ దగువా రీవీట? మీవీట్రిలో
నీనాట్యాభినయాదికమ్ములకు హాయిన్ జెందువా రుందురే? 61

చ. అనవుడు గానమందుఁ గల రంగన యయ్యెడ నెంద డెందతో
యనుకృతికైన లే దభినయమ్మున నొక్కతె మాపురమ్మునం
దున, నన నేల? దేశమది దుర్గతిభాజన మొక్కదీనికే
వినికిరాకాని యయ్యెడ నివేకిని గన్పడ దందు నెందునన్. 62

క. నెలనుండి యెండ కెందఱో, యెలనాగలఁ జూచుమంటి నించుక గానం
బలవకుఁడె కాని యభినయ, ములయందు మా దేశ మిదియు నొక్కటె తలఁపన్. 63

క. విని యంతటఁ బ్రసంగవశత, మున మును నీపట్టణమున "మునుప యొకతె చ
క్కనిరీతి నభినయమ్మున, బనిసేయు" నటంచు దానివలయుఁ జూపెన్. 46

తే. గీ. దాని నామమ్ము మఱచితిఁ గాని యంత, సుప్రసిద్ధుఁ జేరేల? సొగసుకత్తె
యదియె తగినదియంటయుం చుకంతకవన, ముల్లసంటయొంత నిజమొ యీ యంశములను. 65

క. దూరపుఁ గొండలు నునుపను, తీరో మటియేమి "యూనతికి నభినయము
దేరాములు సరిరా" దని, పేరు గలదు దానికచటఁ బెద్దగ ననుచున్. 66

క. విని వెనకఁ బోవు తీనియు, దన కాళ్లను దగిలిన ట్లనుకొందు సంతోష
మ్మును గని, యది యొక్కటెయే, చను నీపురిలోని సానిజాతికిఁ దోడై. 67

తే. గీ. అందమునకొక్క, మరియానలంబు లెక్క, యభినయమునకు ప్రవీణ, నడిచయునవు రతీని
గానమునవీణ, మేల్కొనవానజాతి, సంపదకు మూట, వానికే వాని సాటి? 68

క. చిన్నప్పటినుండియు న, క్కన్నియ నెఱుఁగుదును నేను, గలకలనగవుం
జెన్నగు నెమ్మోమున కొక, వన్నె యిడుచుఁ బ్రేముల మధుర వచనపురచనల్.

తే. గీ. బాల్యమును మొట్టి మెదఁ బట్టి బైటఁ గొట్టి, యౌవనము రాధయమ్మున నవఁగఁ జెరిఁకి
చనులు చెంకలదూకెను గనులు చెవుల, దూకె నడుమెటుకే గనరో తోఁచ దహహా! 69

సీ. వనసుకీలఁగ నొక్కమాఱు చూచిన గండశిలలకైనను గుండె జలజనింపఁ
జనవుమీఱఁగ నొక్కసారి ముట్టిన నుక్కుకంబాలకును బులుకలు పొడసంగఁ
గులుకుచు నొకసారి పలుకరించినఁ బిచ్చవానికైనను గచ్చ వదలిపోవుఁ
బదను గానొకమాఱు భావమ్ము సూచింప బ్రహ్మకైనను బుట్టు రిమ్మతెవులు 70

గీ. మురిపుమురిసిన ముద్దులు మూటగట్టుఁ, బలుకు పలికినఁ దేనెలవానగురియుఁ
నవ్వునవ్విన నోటరత్నాలురాలు, కలితలావణ్య పేటి యక్కాముకోటి. 71

సీ. బిబ్బోకవతి గబ్బిగుబ్బదోయినిఁ జూడ మతిమాలి బతిమాలు యతియుఁ దలఁకి
ఉడురాజముఖి కంటఁబడి దానిజడఁ జూడ జడదారి పెనదారిఁ జనఁగఁ దివురు
కన్నెమిన్న బెడంగు కన్నసన్నలు గన్నఁ గన్నవాఁడును దాల్మి గున్నఁజేయుఁ
గల్కి ముద్దులు గుల్కు చిల్కపల్కుల దల్కి పల్కరింపఁగఁ జూచుఁ గల్కి గ్రుడ్డి

గీ. నొంటిపాటునఁ జెలికడ నుండెనేని, దత్తరమ్మున వేదాంతి మెత్తవడును
జెలిశరీరమ్ము నొకప చేస్పృశింపఁ, బుంస్త్వ మొదవింపఁ జేయు నపుంసకునకు. 72

ఉ. చామనచాయయున్ మిగులఁ జక్కని చన్గవ లేడిమోపు ల
క్కామునికైననున్ వికృతి గల్పఁగఁ జేసెడి సోయగమ్ము లీ
లామధురోక్తిచాతురి కళాకలనమ్ము బెడంగుఁ బ్రాయమున్
మోమునొయారమున్ భువనమోహనమై తగు నవ్వెలందికిన్. 73

తే. గీ. పేరు జలజాక్షి యది నేతిబీఱకాయ, గాను జలజమ్ములనుదెచ్చి కమలసూతి
తాపసము సేయుఁ శిల్పవిధమ్ము దోఁప, నతికె మోమునననుటొక్క యక్కజంబె. 74

గీ. అనుచు దారుంచువల్కు "నీ యుక్తులవె, మున్ను నేవిన్న యవియు నక్కన్నె కడను
మనముపోవచ్చునో? యానిఘనుఁ డెవఁడును, బెట్టికొనియుండఁడో? వానికట్టులేదో"

చ. అన నతఁ డిట్లు వల్కు "నది యాకొలమందునఁ బుట్టెఁ దగ్గ జ
న్యా యని యెంచఁబోకుఁడు ధ్రువమ్ముగఁ బూవుగుత్తొకఁటు గాని చం
దనలతయున్ గలంజవనమ్మున నాతుల సీమతల్లి, దా
నినడత చందమున్ వినుతు నిక్కము మీ మనమక్కజంపడన్. 76

ఉ. కన్నెటెకమ్మొకానొకఁడు గైకొనె, వాని యదృష్ట మెట్టిదో
చెన్నఁటివాదు తప్ప నలచేడియ రమ్యవ్యా వాఁడెంతంగఁ డా
దిన్నియొకూరి యాపయిని సీ! యని యెందులకో విరక్తి లోఁ
గొన్నదివోలెఁ గైకొనదు కోటులొసంగెడువాఁడు వచ్చినన్. 77

ఉ. దానికిఁ బ్రాయ మిర్వ్యేడుల దగ్గరదగ్గర నిర్వదేఁడు లే
మానిని యుండదు నిట్టిక్రియ మానవలోకమునందుఁ? దన్మనం
బేనరనాథసూనుపయి నేర్పడియుండెనొ? యెంచుకోన మీ
మానము తాల్చెనో? యొయిలమానస మేగతిఁ గానవచ్చెడిన్. 78

సీ. ప్రాగ్వరీతిగాఁ బద్యమ్ములను వ్రాసి "వ్రాయుమీ? ఖా" యంచుఁ బంపువారు
యుత్తరమ్మును వ్రాయ కుండి యెచ్చటనైనఁ గనుపడ్డఁ "గరుణ లే" దనెడివారు
లేనిపోనిపని గల్పించుక యింటిముట్టును బడి తిరుగాడి చనెడివారు
అంగీకరింప లే దనెడికోపముచేత గోడమఁ గాకితాల్ గొట్టువారు

తే. గీ. ఇంటిపై బెద్దలనైవది యేగువారు, గొట్టవలెనంచు లోలోన గొణుగువారు
నై రుదకు దానిపొందుఁ దామందలేక, వినిని వదలిరి యాజోలి వీటివిటులు. 79

ఉ. ఎవనికిన్ ధన్యునిఁ జేయనున్నదియొ? తానెవ్వాని తారుణ్యమున్
గవివర్ణ్యం బొనరింపనున్నదియొ? యే కాంతాశిరోరత్నమున్

పవిత్రాత్మై యుడికింపకున్నదియొ? యేసాక్షు సంసారసా
రవిహీనత్వము వాప నున్నదియొ? సేరం బోల దూహింపఁగన్. 80

క. అనవుడు "దాదృశగుణగణ, ఖిఁ గనఁగొనుటయును గొంత గణనీయమె నీ
వెనువెంట నెప్పుడేనియుఁ, జనుదెంచెదఁ దెల్ప తగిన సమయ" మ్మనుడున్. 81

క. "కనఁగొని తెల్పెద" నని యా, జవవంచఁ డరిగ దానిచక్కఁదనము నె
మ్మనమున నాటుకతన నూతనమాంద్య మ్మయ్యె వారువరి కరుదెంచెన్. 82

క. దానియిలు సేరిన ట్లద్దానిన్ గనఁగొనినయట్లు దానిచతురతన్
దా నోడినట్లు మనమున, దానింగను దానినెంచు దానినుతించున్. 83

తే. గీ. మనఃపువినినప్పుడే కొంతమొలకగనిన, వానియనురాగవృక్ష మివ్వాలికతన
నిప్రకు తిరిగియు వింటచే నెదిగి వింత, సరణి నొక్కింత శాఖోపశాఖలలరె. 84

క. అట్టియెడ నింతకుమున్ను జలజాక్షిఁ గుఱిఁచి పరికించినవంచకున కొక్కింత శత్రు
వగు మతియొక్క విటుం డిట్లను. 85

తే. గీ ఎవనితో నెవ్వఁడేనిఁ దన్నింతకంత, యనుగకున్న ప్రమందిరయేయగును గాక
చెట్టయగుఁగాక తనయంతఁ జెప్పఁబోఁడఁగుఁ వానికన్నను బేల యెందైనఁగలఁడె?

క. అయినను మీ శ్రేయస్సు పరి, ధానముగాఁ గోర మీదుతలఁ బెక్కంగా
నానేర్చినంతలో మీ, కేనొక సంగతిని జెప్ప నెంచితనిజూఁడీ. 87

క. ఏటవ ర్తనలోఁ జిన్న, ప్పటనుండియుఁ దిరిగి దానఁ బడుపాటుల నొ
క్కటియుమ దక్కక యెఱిఁగి, పటుమతి నని సన్నెఱుంగవలయును మీరల్.

క. విధవల నేకులు గల, "రా, విధవలలో మొట్టమొదటివిధవ యెవఁడు?" నా
నధమపువేశ్యలఁ గూడెడి, విధవమె! నాయనుభవమున వినిచెదఁజూడీ. 89

క. ప్రేమ మొకించుక లేకయె, కామము గలవనితవలెనె కామునకై తా
నోము సుతునైనఁ గూడెడి, సామాన్యం గూడు వానిజన్మము ఘనమే? 90

తే. గీ. ఇహపరమ్ములనెఱుఁగని హీనమతులు, కష్టసుఖముల నెఱుఁగని కఠినమతులు
మానమర్యాద లెఱుఁగనిమందమతులు, తక్కువెలవెలఁదులపోను దలఁపరెందు.

ఉ. దండుగఁదోఁపవాపలె సకలధర్మములన్ విడనాడి బోగపుల్
ముండలతోడఁ బోవుటకు బుద్ధిని బ్రేరణ చేయుచున్న యా
గండలకొడ్క దానికె సరాసరిగా ధన మీయకున్న బ్ర
హ్మాండము మ్రగ్గిపోయినటు లాపయి నేడ్తుగు సర్వహీనస్థులై,

ఆ. వె. ఉండఁ గొంపలేక, యుండఁ బాముపులేక, యూఁడికిచ్చుటకును ముదుపు లేక
యొండెతనముపూని దండివార మటంచు, బండవిటులు దిరుగుచుండఁ గనమె.

శా. వేసాలన్ పచరించినన్ మనము తృప్తిం జెందఁగాఁ బోదు వ్య
త్యాసమ్ముల్ ప్రబలించు బుద్ధి చెడు నాయాసమ్ము మెండౌను వి
శ్వాసమ్మున్ జెడిపోవుఁ గోప మొదవున్ వాంఛల్ తుదల్ముట్ట వీ
స్త్రీసాంగత్యముకన్నఁ బాడుపని వేఱేలేమి చర్చింపఁగన్. 94

శా. వైకుంఠమ్మయి శంభులోకమయి దేవజ్యేష్ఠువావాసమై
నాకంబై నరలోకమై నరకమై నానాఁటికిం దోఁచు నీ
రాకాచంద్రముఖీసమాగమమునన్ బ్రాజ్ఞేతరుల్ వోలె సు
శ్లోకుల్ పండితులున్ భ్రమింతు రిది యెక్కుంపాప్రియ మూహింపఁగన్. 95

తే. గీ. మొదలసంసారమే కడుమోహమయము, గాన దానికె యొప్పరఖండమతులు
దానిలో లంజెవలని యిందైనసుఖము, చెప్పనా? శత్రువనును నీచేటు వలదు.

క. తలిదండ్రులు మోదింతురొ! కులమునను బ్రతిష్ఠగలదొ? కులకామిని. లో
నలమట గాంచదొ? యేమిటఁ, గలుగున్ సౌఖ్యమ్ము లంజె కాఁపురమందున్!

క. తనువు చెడు మానమడఁగున్, ధనముడుగున్ శుచికిఁ దనకు దవ్వగుఁ బౌన
మ్మును సబ్బు జాద మెనయున్, ధనకాంతలు నేర్పనట్టి తప్పులు గలవే? 98

క. "మనతలన పుట్టెనే? యిప్పుడు" లని యొకవేళ మీరు ప్రశ్నింతురు, కై
కొనవలె నటులేనియుఁ దాఁ, దనకన్నన్ జిన్నదానిఁ దగియెడివానిన్.

క. "వచ్చియు రానిపచనములును, వచ్చియు రాఁట్టి ముద్దుబాలుర పలుకుల్
హెచ్చగు మోదమునిచ్చును" నచ్చు రసికులకు నవియె నవనవగరిమన్.

క. ఒఱఁగినచనుఁగవ గలిగిన, తరుణిం గవగూడుకన్నఁ దఱచై కడుఁ గ్రి
క్కిఱిసినచనుఁగవ గలిగిన, తరుణులపద తాడనము శతగుణము మెఱుఁగా.

ఉ. గిల్లినఁ బాలు గాఱుకలికిన్ గరఁగూడిన సౌఖ్య మబ్బుఁ గా
కెల్లకటాక్షముల్యాలును నెత్తరత త్తర చేసినట్టి యా
యల్లరిబోట్రిఁ గూడ సుఖ మబ్బునె? మాటలతేట దక్క విా
యుల్లమునందుఁ జూచికొనుఁ దూరకవాఁగెడివాఁడఁ గాఁజూఁడీ. 102

ఉ. "పున్నమనాఁటి చందురునిపోఁడిమి మంచిది గా" దటంచు నే
నెన్నఁడుగాని పల్క నిఁక నేమన? నద్ది క్రమక్రమమ్ముగా

సన్నగిలున్, ద్వితీయ నవచందురుఁ డన్నఁ! గ్రమక్రమమ్ముగా
నున్నతిఁ జెందు భేద మిదియొక్కటి ప్రోదనను స్వభావముల్. 108

తే. గీ. అందులో మీర లెద్దానిపొందు సేయ, నెంచ మంత్రిరో యదియు మీకీడుగాదు
దానికుపకార మొనరించుతలఁపుఁగలిగి, వాఁ డటులు సెప్పె నేనాఁటివనిత యదియు.

తే. గీ. ఇపుడు మీతోడఁ జెప్పిన యాప్రబుద్ధుఁ, డేమి నివ్వెన్నెలాఁడికి వలపుమగఁడు
పేరుగుఱిచ్చంగనేల? యీయమాంగ దీనిఁ జూడదన్నట్టివార లెవ్వోట లేరు.

క. ధనవాంఛ లేకయే యిప్పని తామణి యీసు వమ్ముచఱకే విటులన్
గని పిల్చి కూడఁ జొచ్చెను, దన కొలమున కన్నె లెల్లఁ దమ నవ్వంగన్.

ఆ. వె. "మాఱుమనువు దానిఁ జేరంగఁ దీసిన, మొనటిమగని సోది మొసలు పెట్టె"
నన్నరీతి నిది రసాభాస, మందును, నెక్కుడనుచు మీర లెఱుఁగవలయు.

క. చాతుర్మాస్యములో యతు, లేతీరున బొంకెదరొ యదే తీరున నే
శ్యాతరుణులు వయసు గడున్, ద్యాఁతురు; తలక్రిందుమాడఁ దగు నటు నిచటన్.

ఆ. వె. తనకుఁ బెద్దయైనతరుణితోఁ గూడుచు, యూయయు వణఁగఁ జేయు టట్టులుండ
"దాని కేటివీనితగు! లేదకే?" యంచు, నగుదు రెల్లవారు నగడు చేసి.

తే. గీ. కడఁగి "కడవంతగుమ్మడికాయ కత్తి, పీఁటకగు లోఁదు" వనియట్టి బోటి నొప్పు
టొప్పివంబేనియమను దీని నొప్పబోకుఁ, డింతకన్నను జపలురా లెందు లేదు.

క. అన నతఁడిట్లను "నీమనుజులను గలవే?" చెప్పరచ్చు లోఁబడియెడి య
జ్జనములు దొరకగ వేశ్యా, జనులకుఁ గలదోసఁగు లితరజనులకు లేవే? 111

తే. గీ. దేనియందైన ననుభూతి దీఱుపిదప, దాని నిరసించువాండఁత జ్ఞానిగాఁడు
మొట్టమొదటన నిరసించు నట్టివాని, నెన్నఁగాఁదగు వారలు నున్న జగతి.

క. అనిపలుక నాతఁ డంతటఁ, జనియె నుదారుఁ డిటులోఁనఁ జర్చించె "నొకం
డను మోదించినవస్తువు, జనుఁ డింకొకఁ డొప్పఁడిదియు సహజం బెందున్." 113

క. చందురుకాంతిం గని లో, నెందఱు సంతోష మంద? రెయ్యోడలను దా
మందురె? పంకజములు, జగమందఱికిన్ ముద మొసంగునది లేదెందున్.

ఉ. దాని పవిత్రరసన్ గుఱిచి తద్దయు నాతఁడు నచ్చఁ జెప్పిన
న్దేవరు నైన నయ్యతివ యేలికొనన్ గమకింప దన్నమా
టే నిజ, మక్కతమ్మునన యీతని నాతరుణీవశంసమం
దూనెననాయు, నిక్కమది యొక్కఁడు నెప్పెడిబుద్ధు లొప్పునే? 115

ఆ. వె. దాని వినినదాది తన్మయంబయి చిత్తవృత్తి విస్మృతాన్యవృత్త మయ్యెఁ
గనిన యప్పు డేమి గనున్నదో, బుద్ధి కర్మ మనుసరించుఁ గాదె! యెందు. 116

సీ. కాంతలతోఁ బొందఁగా రామి సిక్కమా! యటులైన నేల పెండ్లాడవలయు ?
అన్యకాంతలఁ గూడు టనుచితం బందుమా! యటులైన నిది యొఁగా దన్యకాంత
వెలయాండ్రచెల్మి తప్పిదమౌనటందుమా! యటులైన వీండ్రేల కవనియందు ?
సత్కులీనులకు నాచారంబు గా దందుమా! యింతలోన నేమౌఁ గులమ్ము ?
తే. గీ. కలియుగమ్మున నీరీతి కట్టుఁబాటు, గాని మున్న శకుంతల గాదె? వేశ్య
యాపెఁ గొన్న దుష్యంతున కందునింద, నేమి లోపమ్ము గల్గె? నిందేటికింక?

చ. పలువుర నొక్కచేడియకుఁ బొల్పడు టొప్పదుగాని నేమముఁ
జెలసెడి యిట్టియుగ్మలిని వీధిమొగమ్ము గసంగ నీక తాఁ
గులసతిఁబోలె నుంచుకొనఁగూడదె? దీన మహాత్మలోపమా?
గలిమికి నెందునుఁ ఫలము గాదె? మహోన్నతభోగభాగ్యముల్. 118

ఉ. భోగమునందు నిచ్చలును బొందనివారిల లేరు దానికిన్
ద్యాగము ముఖ్య, మందులకు ద్రవ్యము గావలె దానిలేమి న
య్యాగమవేత్త లీసుఖము నందఁగలేక స్వరీతి నెల్లెడన్
భోగవిహీనులన్ సలుపఁ బొత్తము లీక్రియ వ్రాసి రీసునన్. 119

క. ఒకని ధనమాటచేఁ బర, వికచాంభోజాక్షి నెనయువిధ మది దోసం
బిఁక సకలజనులకును దా, నొకగతి ధనమగుట వేశ్య నొందందగదే. 120

క. ధననాశనత్క్షనాశన, ఘనతానాశనము లిందుఁ గలుగుట ధ్రువమై
నను నెల్లరును నయ్యావి, పనుపడు ననరాదు భాగ్యవశమగుకతనన్. 121

తే. గీ. ఎందు వేనియు సందియమొనరుచుండ, మనుజుఁడుపవిత్రతమ్ముగాఁ గవలయు
గాని దీర్ఘయోజన కొలగాదు "సంశ, యాత్మవశియించు" నని పెద్ద లంద్రుగాదె.

ఉ. సారవిహీనమై భవసాగరమందుఁ గురంగలోచనల్
సారము, తెల్విలేటలును జాణతనమ్మును నందుముఖ్య మీ
తీరు స్వతంత్రలైన సుదతీమణులందుఁ బొసంగు, తాం ద్రిషహో
జారిణులంచు మానుకొనఁ జాతురి యింకెటుఁ జూడఁ గల్గెడిన్. 122

ఆ. వె. దొసఁగులెన్నియేని బొసఁగుఁగాకెందును, గలలఁ గానవిద్య కన్న లేదు
అంగనాజనమ్మునందు రూపాజీవ, కన్న ఘనము దనుపుకన్నె మున్న.

చ. అదియునుఁ గాక వస్తుగుణ మారయ నెంచిన జేసికెంపు నె
య్యాది సహజంబొ దానిఁ గననౌనటు, వేఱొకచోట నించునిం
చు దనకు నట్టిసంగతియె చొప్పడినన్ సహజప్రచారమై
యొదవమిఁ దెచ్చిపెట్టినటు లుండకమాన దదెన్ని భంగులన్. 124

క. ఆమనిఁ బొడము రసాలము, తో మఱియొక ఋతువునందుఁ దొడమునది యా తే
నామధురిమ మిడ చేరదు, హో! మహి నది మేనమామపోలిక యగుటన్. 125

క. ఇటు పలువిధముల యోజిం, పుటు కారంభించు నంత మొట్టమొదటి యు
వ్విటుః దేగుదెంచి "యటకే, కుట రే" పని చెప్పుటను రగులొ...నపకోర్యాన్.

తే. గీ. అందులకె సిద్ధమైయుంటు నగఁడు వల్లె, యని యెం నంతటను బుసాఁడు దెంచె
నన్మసఖుతోడఁ గూడి యువ్యాతిమిన్న, సదనమునకేగె నభినవాసక్తి నతఁడు. 127

గద్య.

ఇతి శ్రీ...తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం
బైన పాణిగృహీతయను
ద్వితీయాశ్వాసము.



పాణిగృహీత.

తృతీయాశ్వాసము.

సరసతర, రుచిరగీత,
స్వరసాదర లక్ష్మణాగ్రజన్మగృహీతా
గురుతర భాగ్యసమేతా,
చిరకీర్తిప్రాప్తినామ సీతారామా.

తే. గీ. అవధరింపు మనంతరం బాలతాంగి, యెప్పటియట్ల నుమాయక యెసక మెసఁగ
తనదు దేహమ్ము గేహమ్ముఁ దిద్దికొనుచు, సొంపుగులుకన లంకృతుల్ సొనిపి పిదప. 2

క. తత్తరపాటమ్ముల న, త్యుత్తమగతి నలవరించి యొక్కెడఁ దదా
యత్తమ్మగు చిత్తమ్మున, నత్తరుణి గవాక్షనిహిత మగుచూ పొలయన్. 3

తే. గీ. ఎదురుచూచుచు నున్నంత నిరువురచటి, కేగి రేగుటయును దరుణేందువదన
దవ్వులన కాంచి కేళీసదనములోని, కంతలోఁ జనె సిగ్గున్న యబలవోలె. 4

తే. గీ. అత్యాదరమున నొక యుచితాసనమున, నుండఁగాఁ జేసి నర్మసఖుండు లోని
కరిగి "యిదియేమిపాప మోయబల! యతని, దీసికొనివచ్చినప్పు డీవిట్లు తగునె?" 5

వ. అన నాటుక్కరికరిగమన యతని కిట్లను.

ఉ. దూరమునందు నున్నయెడఁ దోయజనేత్రిల కెంతయేని వా
గ్ధోరణి యుప్పతిల్లు మదిఁ గొంకొకయించుకయున్ జనింప దా
ధీరతయున్ గభీరతయుఁ దెంపును బెంపును దగ్గునైన య
ప్పూరుషు మోము గన్గొనినఁ బోవునదెంతటి ప్రౌఢకేనియున్. 6

క. నమ్మెదవో లేదో యాతని, నెమ్మొగముం గనినయంత నే మదిలో నా
కుమ్మడిగ లజ్జ వొడమెన్, జిమ్మన నది వదలిచనదు చేవదగులుటన్. 7

క. వనితనమునుండి నన్నున్, గుసుమశరవిహారతులఁ దగుల్కొల్పినవీ
డు సమీపమ్మున నితఁడని, దెస మొగమెటు త్రిప్పి నిలువఁ దేకువగలుగున్. 8

క. పలువురు ప్రియురాండ్రొక్కెటు, గలశభఁ బురుషుండు నిలువఁగలఁ డదిరసమున్
దొలఁగింపదు కామినులటు, నిలుచుటరుక్ దగదు రసము నీరసము నగున్. 9

వ. అను నక్కలికి పరిసంగమ్మునకు గద్దుగా నతం డిట్లను.

క. అతఁ డచట నే నిచట నుం, టగదు నే నెఱుఁగనట్టి టక్కరితనమా?
యాతని! యిది, సిగ్గు మీకాతి తరణులకు నున్న యంత తెల్లం బెన్నన్. 10

తే. గీ. అని యఖండమగుటయు నత్యద్భుతమయిన్న, యల్లనల్లన వాయుండునట్టియెడను
నరిగి యటఁ గంబ మొక్కటంతయడ్డుగాఁగ, నోరగానిల్చి కాంచుచునుండునంత.

క. తనమది సద్గానినిఁ గనుఁ, గొను నెప్పుడటంచుఁ గోర్కె గుబ్బతిలఁగఁ జిం
తనసేయు నయ్యుదారుఁడు, వనితనెడంగంతఁ గాంచి వహ్వారె! యనుచున్. 12

తే. గీ. మెచ్చి "యిచ్చపలాక్షి నామేడనుంచ, నేర్చితివయేని నాకు వన్నెయును వాసి
కలుగు జన్మన మిది సార్థకత్వమందుఁ, గలిమిగలుగుటకును సుంతగలుగు ఫలము. 13

క. తగు కాంతతోడఁ బొందుక, దగులని మనుజునకునైన ధనధాన్యమ్ముల్
సొగసును జాణతనమ్మును, భగవద్వంచితము లధికపాపాస్పదముల్. 14

ఉ. ఈతరుణీమణిన్ గలసి యించుక భేదము లేక యుండఁ దా
నేతరుణుండు కామకల లెప్పుడు చింతనసేయుచున్ లస
ద్గీతవినోదముల్ గనుచుఁ గేళల మోదమయాత్ముఁడై వసు
స్స్థితికి సార్థకత్వ మొదవించునొ వాఁడుగదా! కృతార్థుఁ డౌ." 15

క. అని యూహసేయు వానిన్, బనరాలోకన మొనర్చి మరియు మఱియు న
వ్వనిత కిలపాటి లేదని తనలో, నానందమందుఁ దనియుచు నెడందన్. 16

తే. గీ. అట్టియెడ నర్మసఖుఁ డిట్టు లను "జగాన, నభినయమ్మున నీసాటి యుండకత్తె
గానఁగా రాదు గానమ్ముఁ గవనశక్తి, దానికిన్ దోడు దీని కేతరుణి లేదు?

క. ఎదుటన్ జెప్పిన సతి యని, మది నమ్మదునతికిఁ దోఁచు మాటలిఁకేలా!
గుదిగూర్చె నన్నిసంగతు, లిది తావుగ నెంచి ధాత యింపెసలారన్. 18

క. అని జలజాక్షిం గనుఁగొని "వనబోణిరో! సిగ్గు వారనాతికిఁ దగునే!
కనుఁగొన వచ్చినవారల, మనమెక్కన్ మెలఁగఁదగుట మరియాదటవే! 19

క. సిగ్గుగల వారకాంతయు సి, గ్గెడలు కులాంగనయును జెడుదురు నీవీ
యొగ్గెఱుఁగ నేర విది యొక, పెగ్గ యనుచు గునిసె దింపుఁ బెంపుగలుగునే. 20

తే. "సగముచచ్చి యంతయుఁ జచ్చి జగతిగాన, హాస్యములు నేర్చికొనవలె" నందు రందు
నభినయమ్మునట్టివ యదియుఁగల్గి, యింతసిగ్గునదేఁ జనునె? రోయి గురుబోణి. 21

క. నీ తెలివితేటలకు సం, గీతాభినయప్రసక్తికిన్ గైతకుఁ బ్రి
ఖ్యాతిఁ జెడఁగొట్టెఁగద! లో, కాతీతంబైన లజ్జ యలవడి యబలా. 22

క. అనుమాటలకుఁ బ్రత్యుత్తర, మును జెప్పక యంతకన్న మొగ మింపుగ వం
చి నగుచు నా జలజాక్షి య, భినయమ్ముఁ బాండిత్యమెల్ల వెల్లడి చేసెన్. 23

తే. గీ. తెచ్చి పెట్టిన సిగ్గయ్యు దీర యగుట, సహజవైఖరిఁ గనఁజేసి చలదపాంగ
వీక్షణమ్ముల నొక్కింత వెల్లిగొలుప, నిందుముఖి తెక్కి యయ్యుదారుండు పలుకు. 24

తే. గీ. ఏటికిద్దాని నీకలయించె? డింక, నీవు చెప్పిన దంతయు నిక్కమయ్యె
"పతులలందెలలోఁ బతివ్రత కులాంగ, నాజనమ్ముల లంజెయు" నాఁగవినమె. 25

తే. గీ. నీవు చెప్పినయట్లన యీవెలంది, యేదియో కారణమ్మున నిక్కొలమునఁ
బోద మెఁగాఁబోలు వయసునఁ బ్రౌఢయయ్యు, నింతబిడియమిక్కిలమున నెందుఁగలదె.

తే. గీ అభినయమ్మది చూచినయట్టులయ్యె, గాన మీరీతి చక్కని కాంతి గలుగు
పలువరుస గలకలుకుల కొలయయుటుదె! కవన మీరెంటికన్నను గష్ట మగునె? 27

క. అను నాతని పలుకులు విని, తనపై నవ్వానిమనము తగులుట నిక్కం
బని యెంచి యంతలోఁ దీఱని చింత వహించి యిటు కరమునూహించున్. 28

ఉ. చక్కనివాఁడు మేటి సరస మ్మగువర్తన మొప్పువాఁడు బల్
టక్కరి గానముఖ్యకలలన్ గడునేర్పరి ద్రవ్యవంతుఁ డ
మ్మక్క! యితండు నాకుఁ బ్రియుఁడౌట పురాకృతపుణ్య, మైనన్
జిక్కిన పూర్వపుంబ్రియుని స్నేహము నేగతి మాననేర్చెదన్. 29

క. ఇతనిన్ గాంచిన దాదిగ, పతి నీరై యంతు లేనియురులున కొరమై
సతమైనచింతఁబడి వి, స్మృతసకలం బయ్యె ముందు మెఁగుట యెట్లో. 30

చ. ఇతని వరించి యెల్లపు డహీనసుఖమ్ముల నందుచున్ రహో
స్థితి కధికార మూనినయనమ్మునఁ దన్ దలపెట్టనేని నన్
మతిఁదలపోసియున్ విసివి నాటికి దూఱియుఁ ద్రోవగాన క
చ్చతురుఁడు కాయమున్ విడి యశ మ్మెటువంటిది నాకుఁ గూర్చునో. 31

మ. ఎపుడో యే మగఁడో యటంచు మదిలో నెంచంగ నేలా! యితం
డిపుడే తా మొఁగ మింత చేసికొని యేదేఁ బెద్దయాపత్తు నె
త్తిపయిన్ వ్రాలినయట్లు చింతగొనుచున్ ధీరత్వముం బూనుటన్
గపటానందము పైకిఁ జొప్పడఁగఁ దన్ గన్పట్టుచున్నాఁడహా. 32

సీ. ఏకర్మమెఱుఁగని యీలబ్రాయమున నేను కసరికొట్టి నొకింతవిసువఁడయ్యె
నెతెఁగియు నెఱుఁగని చిఱుతగుబ్బలశాఁటి పరుసదనానను వెఱువఁడయ్యె
నెట్టికేలను వాదుగుట్టు కైకొని వృద్ధయాడిపోసినదాని కలుఁగఁడయ్యె
నాకారణమునఁ దనకుటుంబమునఁ గల్గుకలహమ్ములను భీతి గాంచఁడయ్యె

గీ. వన్నెటికినోర్చి ననుఁబ్రియురాలొ లేక. దైవమో యనుబుద్ధి నెవందలంచు
చున్నవాని వృథా దౌర్భ్యమున్న కార, ణమున విడనాడు నాకు జన్మముగలదె

గీ. దౌత్యమంగీకరించె నాతనిఁగరంచె, నంతఁబోక కిర్యాదశుఁడెచ్చెఁ జింతగలిగి
యును మదుపకారమునకు దానినెడఁజేసి, యీసుదిగమ్రింగ నింతవిశ్వాసిగలఁడె!

చ. ఇటుపయి నీతనిన్ మఱవకే యొకభంగిని గారవించి యు
త్కృటికము చూపి నేను గలకాలము సౌఖ్యము నందఁజేసినన్
గటకట! తానెవన్ మఱమఁగాక యిదెల్లను గామియాటు, నా
కెటు మఱవంగవచ్చు నిది యెన్నిభవమ్ములకైనఁ జాలఁడే. 35

చ. "తనప్రియుఁ డైనవాఁడుఁ టొకతప్పును నాతనియందు లేదఁ టే
పనియు నొనర్చువాఁడఁట! సెబాసు! ధనమ్మున కాస చెంది యా
య్యనఘుని నీచకృత్యమున కాప్పుఁ గా నొనరించె నొక్క రో
వనిత" యటన్న దుర్యశము వాయఁగ నాకు నుపాయమున్నదే. 36

తే. గీ "పెండిలివి నాడకుండిన నుండెఁగాని, వారకామినినైనను వసు నొకానొ
కని వరించి తదనుగతి గా మెలంగ,వలయు" ననుకట్టుఁబాటుండవలదె! జగతి.

ఉ. మాలెతకన్న హీన లగుమానవతుల్ వ్యభిచారవృత్తికిన్
జాలక కట్టుఁబాటునకు జంకుచు నొక్కనిన్ వరించుచున్
గాలముపుచ్చుచుండ, గణికాజనమంతకు నెంతహీనమో
శూలితనమ్మనన్ బసుచుకొంటకు రోయ చికించుకేనియున్. 38

తే గీ. ఒకఁడు నోయినమీఁద వేఱొకనిఁ గట్టి, కొంటమాచార మొకకొన్నికాలములం
దు నందులోనను జేర దీయుధనములను, ధాత వంచించె నీజాతి తలిరుఁబోండ్ల.

క అనితవమవమునఁ జింతిలు, వనితామణి సారెసారె, వార లిరువురున్
దనతన కనుగుణ మగు రీ, తిని జింతింగాంతు రదియుఁ దెలుపఁగవలెనే! 40

గీ. మఁగువ నీగతి నొండొరు మొగముఁ గనుచు, నెడ తెగని చింతయను సంద్రమీఁదుచుండఁ
దరణి యంతటి వారికిఁ దగఁణియగుట, హో! యనఁగఁ బశ్చిమాంబుధి డాయఁజనియె.

క. అంత నుదారుం డచ్చెలి, చెంత న్నిలుపోపలేక చేతోజాత
శ్రాంతికి వశుఁడై చనియెడి, చింతన్ లేమట యను నతని చెలి కాఁ డనియెన్. 42

ఉ. గానము వింటిమో కవనకౌశలముల్ గలకించినారమో
దానమునందుఁ గల్గు ననమానపుఁజాతురి దక్కఁ బంకజా
తానన యించుకే నభినయంపుఁ బ్రసక్తియుఁ జూపదయ్యె మీ
రీ నలినాక్షిపై నలిగి యిక్కరణిన్ జను టెట్టు లొప్పగున్. 48

ఉ. నావుడు నాతఁ డిట్టులను "నాదు మనమ్మనఁ గోప మంచు నీ
వేవగ నిశ్చయించి? యది యెక్కడిచాతురి? యింతమాత్రనే
యావగలాఁడి నమ్మెనె? సఖా? యొకవిద్దియుఁ గాదు దీని కే
తేవల నేలతాంగి సవతుం గనఁ జాలు! నెరాను! వహ్వారే! 44

క. కనుఁగొనినమాత్రనే మన, మున మోదం బుప్పతిల్లె ముమ్మాటికి ని
క్కానికాంగి కింకరత్రయమి, చ్చిన దానం జేసి మనసుఁ జేటుగుఁ జూమీ. 45

చ. ఇది మొదలిత్తలోదరికి నెవ్వరియొద్దను పెద్దె చూపునీ
చదరఁ దొలంగఁజేయు మును చాపుఁడు యత్న మొనర్చఁ గాక యి
చ్చ్మవతి సిగ్గునం దిటులు మ్రగ్గుచునుండుట చూచి యాత్మసం
పద నెఁడింపఁ జేయుచెలిపట్టున నాతఁ డనుగ్రహింపఁడే. 46

తే. గీ. మరలనా తచ్చఁగనవచ్చెద్వరయదేల?, యబలయేమగు? మనమేడకరుగువార?
మభినయంబెందుజొచ్చె? నెందడఁగుగాని?, మగుడె! యారంభశూరతజగతినెంచు.

క. నావుడు నర్మసఖుండ, వ్వావృపుబోఁడిఁగని పల్కెఁ "బోలఁతిరో? నీపైఁ
గావలసినంతకోరిక, చే వచ్చినవారి నిట్లు సేయం దగునే? 48

క. సుమగాత్రి! వారి మంచితనమున నీలోటు దాఁగనం బడదయ్యెన్
దమలపుటాకులకున్ నో, చమె? యెఱుఁగవె? యిదియు సొంపుచంద మ్మగునే?

మ. అన నచ్చేడియ భూషణధ్వనుల పాల్పవ్యారిగా నల్లఁ గ్రొ
వ్వునఁ గేళిభవనమ్ము చెంతఁ జని యాకుల్ ప్రోఁకలున్ దక్కఁ గ

ల్గిన మేల్వస్తువులుగూర్చి పళ్లెరమునఁ గీల్కొల్పి యొయ్యారమె
ల్లను రూపై చనుదెంచెనో! యనఁగ మెల్లన వచ్చి యచ్చేరువన్. 50

గీ. వినయభయసంభ్రమమ్ములు వెల్లిగొనఁగ, నిలువఁబడునంత నద్దానినీటొకింత
యడ్డులేమిని గనులార నతఁడు గాంచి, నిలువునీరయి యట్లన నిలుచఁబడియె. 51

తే. గీ. అంతనచ్చెలి మిన్నక రాఁగ్రికేలి, తమ్ములకు నాగవల్లీదళమ్ము లతని
హస్తమునఁ నంది పళ్ళెర మచట డించి, చని యథాస్థానమున నిల్చెఁ జవులుగులుక.

ఉ. అంత నుదారుఁ డొక్కగతి నచ్చోటు వీడి తదేకచిత్తుఁడై
యింతివిలాసముల్ మగుడ యెమ్మెలు పైదలిమేల్ హొరంగులున్
గాంతయొయ్యారముల్ కనులఁగట్టిన యట్లైనటు స్నటింప న
క్కాంతుఁడు లేనిమేళ మటుఁ గల్పనసేయఁగఁ జూచుచున్ జనెన్. 53

ఆ. వె. చనుచు నర్మసఖునిగని యిట్లువల్కు "నో, చెలిమికాఁడ! జగతిఁ గలుగుపట్ట
ణముల మాపురమ్మునంగల చోద్యముల్, గానరావు వేరొకంట నెందు. 54

చ. అటఁ గులకామినుల్ పదపుటంగనలున్ మతివేనవేలు మి
క్కుటమగురూపమున్ హొయలు కొల్లలుగాఁ గలవారలుండ్రి నా
కెట నిటువంటి చానఁ గను కెన్నఁడునున్ లభియింపదయ్యె ని
చ్చట భవదీయసంగతివశమ్మున నింతటి భాగ్య మబ్బెఁగా! 55

క. నాతోడ నీవు సెప్పిన, యాతరుణీమణియె యిదిసఖా? యది గాదో?
యాతీరెక్కడ? నీవను, నాతీరెక్కడ? తలాంత మంతరముసుమీ. 56

ఉ. చూడకచూచుచేర్పు వినుచున్ వినకుండెడికౌశలమ్ము మా
టాడక యాడుజాణతన మన్నిటికేమి? యొకింత లోనఁ బో
రాడుట కమ్మనోభవు విటాళిపయిన్ బురికొల్పుపొల్పు పూఁ
బోఁడికి దేనికిన్ గలుగఁబోలను దీనికిఁ గల్గుచాడ్పునన్. 57

తే. గీ. గుబ్బలబెడంగు పిఱుఁదులగొప్పతనము, మేనితళతళలును మోముమిసమిసలును,
గలికిరైయెనంతమాత్రిన గల్గు నిక్క, తమున మెచ్చితినంచెదఁ దల్లఁతుచే నుం.

చ. పలుకులువేయునేల? పరభామలఁ గను తెత్తిమాడనే
తెలవెలఁద్రుల్ సుఖమ్ముగను వీనులుచల్లఁగ నెంతపాడినన్,

గలఁగదు మానసం; బిచట గానమటుండ మఱొండటుండఁ బ
ల్కులును వినంగలే దకట! కోరికలీరిక లెత్తనేటికిన్!

చ. తరము లనేన్నిరోజులకిఁ దాతల తాతలు వారితాతలున్
మఱియును వారితాతలును మాకొలమం దిటువంటి కోర్కులన్
మఱగరు, దానికేమి, కడు మన్ననకెక్కిన పాంసుతీపురం
ధరు లటువంటివారి కిఁక నాకతనన్ ద్రిదివస్థితుల్ చెడెన్. 60

తే. గీ. ఏమయినఁ దప్పదింక నీయింతి చెలిమి, యయ్యదియు నీయధీనమై యలరుకతన
నచిరకాలలభ్యంబని యాత్మనెంతు, ననుడు నతఁడిట్టులను సుదారునికిఁ జేర్చి. 61

ఉ. చెప్పితఁగాదె! మురన్రసికశేఖర! యాలలితాంగి చంద, మ
య్యొప్పును గొంత మీ కనుభవోచిత మయ్యెఁగదా! తఁసంత న
య్యొప్పులదప్ప యొప్పిగొను టొక్కటిదక్క నుపాయమింపునన్
జొప్పడ దన్య, మేమయిన సుందరి డెందము చూచిచెప్పెదన్. 62

చ. ధనమన లెక్కలే దొకట దానికి లోఁగిన వేలసంఖ్య కే
చ్చున, నదియేనిఁ దజ్జనని మాపునకున్ భరియింగొల్పునే మొ! య
వ్వనజముఖీలలామమును వంచనసేయఁగ నేయుపాయమున్
బనుపడ దైన యత్నమును మానఁగరా దెపు డెట్టు లుండునో! 63

చ. నినుఁ గనుఁగొన్నమాత్రమున నే వెలచే డిల లెక్కయేల? యే
వనజముఖీలలామములు వాంఛ యొనర్పక మాననేరు? రై
నను నిటు యత్నమేల యన? నాయనుభూతిరిఁబట్టి చూడ ని
క్కనకనిభాంగి యోగిగఁ గాంచుము బ్చెడునంచుఁ దోఁచెడిన్. 64

ఉ. కాని సమంజస మ్మనుచుఁ గన్పడ దిప్పటి యూహాయున్ సదా
గానమునందురక్తి వెలఁగల్గు నలంకృతులందు సక్తియున్
మానసరపరిచారములఁ జొప్పడుకబ్బములన్ బ్రసక్తి య
చ్చానకు మెండు, తద్విధము చంచలతం గనఁజేయు నియ్యెడన్. 65

గీ. మునిఁగిపోయినదేమి? యమ్మకుపదతల్లి, తోడ మీమది నున్న సంతోష మెంతొఁగఁ
జేసి యామీఁద దానికిఁ జెప్పఁజేసి, [illegible] జెప్పిమాతు నిందేటి చింత! 66

ఉ. నావుడు నట్టువత్తె మొనవాటు నుదారుఁడు పల్కె "నెప్పుడో
నీ విటు సేతు" నన్న నెటునే నిలుపోపుదు? నేఁటిరేయి నా
ళావగలాఁడి, యాయతివ, యాచెలి, యాచిగురాకుఁబోఁడి, యా
కావరపుం జవుంగవ బోఁటుపుటిక్క, తళుక్కు గావలెన్. 67

క. రేపే మా మనమేమో, యాపూవుఁబోఁణియేమొ యన్యమదేమో
నేపా మిప్పుడ నాసం,తాప మ్మోడఁడాపు మింకఁ దడయకు మింతటన్. 68

తే. గీ. చందురుం డగ్గముదయించెఁ జదల వెన్నె
లయును బర్వఁగఁ జొచ్చెఁ దొలంగెఁ దమము
మందమారుత మదె చూడు కుందనల ప
రీమళమ్మును వెదజల్లెఁ జేఁగ మరుఁడు. 69

ఉ. తల్లికి నేమి చెప్పెదవొ? దానికి నేమని విన్నవించెదో?
పల్లవపాణి కేరీతుఁ గృపన్ గలిగించెదొ? నన్నుఁ దన్మనో
వల్లభుఁ జేయు భారమది పైఁబడి కొమ్మటు నీ వొనర్చినన్
జెల్లు నటం చెఱుంగు మొకచేడియ వానిఁగ నన్ దలంపుమా. 70

చ. కలదు ధన మ్మనంతముగఁ గంటికి మింటికి నంటు మాడుగుల్
గలవు సమస్తముం గలదుగాని యొకించుక లేనివారిలో
పల నొకరుండ నియ్యబలఁ బాణిగృహీతగఁ జేయనేనిఁ, గో
ర్కుల కెనగాని సంపదలు కుంకుమలేని కులాంగనామణుల్. 71

ఉ. ఏ నని తా నటంచు నొకయించుక భేదము లేకయుంటన
చ్చానకుఁ జెప్పగాఁ దగిసంగతు లేమని బోధసేతు నీ
కే నెఱిఁగింపఁ గావలయునే? యదిగాక, పురాకృతంపుఁబు
ణ్యానఁగదా! లభించితివి నాకొకదూతగ నీవు నెచ్చెలీ. 72

చ. అన "నిదె పోయి వత్తు" నని యాతఁడు వెన్కకు నేగ, మీఁద మె
ల్లన బసకేగి మిక్కిలి యలందురు నెమ్మదితోడ భోజనం
బొనరిచి మిత్రిరాఁకకయి యొక్కెడ నొక్కఁడు గూరుచుండి తాఁ
గనఁగొనుచున్ ద్రుటిన్ యుగముగాఁ గణియించుచు మారు దూఱుచున్. 73

ఉ. చెప్పఁగ రానివేదనలచే నలచేడియ నాత్మనెంచి "నీ
గొప్పపిఱుందులున్ వలపుఁగొల్పెడి మేల్పలుచాలు లక్ష్యమున్

దప్పని చూపుకోపులును హామరతంపర లైనలీలలున్
ముప్పిరిగొన్న మోహమున ముంచెఁగదే? జగదేకసుందరీ. 74

ఉ. చందురుబాధకే సయిపఁజాలుదునో, మదనాగ్ని కాఁకకే
కందకయుందునో, ప్రిశయకాలునిజో దలచల్లగాలికే
వందురకుందునో సకలవాంఛలకున్ గురులైనమస్మర
శ్చందనవల్లి! నీదయిన సంస్మరణాశయె మానుకొందునో! 75

మ. అకటా! నే నెటుతాళువాఁడ, నటు నీవాకంబవుం జాటునన్
వికచాబ్జమ్ము లిరంగెలంకులను నావిర్భావమున్ జెంద మి
న్నక వీక్షించుచు లజ్జ కొజ్జ వయి యానదింపఁగాఁ జేయు నా
ప్రకృతిన్ లోనఁ దలంచినంత మది నీరంబౌఁ గురంగేక్షణా. 76

క. అని తన్మయమగు మనమున, ఘనతర మగు రాగ మెదిగి కాలూన నతం
డనిమేషత్వముఁ గైకొని, యును సురతావాప్తిఁ గాఁక నూహించు నహో. 77

తే. గీ. అట్టు లోకకొంతసేపు మి న్నరసి యచట
గలికి గోరులసొంపు నచ్చెలియుమోము
సొంపు నొకకొంత గని యతఁ డెదవిఃతిచి
నర్మసఖు నాత్మ నెంచి తన్నాయకుండు. 78

మ. "ఇదిగో! వచ్చెద" నంచు నేగి చనఁడేఁ డేణాక్షి యేరీతి మ
న్మదమున్ గాంచెనో? యిట్టియుత్తరము నన్నుంగూర్చి తానంపెనో?
యదనున్ వమ్ముకరింప నెంచదుకదా? హా! దైవమా? యిట్టిక
ష్టదశాపాకము మిత్రుఁ డొప్పికొనునే? చాతుర్యమున్ జూపఁడే? 79

ఉ. ఎక్కడిమిత్రుఁ! డే నచటి కేతని నంపుట గొప్పతప్పు "తా
నక్కున కాంగి కేతఁడు ప్రియంపకుఁ వాఁ" డని వింటిగాదె? ఛీ!
మక్కర యెంతచేసె? ననుమాన మొకించుకయేనిఁ గాంచకా
డిక్కున కట్టివాని వెనుదీయక పంపితి నెంత వెఱ్ఱినో? 80

తే. గీ. "తెలివితేటలుగలవాఁడు ధీరుఁడితఁడు, చనిచోఁ గార్యసిద్ధియౌ" నని తలంపఁ
గూలిపోలి సామెతయొనగూడ దాని, నొగి నధమసాయకఁ జేయుచుండె నేమొ?

ఉ. "వంటకు నాఁడొకింత కొనగోటను నైనను మీరు కొందు వా
ల్గింటిని నాయకుల్ గలుపఁగా గమకింపఁ"డటంచు మున్ను నే
వింటిని వేయిసార్లు, విధి, వీఁడిఁక నచ్చెలిమిన్న తోడ నా
యంటును సొంటునుం దెలుప నాడుచుఁ బాడుచుఁ గూడుచుండెఁ బో! 82

గీ. తనరుచి త్తమ్ము నేనియుఁ దగినసొగసు, గలుగు చెలిమిన్న కడకంపఁ గదలి రాదు
అట్టిచోఁ గేవలాన్యుల నంపనగునె? దౌత్యమునకన్న సతిపొందు తప్పిదంబె? 83

క. పురుషుఁడు పురుషునిసంపుట, తరుణి తరుణిసంపుటయును దగ దొండొరు లొం
డొరుల ననుపఁదగు దౌత్యము, విరచించెడిపట్లఁ గడువివేకము మెఱయన్ 83

మ. అని మిత్రుం గడు దూఱుచున్ మనమునం దాలోచనల్ సేయుచున్
వనితన్ లోఁదలపోసి యుల్కిపడుచున్ వైరాగ్యముం గాంచుచున్
దనకై తాఁనటు కేఁగ నూహఁగొనుచున్ దర్కించుచున్ దాపమున్
గనుచున్ గుందుచు నుండునంత హితుఁడున్ గన్పట్టె దౌదవ్వులన్. 85

క. కని "యతఁడగునో కాఁడో", యనియును "కార్యమ్ము సఫలమయ్యెనొ లేదో"
యనియును "నిష్కారణ మిత్త్యనఘాత్ముని దూఱితినాఁడ" నని యును వగచున్. 86

తే గీ అంత దగ్గఱ కేతెంచి "యనఘ! నీకు, పనుపునన్ జని యాశితపత్రినేత్రిఁ
గాంచి మెలమెల్ల నీప్రసంగము నడచి, తెలిసికొంటిని మదినున్న తెఱఁగు కొంత. 87

క. అంగీకృతి సూచింప ద, నంగీకృతి తెలుప దెందు నతివలు లేరే?
రంగైన మిమ్ము వంటి భు, జంగుఁపిలు పంది యిట్టివందము గలదే? 88

చ అయినను నాలతాంగి వ్రాసెను బొకకొంత భవత్సమాగమ
ప్రియమని కొన్ని చెయ్వుల నెఱింగితి నంతఁ దనంత నెమ్మిఁ ద
ద్దయుఁ గతినాత్మ యత్యతివతల్లియు నయ్యెడ కేఁగుదెంచె నా
శయ మొకకొంత దెల్ప నది సమ్మతి గన్పడఁ జేసి యిట్లనెన్. 89

ఉ. ఏయెడనైన "నియ్యతివ యెవ్వరిసాని?" యటన్నచో "ఫలా
నా" యని చెప్పికోఁదగిన నాయకుఁ డబ్బిన మాకుఁ గీర్తియౌ
"నీయనసాని యెవ్వతయొ యెట్టిదియో?" యని నప్పుడో "ఫలా
నా" యని చెప్పికోఁదగిన నాయిక గల్గిన మీకుఁ గీర్తియౌ. 90

తే. గీ. ఎట్టులేనియు మర్యాదయే ప్రధాన, మనుచు వర్తింతు నేకాని ధనముదెంత
వచ్చినను వేఱురీతుల కిచ్చసేయ, నెఱుఁగరే? మీరు నావనోవృత్తి రీతి. 91

చ. ధనికుఁడు రూపశాలి గుణధన్యుఁడునన్ వదాన్యుఁడున్
జనవయ సొప్పువాఁడు నెటుచేయుదుఁ? దాతృవుఁ డెట్టకేలకున్
దనకు లభించె మీకృపకతమ్మున, నియ్యెడఁ దక్కఁ జెల్లునే!
యనవగువాని మానఁదగునా? మనకెల్లపు డిట్టిఁ డబ్బునే? 92

ఉ. కావున మీరుచెప్పురసికప్రియునిన్ గని శంకఁదక్క నే
నీవిధిఁ జెప్పినట్లు వచియింపుఁడు "నామతనూజపైఁ గడున్
భావము మీకుఁ గల్గు టది భాగ్యము కాని సదా కళత్రసం
భావన దీనిఁజూడఁదగుఁ బ్రాయము శాశ్వత మౌనె? యోసికిన్. 93

క. విషవవలసివచ్చిన లో, గడ నిచ్చిన దట్టులుండఁగా దానికి ము
మ్మడుగధికమిచ్చుటను ని, ప్పుడె పత్రిము వ్రాసికొనుఁడు పూవుంబోఁడిన్. 94

క. "మోమాట మించుకయును లే, కీమనలిని యిట్టులనియెనే?" యనకుఁ దహో!
కాముడు లెక్కడ? సత్యను, లేమాడ్కికి?" నాకుఁ గ్రొత్తలే! యివియెల్లన్. 95

తే. గీ. మొదల నేర్పాటొకం డిట్టులాడవె నేని, మేమె మీరయి మీరలే మేమనగుచు
నుండఁగావచ్చుఁ గూడనే?! తొండిపట్లు, మఱి యువ్యవహారపుంట్ట మాటలుఅు న 96

గీ. అందటింబోలెఁ బలువుర నాశ్రయించి, యొకరికనుఁ బ్రామి యొకరితో వికవికలకుఁ
బోవుటలు వాగ్ప్రహాస్మనపూవుఁబోండ్లు, నేర రిదిమీకుఁ బదపడి నిక్కమగును. 97

చ. వలపు గలన్నినాళ్లు మగువా! చెలియా! సకియా! తలోదరీ!
చిలుకలకొల్కి! యంచుఁ గడఁ జేరకచేసి సమస్తవస్తువుల్
పలుమఱు తెచ్చియిచ్చి యటుపై నది కొండొక తగ్గనేని య
క్కలికి మొగమ్ముమాడ రిది కాముకధర్మము నేనెఱుంగుదున్. 98

చ. కలసినకొన్నినాళ్లొకటిగాఁ గనుపట్టెడి మేను లై దినం
బులు చనుమీఁద రెండునయి పోవఁగఁ బోవ మగండు వాలు నై
వలపు కరిమ్ముగా నడుగుపట్టున సానియవస్థ చూడఁగా
వలయు మఱొకఁ డెట్టియెడ వచ్చునొ? యిచ్చునొ? కామితార్థముల్. 99.

చ. వదలినఁ జచ్చిపోయె మనసైఖరి యిప్పరయుంచు నెందుఁ దా
మొదలఁ గనంబడున్ బిదప మోహముతగ్గియు జ్ఞానమబ్బినో
మదవతికన్నఁ బూరుషుమానస మొండొక చుల్కనౌబాలు న
య్యది గనిపెట్టలేరు వెయ్యాండ్రము నేగతి ముప్పునొగ్గడిన్?

చ. తగినవిటుండు చేకుఱఁడు తారసమైన ధనమ్ము నీఁడు సో
యగమును నీగియుంగ్ గలుగు నట్టిఁడయేని యతండు నిర్ధనుం
డగు మన మిచ్చువారు కఱవా? ధనమిచ్చెడి వారె కాని, యే
మగువకు నేని సౌఖ్య మనుమానము మాగణికాకులమ్మనన్. 101

గీ. "సానులను జేయుటుడిగి లోకానుగతిని, బెండిలియొనర్పఁగానరాదె? వెలవెలందు"
లంచుఁ గొండఱుబోధింతు రదియునంత, మంచితోఁ బ్రవర్తించు నామదికిరాదు. 102

శా. త్రాగుంబోతులు జూదగాండ్రు వనితాగ్ధపాప్రియుల్ సోమరుల్
భోగంపుంగొలమందుఁ బుట్టుపురుషుల్, పూఁబోఁడ్లు విద్యావతుల్
యోగోద్రేకిను లుత్కలార్వ లెటు లీయోపాయముల్ నీచులన్
భోగింపం దగువార లిట్టులయినన్ బోకున్నె? మర్యాదయున్. 103

ఉ. సానిగఁ జేసినేనియును శాస్త్రిలుఁ బంతులు మంత్రిలున్ ధరే
శానులు వైశ్యరత్నములు సంపద గల్గెడి యెల్లవారు సం
స్థానము గాచు సేవకులచందమునం దనయిల్లు గాతు రిం
కేఁటి నాశ్రీకిం గలవె? యిట్టిమహోన్నత భోగభాగ్యముల్. 104

సీ "ఏకలెక్టరుకు లేదింత వ" ర్కనుభంగి నుత్తరమ్ములును బ్రత్యుత్తరములు
"ఏడాక్టరుకును లేదింత యజ్జడి" యన్న చందాన నిలుగాము సారటులును
"ఏజనానాకు లే దీచంద" మనుభంగి నూషిగం బొనరించుచేడియలును
"ఏదేవతకును లే వీకాన్క" లనుతేవ ఫలపుష్పముఖవస్తుపటలములును

తే గీ తనకొలమ్మునఁబొడమినయనుజు నొకనిఁ గట్టికొని శాంఁపురము సేయుఁటలికి కట్లు
గలుగ నేర్చున? సానిగాఁ బలచి వలపు గలుగఁ జేసెడి కలికిమిన్నలకు దక్క.

తే. గీ జగతి "వాణిజ్యకృషికర్మ జనవరేణ్య, సేవనమ్ముల సంపదల్ చేయఁబు" నని
చెప్పుదురుగాని తగినట్టియొప్పుగలుగు, సానిగడనకు నవి శతాంశములు గావు

సే. గీ నీచ మిదియంచుఁ గొందఱు నీతివిదులు, పలుకుదురు సత్యమే యట్లుపలుకువారు
పలుప్రవృత్తుల నిట్టినైచ్యం బొకింత, లేదె? యొక రొండొకరి నెంచలేకపోరు.

శా. ఉద్యోగం బని ప్లీడరీ యనియు నెంతోమంది శ్లాఘింతు రా
యుద్యోగంబు శ్వవృత్తి రెండవది తా నొక్కొక్కడన్ మాపనిన్
"హ్వాద్యంబా" ననిపించు లాభమది యొండేఁ గల్గు నావృత్తి సం
పాద్యం, బఖ్యాది పూజ్య మెల్లగను, నీచానీచతల్ చూచిరె? 108

క. ఏకార్యమును లోక,టే కడపాటను స్వవృత్తి నే తద్వ్యక్తిన్
దాఁకు నసత్యమ్మిది నే, ర్వ్యాకాముకు లైనరసికు లారయుఁడు మదిన్. 109

క. ఏవృత్తిఁ దలఁచి చూచిన, నావృత్తిఁ దగినకష్ట మందుండెను నే
శ్వావృత్తికి నెజ్జపడిన్, గావలసినయంతపసిఁడి గలిగెడిఁగాదే? 110

తే. గీ. అయిన నే మిట్టిమేలైనయట్టి వృత్తి, కిప్పు డెన్నిన్నియో సంఘటించె ముప్ప
లక్కతమ్ముఁడనఁ దగినంత యట్టికట్టు, దిట్టుఁ గులు చేసితిన్ గాని దీఱదింక. 111

గీ. అనుచు నేమేమియో చెప్పిన సుదారుఁ, డాననము వికసింప "నో యనఘ! వృద్ధ
గోరు టది తప్పుగా దిది క్రొత్తయగునె? యెవరుగోరరు? కూఁతుల నిచ్చుపట్ల.

క. వారలు గోరిన నది యొక, తీరుగఁ గనుపట్టుఁ దగమతిన్ దలపోయన్
ధీరులకా నదియు నితరము, నారూఢిగ నొక్క విధమయగుఁ దుద కెన్నన్.

ఉ. ఇంతకు నేఁటిరేయి నను నేణవిలోచనతోడఁ గూర్చ నా
యింతి యనుగ్రహించెనో?' మఱి యెట్టిదియో యిది గాక యట్టు నా
కెంత యచించెనో! నొడువు మిచ్చుట కెన్నఁడు వెన్కఁదీయ నే
యింతికి నేనిఁ దప్పు దిది యేట్టికి నాకడఁ జెప్పఁగావలెన్. 114

క. అనవుడు నతఁడిట్లను నే, నను నిట్లన చెప్పి తన్మనోగతిఁ గలవ
ర్తన నెఱిఁగితి నంగీకృతి, కనుపట్టెన్ జనుటె తడవుగా! మన మింకన్. 115

ఆ వె అనుచు నయ్యుదారు నచ్చెలి యిన్న కేశిగృహమ్మునకుఁ జెలిమిదలిగ్ప
వెంటఁ బెట్టుకొనుచు నే దీసికొనిచనె, నర్మసఖుఁడు కామధర్మవేది. 116

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం

బైన పాణిగృహీతయందుఁ

ద్వితీయాశ్వాసము.

పాణిగృహీత.

చతుర్థాశ్వాసము

ఆర్యభక్తిగుంఫిత
జోగాంబా రామయార్య సుచిరకృత తపో
యోగపరిణామ లలిత
శ్రీరంగధుర్యాభిరామ సీతారామా.

తే. గీ. అవధరింపు మనంతరం బత్తలోదరీమణి నువాసఁ గల్పి యా కాముకుండు
చిన్నవోయినమోముతోఁ జెలియ యునము, నందుఁ దలఁచుచుఁ దనయింటికరిగి పిదప.

మ. అకటా! పిన్నటనాఁటనుండియును నాయానంద మానందమై
వికలత్వమ్మను దాద్పళంబయి దయావిర్భూతమై నెందు భి
న్నకృతుల్ నేరకయున్న నెచ్చెలికి నన్యాస్యాంబు నేఁ డబ్బి నన్
వెకలిన్ జేసెఁగదా? వృథా వెలచెలిన్ బ్రేమించి కామించితిన్. 3

ఉ. నావలనన్ గ్రహించె లలనామణి బాహ్యరతాదిసర్వసం
భావన లక్కటా! యిది సెబా! సని యన్యుఁడు మెచ్చవచ్చు; గో
దావరి పుట్టు టొక్కయెడ దానిప్రయోజన మింక నొక్కచో
నీఁది గ్రొత్తయే? యెఱిఁగి యిప్పుడ నేఁ దపియింప నొప్పునే? 4

శా. నాకన్నన్ గడు లేఁతప్రాయమును విజ్ఞానమ్మునన్ దేజమున్
శ్రీరూపాలంకవభోగభాగ్యములు నాసిన్ బోల్ప నవ్వానితో
నేకీభావము నంది యియ్యబల నన్నె మామఁ గామించు? నే
నీకాంతామణి కింక నీర్ష్యఁదుచుటే యెబ్బంగి నయుక్తమ్మగున్. 5

చ. అరమరలేక చిన్నతనమాదిగ నొక్కటియై పరస్పర
స్మరణముదక్క వేఱొకవిచారము దూరముఁజేసి విప్రలం
భరసము వెల్లఁబుచ్చుచుఁ బ్రపంచమెఱుంగని యట్టి యుగ్మమున్
విరహముపాలు సేయుచు నవివేకికి ధాతకు జన్మమున్నదే? 6

ఉ. సానులు లేరె! యీజగతి, జాణలు గారె? మనమ్ము నీరె? యే
సానికి నేఁబొఱుంగునడు సఖ్యము లేగతి గల్గె? గల్గెఁ బో!
యీనియతిన్ మఱొక్కనికి నింతిని దానయి కూర్చి పొక్కన్నో?
మానము దక్కఁ డెందు వెలమానిని నమ్మఁ యెమ్మెకాండ్రరున్. 7

సీ. కలికి యింతకు వానికెలన నల్లననిల్చి యొయ్యారముగ వీడె మియ్యకున్నె?
యబల యింతకు వాని యుక్కు చక్కఁగఁ జేరి ముద్దుముద్దులు మించ మురియకున్నె?
పొలఁతి యింతకు వానితలఁపులూరఁగఁ జెక్కు గొట్టి నెట్టన ముద్దు వెట్టకున్నె?
గరిత యింతకు వాని మరుకేళిఁ గరఁగించి గరువంపుబిగువంబు గాంచకున్నె?

తే. గీ. ఆబలన లేనిపోనిదైవట్టి పలుక, గాంచి యింతకు నాయెమ్మె కానిచేత
ననునయమ్ముల వెన్నియో గొనకయున్నె?, చెనటిదైవమ్ము నన్ను వంచించె నకట! 8

మ. పలికెంబో! చెలి నన్నుఁగూర్చి "యొరునిన్ బ్రాణేశుఁ గావింపు" మం
చలుకన్ లోఁగొనియున్ బలిం దెలియనీ కంగీకృతిన్ జూపి ని
మ్ములసంబా మదినూని వాని సతివన్ గల్వంగ నా కొప్పునే?
తెలియం జాలక మోసపోతి నిటు నీతిన్ బూనఁగాఁ జెల్లునే? 9

చ. వెలచెలిఁగూడు టొక్కయవివేకము కూడినవా రసత్యముం
బలుకమి గొప్పతప్పిదము, పామునెడన్ బుజువర్తనమ్ములా?
కలుపుట, దేవుఁబట్టి సదృశంబగు ప్రత్తి గూర్చు టొప్పువా!
వలపున ముంచి మించి యిటు వాతులు గోతు లొనర్తు రక్కటా! 10

తే. గీ. అనియెఁబో! లంజెయాటఁ దాఁట్టిమాట, నాదురోగ్యతయెయ్యెడబూదిఁగలిసె
వేయునేటికి? వెలయాఁడ్రు డాయువారి, కంతకన్నను దుర్వృత్తు లబ్బు నిజము. 11

ఉ. దానునిరీతి దానిపదతామరసమ్ముల నాశ్రయింపుటం
జేసికదా! మహాన్వయుని శ్రీయునిదుష్కృతి నెవ్వకల్మిన
న్నాసతి చేయఁజేసె నకటా! యిటు లెప్పుడు చెప్పెనప్పుడే
కోసిన నేమిపాప మగుఁ? గోమలి నాలుక యింతయింతగన్. 12

తే. గీ. నన్నుఁ బిన్నాఁటనుండియు నమ్మఁజేసి తుదకు నీగతి దుర్గతిఁద్రోసి యొరునిఁ
గలసి కులుకుచునున్న యక్కలికిమిన్న, కేల తగుఁదు? నాయందు రిమానునందె. 13

ఉ. ఇంతయపాత్రురా లగుట యెల్లనెఱింగి యదేమి పాపమో
యింతిపయిన్ మనంబు పరువెత్తెడి నుత్తలపాటు జెందెడిన్
గాంత దలంచి, యార్య! "విటకాండ్రకు నెక్కడిమాన?" మంచు సి
ద్ధాంతముగా వచించు కవితల్లజు లూరక వాఁగువారలే? 14

ఆ. వె. నిక్కపెక్కుసాలైన నీట్రికాండ్రకు మనం, బీయ కిచ్చినట్టులే నటించు
రకటు! వారకాంత లద్దమ్ములో మోము, దెట్టులుండు? నిదియు నట్టులుండు.

తే. గీ. మచ్చిబంగారమునఁ గాదె మూర్తి యైన, వెలవెలందుల ప్రేమ కోసల కొన్న
యట్టివిటులను ద్రవ్యతుష్యుం బటుండె, బలుపురుసు నవ్వు ట్రియ్యాది వైనికొసరు　16

తే. గీ. తనువునందలి సౌనమంతయును సమయిశము, నల్లనల్లన లాగి వారాంగనాజ
నంబు తమవిటులను కుబుసంబు భుజంగు, లును వెడలంద్రోతు రిదిగనంగొనరు విటులు.

చ. కొలమునఁ బుట్టి ట్టియొక కోమలిఁ బిన్నటనాఁడ పెండ్లియై
కలిగినయంతలో సుఖముగాఁ దలిదండ్రులు నత్తమామలుఁ జా
బలుమఱు దన్ను మెచ్చఁ గులపావనుఁ డన్నయశమ్ము లోకమం
దలమఁ జరించువారి వికనా? నిజమైన సుఖమ్ము లెమ్మ్యాయుఁ జా.　18

క. అరి యాతఁడు పలువిధముల, మనమునఁ దలపోయుచుండె మానిని యుం మదా
రునిఁ గలసి వలుపు నొ, య్యన నాలో నితనిఁ దలఁచి యాత్మగతముగన్.　19

మ. అకటా! నన్నెడఁబాసి యెన్నఁడెఱుఁగం డవ్యాజరాగాశ్రయుం
డొకరిం బోలెడివాఁడు గాఁ డతఁడు నన్నుల్లమ్మునం దెంచి యే
మికతల్ సేయఁగ సాహసించెడినొ? నామేలెల్ల దమ్మయ్యెనా
న్మిక నాపై నికనైనను జెపదె? యేమో? వాని తప్పెట్లుగన్!　20

ఉ. వేడుక కాఁ డఁటుంచు మది వెక్కస మించుక లేక "యిం డ్లోయం
గూడఁగ దెచ్చె" టంచు నన గూడునె? విత్తము కారణమ్ముగాఁ
జూడని చూడ్కిగా మతి బాజుంగులఁ గూడినఁ గొంతఁ గూడునఁగా
కేమి యిట్టివర్తనము? లేమని చేసితి? నేను మెత్తురో?　21

క. నా నాదనమునఁ గులమున, కే కానికళంకముగ్గా నిహిహీ! యిటునై
నాకత విన్నను గోడక, యేకామును లివ్వగింతు! రిల వెలచెలులన్.　22

ఉ. ఎంతటి మానహీనులో! మఱెంతటి యేవము లేని పందలో!
యెంతటి బుద్ధిశూన్యులో? మఱెట్టిగొరో? విటు లాండ్రు, భోగపుం
గాంత లొసఁగు హేయములు కన్నులనిండఁగ నెప్డు చూచుచుం
బంత మొకింత పూన రిది బాలిశవృత్తిగఁ జూడ రక్కటా!　23

శా. త్రాగుంబోతుల బుద్ధిహీనత గదా! దర్భవ్యమ్ము సారాయికిన్
రాఁగా హేతు, వదెంత కట్టుచెడినన్ రానంసురే? వారహో!
భోగంపుంగొల, మట్లునే విటులకుం ద్రోభగాప్తి దుశ్శీలులై
భీగం బాడ్చినపెట్టెయై యిటు చెడెన్ దెంపేది నానాఁటికిన్.　24

క. ఇక్కరణి నన్యయోషలఁ, జిక్కియు నవ్వానివసము చెయ్యలఁ దనకుం
దక్కించికొనియె విటులకుఁ, దక్కినసంగతుల వెనిఁ దలఁపుఁ గలదే? 25

ఉ. పువ్వులవిల్తు పోరఁ గలపోకుము లెల్లను నొక్కరాత్రికే
యవ్విటుఁ డవ్వెలందిచెయి నాని సుఖించి, ర విట్టి వట్టి వం
చెర్వఁగ దెల్పనొప్పు? నదేమిటి? కింత కెఱుంగనట్టి వా
రెవ్వరు? పక్షులుం బశువు లీసుఖ మందవె? యంత కెక్కుడే? 26

ఆ. వె. కుక్కుటమ్ములంత గొక్కురుకో యనె, నలముఁ దోఁచెఁ గాఁ జల్లనైనగాలి
చుక్కవొడిచెఁ దక్కుచిక్కులు తటిగె, నజ్ఞాని వెల్లవాని జాతె రేయి. 27

ఉ. అంత నుదారుఁ డచ్చెలి యొసారము గాఁ దను సాగనంప న
య్యంతివిలాసముల్ హృదయమెల్లెడ వేళ్లు ఘటింప నంతటన్
ధ్వాంతమడంగియున్ దనరెడుం గలధ్వాంత మనంతమై తగన్
జింతమఱొందు లేక యలచేడియ నెంచుచు నింటికిం జనెన్. 28

తే. గీ. సారసమ్ములు వికసింపఁ జక్రవాక, జంపతుల కింపు జనియింప జగములెల్ల
నంధతను బాసి మోదింప హాయిబెంప, రవి యుదయమందెఁ గుముదినీ ఛ్ఛవులు డిందె.

చ. అటు లొక కొంత కాల మల యజ్ఞసుఖీరణి పొందు నందుచున్
విటకులశేఖరుం డయి వివేక మొకించుక లేక స్వీయమా
కటకము మాటయే తలఁపఁగానక యుండెను నంత దల్లి యు
ప్పటి చరిత మ్మొకింత విని పంపెఁ దదానయనార్థ మా పురిన్. 30

ఉ. పంపిననట్టులో చెలిఁ బాయఁగలే కెటఁబాసి “యుత్తగం
బంపుచునుండుమీ?” యనుచు నాదర ముట్టిపడంగఁ బల్కి, నై
లింపనివాసముం దొరఁగలేక యలందుర నష్టపుణ్యకా
ర్యంపుటవస్థ యొల్లఁ దనదై చనె నీగతిఁ జింతనొందుచున్. 31

శా. “ఆయజ్ఞానఁ గన్నకన్నలనె భార్యన్ జూడ నేతెంచుటల్
వాయజ్ఞానమె రాజఁగన్నకనులన్ నాథున్ విలోకించినన్
హేయాపక్రియఁ దోఁపకున్నె? యదిగా కీలోకమం దెన్న నే
స్వీయాచారమ్ము వారకామినులవాసిం జెందఁగా నేర్చునో? 32

మ. అనుగున్ వెన్కడు లాగివేయుటకు నయ్యజ్ఞాక్షి సాంగత్యమే
కదా సామగ్ర్యముఁ జెందియున్నపుడు వెన్కన్ దోడు నీ వేల? యో

గాఁడుగా! యీసుడిగాలిఁ గూడినను జిక్కుల్ వెట్టుటల్ మాని మం
దమునన్ సాఁగఁగనిమ్ము నామనవి నీ వాలింపు మిప్పట్టునన్. 33

ఉ. ఈవును గాలియుం గలసి "యేణదృశన్ విడనాడి యేఁగు టొ
ప్పే? వల" దంచు నన్నిపుడు వెన్కకుఁ ద్రిప్పఁ దలంచినా రహో!
దైవబలమ్ము చాల దది తల్లిఁ దా నవతార మందిన
న్నీవిధి లాగుచున్న దిఁక నేమియు సేయుదు మాతపత్రమా. 34

మ. జడ మీ వయ్యు జగమ్ము లెక్క తన నుచ్ఛ్వాసమ్మునం బొల్చు న
ట్టిఁడు నీకున్ సహకారి యాతఁ డను బోటిం జేర్ప నుంకించి నా
యమునన్ వెన్కనుటల్చె దీ, వోయలతాపార్తిన్ హరింపన్ గదా!
పుడమిన్ బుట్టితి వాతపత్రము! నినుం బోలన్ దలన్ దాల్పఁగన్. 35

వ. పవపడి ధూమశకటం బారోహించి యుత్తుండు.

ఉ. తల్లిని దుష్టగాలనుచెడన్ దలపోయుమఁ దండ్రిమోగ్యతా
భ్యుల్లపనంబు నూరక యహో! యని మెచ్చుచు సాఁరెసారె క
ప్పల్లవపాణిచెయ్యాల జపం బొనరించుచు నేగ నున్నవా
రెల్లరు నంతరాయ మగు టెంతయు శత్రుఁలు నోడెఁ గాంచ్రిసన్. 36

క. రైలే దేఁ గారణమున, బాల మెయ్యవరించి వెనుకజరగినచో నా
వ్యాలోలుఁ దదియుఁ "దనకన, కూలించెడి జాలి" యనుచుఁ గొం డొకనెంచున్ 87

ఉ. చిక్కనమేనితో వగపుచెందెడి డెందముతో స్వాశఃప్రిభన్
దక్కనమోముతోఁ దనదు నాథునకున్ జనుపుత్రుఁ దల్లి దా
మిక్కిలి గారవించి మునుమిందిన దెందక, పై నొకప్పు డెం
తెక్కుఁ ఘక్కు నీతి జనియింపఁ బ్రసంగ మొనర్చె నీగతిన్. 38

చ. మును పెటులైననున్ గృహము మాపిక నీకిఁకఁ గాలిసంకె లా
టను దెలియంగదన్న? కడుఁదక్కురులన్ దరిఁ జేర నీకు వ
న్న? నయము చందమున్ దెలిసి నాయకునన్ యశ మబ్బఁజేయు వ
న్న? సెనయగల్గు మన్న? ద్రవిణంబు వ్యయింపకు మన్న? వయ్యగన్. 29

ఉ. ఏపని కేడకేనియును నేగిన నయ్యెడ నేవిన్నప్పతిన్
గాఁవుర మాచరించు టది గాదు గదన్న? కళత్రి మెంతయుం

దాపము నందుదుష్కృతులఁ దారకుమన్న? యొకింత పూర్వులన్
దాపసచర్యలన్ దలఁచి తద్గతి నిల్వఁ గదన్న? మేట్రివై. 40

ఉ. వచ్చెడి రైతులన్ గని జవా బెవరిత్తురు? సాహుకార్లకు
న్నచ్చెడిరీతిఁ జెప్పఁదగు నాయకు లెవ్వరు? తండ్రి నాఁడె తా
నిచ్చినసొమ్ము పుచ్చుకొను టెవ్వరు? కోరెడివారి కప్పు లి
ప్డిమ్ము టదెవ్వ? రెక్కడికి నేగిన నక్కడ కాఁపురమ్ములా? 14

తే. గీ. ఎన్ని జన్మమ్ముల- జేసి? రెన్ని యగ్రహారములు తెచ్చి? రెంతటి కన్న మిడిరి
భూము లెందఱికిచ్చిరి? పూర్వు, లందు దుర్వ్యయంబింత లేదు దుందుడుకు చనునె?

తే. గీ. ఎంతద్రవ్యంబు మును నీయింటనుండె, తీసికొనిపోతి! నామీఁదఁ దీఁగకతన
మసలఁబంపితి దియెంత? యెఱుఁగుదే? కుమార? యిది మెల్లనెవ్యోమ మణఁగిపోయె.

ఉ. ఈగతిఁ జెల్లఁజేయు వన మెక్కడి లెక్క? ధరాపురందరుల్
జోగులుగారె? యాన్నృపులఁ జూచుట లేదె? యి దిట్టులుంచు మే
లాగు సహింతురా? సకలలక్షణముల్ గలభార్య యుండఁగా
బోగపుఁదొత్తులన్ మరగఁబోయెడి నీకత లాలకింపుచున్. 44

ఉ. వత్సరమైనఁగాదు జనవంద్యుఁడు తండ్రి గతించి, నీకు నే
తత్సమయమ్ము నిష్ఠ మియఁ దార్చుటమాని యయోగ్యతాఖనుల్
కుత్సిత లగ్రజాతులకుఁ గూడని-చీడలు లంజెముండ లం
దుత్సుకతాధరంబు గొనుటొప్పునె? కర్మము కాలిపోవఁగన్. 45

ఉ. వింటిని నీదువైఖరులు వీనుల నూచులు నూడినట్టు లే
యంటును సొంటు లేని కుల మక్కట! గంగను గల్ప నిన్నుఁగై
కొంటిమె? కొంటె మెప్పెలను గూడుక గాడిదరీతి బోగపుం
గుంటలయిండ్లు దూరెదవె? కూళవె? గోలవె? చేలవే? సుతా! 46

శా. అన్నా! వైఁటు బ్రాందియఁటు వినికీయం టక్కటా! నీవు నీ
విజ్ఞానం బెటులబ్బెరా? ద్విజకులాభిఖ్యాతియున్ బానమున్
మున్నెచ్చో విననేదు నీదుకలనే మున్గెన్ మహాపాప, ము
చ్ఛిన్నంబయ్యెఁ గులమ్ము నీకతన ఛీ! ఛీ! గోత్రవిధ్వంసకా!

చ. నయము భయమ్ము నెమ్మదికి నాఁటఁగ దల్లి యొనర్చుబోధ య
మ్మెయి విని మోము వంచి పయిమిక్కిలి యుత్తర మీక "యెవ్వఁడ

ప్రయాసములోని చెయ్వులను వ్రాయక యిమ్మెయిఁ దెల్పె" నంచుఁ ద
ద్దయుఁ దనలోన సిగ్గిలు నుదారుఁడు లోఁ మఱియొండు దోఁపమిన్. 47

తే. గీ. అట్లు వినయంపుఁగనియయి యన్నపానములకు సమయము లేదని మగ్గుఁ గాంచి
లోననించుక చింతించి లోలహృదయ, యగుచు నాసతి దానిట్టు లనియె మఱియు. 48

చ. ఎఱుఁగక చేయు కార్యముల కేమి? యిఁకేనియు బుద్ధిఁగల్గి యు
ద్ధురితము వాయఁబొంటె గురుదోషనివారిణి గంగ కేగి య
క్కడ మెయిఁ దండ్రికింగతులు కల్పనచేసి పురమ్ముఁ జేరు వ
త్సరమును గాకమున్న యిటుసల్పుట యొప్పగునంచుఁ బల్కెడున్. 49

చ. "ఒకవినసిగ్గడంప నిది యొక్కడె యుపాయము గల్గె" నంచు నొ
ప్పిదముగఁ దల్లియాజ్ఞ గొని పెద్దలఁ గొందఱి నామె తోడుగా
సదమలబుద్ధులన్ బనుప సాయముగాఁ గొని యాతఁ డేగె న
మ్మదనహరాలయమ్ము పరమప్రథితార్థపురాశి గాశికిన్. 50

సీ. అఘగర్జునకు వింతలై స్వాంతమును దన్ను దేవళమ్ముల దీప్త లావుహిల్ల
విరుపుక్కలను నభోంతరము దాఁటిన మేటి మేడలసౌరు మిర్మిట్లుగొలుప
నెటుఁజూడ నవటునే యింతయాచ్ఛాదనంబును లేని లింగాల పొలుపులెసఁగ
వాలుశాస్త్రములు నధ్యయనంబు నొనరించువిద్యార్థు లెల్లెడ వేడ్క నింప

తే. గీ నెన్నియో దేశములనుండి యేగుదెంచి, నట్టితీర్థికజనము లెప్పట్టునఁడగ
నూత్రిపట్టినగతిఁబొల్చు సురనది పరి, సరమునఁ గొప్పుఁ గాశికాపురవరంబు.

తే. గీ. ఎన్నియో ఘట్టములు, నటనెంద రెందఱు, రోమహాత్ములు సన్న్యాసు, లామహాను
భావులను గొల్చి జ్ఞానమ్ము వడయుగేస్తు, లెల్లెడ నొప్పునప్పురం బింపు నింపు.

శా. గంగాస్నానము నాచరించి పిదపం గాశీశు సేవించి మీఁ
దం గామామరకల్పవృక్ష మగు తద్భాగ్యన్ విశాలాక్షి భ
క్తిం గేల్మోడిచి మ్రొక్కి మాధవముఖాదిత్యార్చనల్ సల్పు పూ
తాంగుల్ వేలకువేలు వొల్తు రట నిత్యంబున్ విముక్త్యర్థులై. 53

ఉ. తాదృశమైన యప్పురముధన్యత నెవ్వఁడు చెప్పఁజాలు? బ్ర
హ్మాదులు లోకజాలము లయంబగునప్పుడుఁగూడ దాని గౌ
రీదయితుండు శూల మలరించి తదగ్రమునందు నిల్పు నం
కేదగు దానిసాటి? నుతియింపఁగఁ జెల్లదె? కాశికాపురిన్. 54

ఉ. ఆపురిఁ జేరి యాతఁ డటఁ నాచరణీయము లైనకృత్యముల్
వే పచరించి దానములు వేలకువేలుగ నిచ్చి భూమిదే
వాపల గొందఱిన్ దనిపి పైగయ కేగి యటన్ బితృప్రియా
వాపకపూర్తిఁ జేసి యట సాఁగి స్వదేశము బోవుదెంచుచున్. 55

చ. తిరిగియుఁ గాశికేగి యట దేవళముల్ మఱికొన్ని చిత్రముల్
పరిపరిగాంచి గంగ నటఁ బట్టఁ బ్రియాగకు నేగి తత్పురి
త్సురసముఁబట్టి యప్పురిని సొంపగు కోటఁ గట్టి మేటియు
బ్బురములు నూచి యేగఁ దనపొలికి నాప్తుఁతోడ వేడుకన్. 56

తే. గీ. జననికభిషేక మొనరించి సతియుఁ దాను, నమ్మహాగంగఁ బూజించి యగణితముగ
విప్రులకు నన్నదానంబు విస్తరించి, తల్లి సంతసమందగ నుదారుఁ డంత. 57

శా. సంసారస్థితిఁ జక్కఁబెట్టుకొనుచున్ జాయన్ దగన్ జూచు చా
క సాపాత్రముగాఁ బ్రవర్తనము మెచ్చన్ జేయుచున్నంత మీ
మాంసన్ జేయక తల్లి యాతని యెడన్ మర్యాద నీక్షించి "ప్రి
ధ్వ సపత్రికియ తగ్గ" నంచుఁ దలఁచెన్ దత్త్వంబు నూహింపమిన్. 58

ఉ. "అచ్చెలిఁ జూచు టెట్టు? లిఁక నయ్యెడ కేగను పాయ మెద్ది యే
యొచ్చెము చేసినన్ జనని యొప్పెడి!" నంచుఁ దలంచు నంతలో
నచ్చపలాక్షి యయ్యెడకు నాత్మపురమ్మును వీడి మున్నె తా
వచ్చుటఁ జేసి కమ్మఁ దగ వ్రాసి తనంతన యంపె దూతికన్. 59

ఉ. వచ్చిన దూతిచేతి "కిదె వచ్చితి" నంచు లిఖించి యిచ్చి పో
నిచ్చి మనమ్మునన్ బెరుఁగు నిచ్చలు మోమునఁ బోఁప నంతలో
హెచ్చెడి యుత్సుకత్వమున కెద్దియుఁ బారము గాక యేగఁ దా
నచ్చపలాక్షిఁ జూడఁగ నుదారుఁను లోన భయమ్ము గ్రమ్మఁగన్. 60

ఉ. "ఉత్తరమైన వ్రాయ విది యుక్తమె! నీ" కని యింతి పల్కఁ జో
"యుత్తరమేమి చెప్పుదు సహో! మది నెంతటి పేర్మి తేనిచో
నత్తరళాక్షి తాన యిటకై చనుదెంచునె? యెంతదూరమ
ప్పత్తన! మంబహేతువునఁ బంకిలచిత్తుఁడనైతి నక్కటా! 61

ఉ. అంబయఁ గాదు హేతువు రహస్యమునం చొకయుత్తరంబు నే
నంబుజనేత్రికిన్ బనుప నాపె నివారణచేసెనే! నిమి

త్రం బిటు వేఱుగా దొకస్వతంత్రత లేమియొ కాదు కాదు డెం
దం బదియేమొ! యెవ్వనికిఁ దార్చిన నేఁగదు నాఁటనుండియున్. 62

చ. కలికియొ కారణంబిచటఁ గాఁచగు నత్తరళాక్షి వీడి నే
వెలికరుదెంచు టాదిగ నవీనవిధం బొడఁగూడె నేమియుం
దలఁపదు చిత్త, మేమిటికతం బని చింత యొనర్పఁ దాను నం
దులఁ జొరబాఱె నిప్పటికిఁ దోఁచె నిజమ్మిది" యుంచు నెంచుచున్. 63

ఉ. నేరము సేయమానవుఁడు నేతకడన్ జనుపోల్కి మోమునం
దీఱని దైన్యమున్ మఱి మదిన్ గడుభీతియుఁ గొంతలజ్జయున్
వారక తోఁప నచ్చటులవారిజలోచన యున్న చోటికిన్
దారె నుదారుఁ డట్లు మగుఁ దన్వులపట్లఁ గృతాపరాధికిన్. 64

క. నలుగడలు గాంచి పదపడి, జలజముఖి వసించునట్టి హర్మ్యముచాయఁ జని యటన్
గలకలికిఁ గాంచినంతన, పులకలు గనుపట్టె మేను పొంపిరివోయెన్. 65

చ. తనుఁ గని మాటలాడ దొకదండము పెట్టను మోము నెత్తద
స్వనయమనేత్ర యుంచు మది వంత యొకింతయుఁ గాంచ కల్లన
ల్లనఁ బ్రియురాలి దగ్గఱి కలాసగతిన్ జని గేఁటి మోము నె
త్తిన శతపత్రనేత్ర యొకతీరున నవ్వులు జాలువాఱఁగన్. 66

ఉ. కొండొకసేపు నేస్పమెయిఁ గొంటెతనమ్మున మిన్నకుండి "నీ
మిండతనంపుఁ జంద మిది మేలుగనున్నది యిట్టివాఁడవా?
వెండియు రేపె వత్తునని వెళ్ళెదె యొకసందు చేసి రా
కుండుట నీకుఁ జెల్లె నిటు లొంటరి నెవ్వరు నేర్తురే బళీ!. 67

చ. ఇరువదియేండ్లప్రాయ మదియే గమనంతను మిన్నకుండి పై
"నిరువదియేండ్ల ముప్పు వదు" వన్నటు లేనిసుఁగట్టికొంట యి
క్కొఱఁగణి విచారమందుటకె కాక సుఖమ్మునకా? నిజమ్ముగాఁ
బురుషుల నమ్మమానినికిఁ బొక్కుటవక్క మఱొండు గల్గునే. 68

మ. మఱు తేకీకరణమ్ముగాంచకయె నమ్మన్నమ్మికల్ చాలకో
కుతుకంబుల్ నెఱవేఱకో సిరులు లేకో యేదియో మూడియో
సతికిన్ భర్తయు నత్త దొక్కయెడ నీసఖ్యమ్ము చేకూఱ దు
ర్గతియై దానికి దైవ మొక్కదియె సంపాదించుఁ బ్రత్యూహమున్. 69

చ. నినుఁ గనుఁగొంట కిక్కరణి నేవయి వచ్చితి నన్నమాట యే
వనితయు నేని మాకొలము వారలలో విననేని నవ్వకుం
డునె? యెటు నేని సానల కిటుల్ చను టొప్పునె? దాని కేమి ప్రీ
తినిగనఁజేసి తట్లరుగుదెంచు టక్రమమ్మన కోర్చి యెమ్మెయిన్. 70

ఉ. "లంజెగదా!" యటంచు మది లక్ష్య మొకింతయు లేమి వీడితే
నిం జనుగాని యొక్క చెలిపీడి యొకొక్కకషక్కి నొప్పు "నీ
మంజులవాణి యిట్టి" దనుమాదిరి నిర్ణయ మాచరింప న
క్కంజభవుండు నేరఁ డనఁగా నొకపాటి బొజుం గెలుంగునే. 71

చ. వెలచెలియై జనించి కనువేఁడుకు చెందినపట్లు దానికిన్
కలుగుట యబ్బురంబె! పలుకష్టము, లాడ్డ నదంగనేల? చం
చల మగు నాదు నెమ్మనము చందము నింద యొనర్తుఁగాక యే
లలనలు గాంచిరో? సుఖములన్ వలపుల్ తలకెక్కుపిమ్మటన్." 72

చ. అని పలుమాఱు దూఱు చెలియన్ దగుమాటలు సెప్పి కొంత సి
గ్గున కను చెయ్యులన్ గొలిపి కొంత క్రమమ్ముగ నుపశ్రిస్నఁగా
నొనరిచి మించు పేర్మి దళుకొత్త "సఖీ! నినుఁ బాయు టాదిగా
మనమది యేమొకో! పనికిమాలిన దయ్యె నిజమ్ము నమ్ముమీ. 73

ఉ. ఇంతియు కాకయున్న నిఁక నేపని నేనియు మాను టొప్పఁగా
కింతిరొ! నీకు నుత్తరము నేనియు వ్రాయనె? యంత పందనే?
కంతునిసాక్షి నేఁడు నినుఁ గాంచితి నెమ్మన మెప్పటట్లు ని
శ్చింతతఁ గాంచె నింతయును సిద్ధము నమ్మిన నమ్మకుండినన్. 74

ఉ. వచ్చినతత్క్షణంబ మగువా! యలకాశికి నేగి వాఁడఁ బై
నచ్చుగఁ యాత్రఁజేసికొని యక్కడనుండియు మొన్న వచ్చితిన్
బచ్చని వింటిజోదుకృప వచ్చితి వంతన నీవు, యాత్రికిన్
వచ్చెఫలంబు, నిక్క మిది వంచన సేయఁడు దైవ మెవ్వరిన్. 75

ఉ. ఈవును నేనునుం గలసి యియ్యెడ హాయిగ నుండవచ్చు సౌ
ఖ్యావహ మీ పురంబు, మనకన్నియు మంచివెళాని తల్లిగా
రీవిధ మొప్ప దామె కిది యించుకయున్ దెలియంగరాదు కో
పావిలయై "నవో" మనకు హాని ఘటించుట నిక్క మెమ్మెయిన్. 76

ఉ. కావున నీవు గోప్యగతిగా వసియింపుము నాదునామ మెం
దే వచియింపఁబోకు వచియించినమాత్రన యేమిగాని యే
యేనిధికైన గోప్యగతియే కడు శ్రేయముఁ దాఁగునంచు నా
గేవల మెంచఁగూడ దపకీర్తియుఁ గీర్తియు రెండు నట్టివే. 77

ఉ. పేరగు దాన వీవు, కడుఁ బెంపుగలట్టిది మాకుటుంబ, మీ
కారణ మై రహస్య మది గావలెనెవ్వ మతిమెయిం డీరితి యే
నే రెటు సంచరించెదరొ యేరికిఁ గావలె నింతవీట్టిలో
నారను గాని యిట్టిపురి నొక్కని కొక్కని జోలి గల్గునే. 78

క. మీపురము లోకపదియా, మాపురి విడఁ దీసి కట్టు మానిని! దీనన్
గాఁపురము సేయుగేస్తులు, దాపునఁ గలవారిపేరె తామెఱుఁగరనూ. 79

తే. గీ. అట్టిసంగతిలో నిటు కధిక దూర, ముంకు మావీధి, యిమ్మ్యేతనుండు నిన్ను
నెవఁడు గుర్తించి మాతల్లికెఱుఁగఁజెప్పు!, నట్లయిన భయమేలన? నదియు వినుము 80

ఉ. మీపురిలోన నే సలుపు మిక్కుటపుం బను లట్టు లుంచు మే
యేపను లేను నీపదకయింట నొనర్చితి వాని నన్నిటిన్
దాఁపక చెప్పినా రెవరొ తల్లి, కిదెక్కడివింత? జారతా
వ్యాప్తృతి తానయై జగముపై కనుగుక్క నిజ మింత కోమలీ." 81

క. అనవుడు జలజాక్షియు బ, గ్గన మండిన పగిదిదోఁచఁ "గులవనితగ న
న్నను జూచెదనను టది యె, ల్లను బోయెనె? యెంతలోఁ గులటనైతిఁ గటా! 82

క. జారుఁడను దుర్వ్యసనము పర, నారుల, జోరగతిఁ గూడు నాయకునకు నా
మారమణిఁ గొనిన నీయుప, కీరితి లే దిపుడు నీదుకృప వింటి నిటుల్. 83

క ఏలంటె వచ్చుఁ? దానై, వేలకువేల్ మైళులున్న వీటికి నీ కి
ల్లాలననుకొంటి "గలదే, రై" లను మల్లెనఁ దనకు దానేల? యిటుల్. 84

క. యోగినిగతిఁ గాలమ్మును, నే. గడపుచునుండ నీవు నేరుపుమై నన్
భోగినిగఁ జేసి చింతా, భాగినిగాఁ జేయనుంటి పాడయితిఁ గటా! 85

తే. గీ. మొదల మాతల్లిమాటల మోసపోక, పురుషసాంగత్యమున బుద్ధి పోవనీక
యుండ నాముండయొక్కనికొప్పఁజెప్పె, వానినానాఁడ పోఁగొట్టి వ్రతముగొంటి.

ఉ. దానికి నంతరాయమయి దాపరమైతివి దానికేమి నా
మాన మెఱుఁగకే కడుసుమాళముతోన్ దిగునిన్నుఁజూచి మా

యూనిధిగా గణింప కకటా! తుద కెందుకుఁగాని పండ్లనై
బానిసతొత్తనై చెడితి భారము నీకయితిన్ వృథాగతిన్. 87

ఉ. ఎందుకు సృష్టిచేసెఁ బరమేశ్వరుఁ డీచెడుగుంగొలమ్ము? పై
నందముఁ జందమున్ గలుగునట్లు లొనర్పఁగ నేల? చేసెఁ బో
పందల కెల్ల విందొనరుపన్ విధియింపఁగ నేల? యూరకే
కుందఁగఁ జేసి యిక్కరణిఁ గుత్తుక గోయఁగ నేల? యక్కటా. 88

ఉ. అందముఁ జందముం గనియు యాదరము న్నిజ మంచు నమ్మియో
వందలు వేలు నీయఁదగు వాఁడనియో యొకమాయ కానికిన్
డెందము నమ్మి వానికిఁ గడిందిగఁ బ్రీయము ధారవోసి యం
తం దను వీడ నేడ్చెడియనాథవలమ్మలఁ బుట్టఁ జెల్లునే? 89

చ. కలుగుట దుర్లభం బొకఁడు కల్గినఁ బెద్దరవాస్య మందుకున్
దలరక యొప్పుకొన్నఁ దుదిదాకను నెగ్గను వానిచెల్మి యే
వెలచెలియేని యొక్కయెడఁ బ్రీతియొ ర్చుట తప్పిదంబు, పం
ద లయినఁ దప్ప నొండుగతితన్వులు దీన జనింపు టొప్పునే. 90

చ. కలిమిని లేమి నొక్కగతి గారవమున్ బచరించుచున్ దళ
త్తళ గల జవ్వనమ్ము దిగఁ ద్రావినపిమ్మట నేనిఁ బూర్వపుం
జెలిమి యొకించుకేని యెడసేయని పెన్మిటి గల్గునంతి కం
జలి యొనరింప నొప్పు దివిషత్పతి యుంచిన సానియైనకున్. 91

సీ. తగినసంతాన మ్మదయమంద "నాయనా!" యని వార లెవ్వాని ననఁగవలయు?
అన్నదమ్ములు గారవార్హు లుండిన వారు తల లేమనంచు నెత్తఁగవలయు?
తనుఁగన్నతండ్రి యు త్తముఁడేని యతని మొగమ్మెమిగతని దాఁగాంచవలయు?
ఏదేని శుభకార్య మేకీర నెవనితోఁ గాంతమ్మైఁ బీఠ మెక్కఁగవలయు?

తే. గీ. నక్కటా! తాను బాడగు టుట్టుబుండు, వెనకముందటివారల వెలికిఁ దార్చు
రోవెలందుల పుట్టుపుల్ రోఁత గావె, యెఱుఁగ నేర రీమార్గమ్ము హీనమతులు.

ఉ. అట్టికులమ్మునం దెటులనైన మహేమి పుర కృశమ్మునన్
బుట్టినదానికిన్ వగఁ బూనిన లాభము గల్గఁబోదు తాఁ
గట్టిఁకర్మముల్ కుడుపుగాంచక తీఱునె? యిప్పుడేని యా
గుట్టు నెఱింగి యొక్కరునిఁ గూడి దినమ్ములు పుచ్చఁ జెల్లదే? 93

ఉ. ఒక్కనిఁగూడి కాఁపురము నొప్పుగఁ జేసెడి చానపొందులే
ఫక్కిని జారుఁడన్న దురుపద్రవముల్ గలిగించు వింటి నీ
చక్కనిగాక సర్వజనసమ్మతమై మలయాళమందుఁ బే
రెక్కెడి నగ్రజాతులకు హీనకులాంగన తోడి కూటముల్. 94

ఉ. కావున నన్ను జారగతిగాఁ గయికొందువయేని నొల్ల "భా
ర్యావిధిఁ జూచుకో" మ్మనుచు నప్పుడ చెప్పె మదంబ, దానికి
న్నీ వెటు లొప్పికొంటివి? వదినేఁడిటులన్ గిన్కరింతె? మాకొలం
బేవగడైన మాసరణి యేవము సైఁప దదెన్ని భంగులన్. 95

క. అనవుడు సుదారుఁ డచ్చెలి, కను "నే లోకోక్తి నంటి నది నీకింతన్
మనము నలయించెనే? యే, మని భార్యగ నిన్నుఁ జూడననుకొంటి? చెలీ. 26

ఉ. చక్కఁదనమ్ము లేదొ? గుణసంపద లేదొ? వయస్సు లేదొ? బల్
తక్కులమారిగావొ? వివిధమ్ములు విద్దెలు నేరవొ? నినున్
జిక్కనికౌఁగిటన్ జనవు చేసినపిమ్మట భార్య గీర్యయున్
మక్కువ కాదె? యేల యనుమానము? మానుము మానినీమణీ 97

ఉ. నమ్మవు గాని నీవు మదిఁ బట్టినదాదిగ భార్యఁ జూడఁగా
నెమ్మది నమ్మతిం గనదు నేరము లూరక లోఁచు దానిపై
నెమ్మెయిఁ బూను నీగుణములే కద! యింతకు గారణమ్ము, నీ
సా మ్మనుకొమ్ము నన్నను విశుద్ధిగ మాటలు వేయు నేటికిన్. 98

గీ. విప్రులకు నాల్గుజాతుల వెలఁదులందుఁ, గలదు స్వాతంత్ర్య 'మది నేఁటి కలియుగమునఁ
గాదనుచుఁ గొందఱడ్డిరి గాని యింత, మాత్రమున, బోయెనే? పూర్వమతమునకియు.

సీ. బ్రాహ్మణుఁడై పుట్టి పరమచండాలితో సంసారియైన విశ్వాసి యొకఁడు
ముగుర ముల్ జంపినముండ మోపని గట్టికొని గృహస్థయిన మునుఁ డొకండు
ఐకమత్యమున కియ్యవి మప్పనుచుఁ గులాచారముల్ వదలినజాణ యొకఁడు
"పింగాణిచిప్పకు వెండిగిన్నెకు భేదమున్నదె!" యనినుడి యోగ్యుఁ డొకఁడు

తే. గీ. వీరలేకద! సభలలోఁ బెద్ద లిపుడు, మనకు మర్యాద వీర లేమని యొనర్ప
రింతకును దివ్యవంతున కెవని తోడ, నేమిపని? కలి యాతని కేమి సేయు?

చ. జనని గటించు దాఁక నొక చందమునన్ జననిమ్ము మీఁద ని
న్నను స్వగృహమ్మునం దిడుచు నూతనబుద్ధి యొకింతలేక సా

జన మదియెల్ల నీకు నుపచారము సల్పెడు నట్లొనర్తు న
న్ననియెడి వాఁడొకండు గలఁడా? మఱి తల్లి కొకింత జంకెదన్. 101

ఉ. దాఁపఁగ నేల? విన్ము మును తండ్రి గతించెడువేళ ద్రవ్యమున్
జూపి ముదంబుతో "నిది త్రిశుద్ధిఁ నీ మరణంపువేళ నీ
వీపసివాని కిమ్మటంచటు నించుక యేని వ్యయింప కంచులో
నోపినమాత్రముం గలిపి యుచ్చగతిన్ బొనరింపఁగాఁదగున్. 102

తే. గీ. యౌవనము ధనసంపద యాధిపత్య, మవల నవివేక మిట్యని యడఁము నొక్క
టొక్కటియె మానవుని నవియొకటనన్ని, యును బొసఁగ నేనిఁ జెప్ప నేముండు సాధ్వి!

చ. నవనవయౌవనుండయిన నందనుఁ డొప్పఁగఁ గాంగి చల్లనా
రి వెలయుపాలభంగి నొకరీతికి వచ్చెడుదక్క బాగరూ
కవిధిని సర్వమున్ బయినిగాంచుచు ద్రవ్యము చేతి కీక పై
వ్యవహృతిశాలి యైనయపు డంతయు వానికిఁ జెందఁజేయుమీ. 104

చ. అని పలునీతులన్ దెలిపి యా పెరు సర్వము నప్పగించెఁ గా
వున మన కామిసమ్మతిని బూనక చెల్లదు దానఁ జేసి ని
న్ననిచెద వేఁడుగాఁ, బిడప నోపిక వెట్టితివేని యెల్లఁగన్
బనిఁగొను దానవై మెలఁగవచ్చును బొచ్చెము లేనితీరునన్. 105

చ. అఁవుడు నవ్వెఁదియును నక్కట? యెందుల కింతసోద? నీ
జనని శతాబ్దముల్ సుఖవశమ్మున నుండెడుఁగాక నీధనం
బును సుఖముండుఁగాక నను మోసము చేయక భార్యగాఁగఁ జే
కొను టది చాలు వచ్చెఁ బడిగోటులు దానన నిక్కమింతయున్. 106

చ. ధనము గడించియుంచి యది తాము గతించెడివేళ నెవ్వరే
నినిఁ గొనిపోయిరే? జగతి నీతి యనీతి యనుఁ గీర్త్యకీర్తులన్
దనచనువేళ వెంటఁబడుఁ దక్కినదంతయు దూరదూరమై
పనుపడు దీనికేమి! పదివాళులు నీకృప గాంచఁగల్గితిన్. 107

ఉ. పిన్నటనాఁటనుండి కడఁబెంకెతనమ్మున నుంటెకాని మా
కన్నెలఁబోలె నెల్లరకుఁ గాళ్లకు మ్రొక్కెడి దానఁగాను నా
మున్నరికంబు సాగుటకు మూలమవై ననుఁ గొంటివీవు లే
కున్న మతేఱ్ఱి లే ధనము, లుల్లము చల్లఁబడెన్ నిజమ్ముగన్. 108

ఉ. ఏమనఁ! దెల్పరాన విను మే మొద లీకొలమందుఁ బుట్ట లే
దేమనుజుండు సన్ననెనొ యెవ్వతె తల్లియొ యే నెఱుంగ న
న్నే మెయిఁ దాను గైకొనెనొ! యిట్యది పెంచియుఁ బెద్దఁ జేసి బల్
క్షేమము లొలి నేర్పెఁ! గులనీతికిఁ దావలమై చెలంగఁగన్. 109

క. ఆనీతులు నామది కిం, కేనిం జొరబాఱ వేగతిన్నేర్చును? చి
త్తైక్యనెగడనిపక్షికి. భా, పానియతి నేర్పఁ, గులమ చను ముఖ్యంబై 110

క. సంగీతము సాహిత్యమ్ముం గొమరగు నభినయమ్ము మొదలకెల్లన్
సంగతములగుట నాకుఁ బొ,సంగుట దగుచాటిపరిజ్ఞ జగదీశుకృపన్. 111

ఉ. ఇంతకు నాకొలమ్ము మొద లెయ్యదియో విననైతిఁ దల్లితోఁ
బంతము పట్టికొరినను "బ్రాహ్మణకన్య" యటందుఁ బల్కె నే
నింతవిధమ్మునన్నను వివేకవిహీన మదంబ గాంచి ని
శ్చింతమెయిన్ ద్యజించెనొ యిసీ! పశుపుంగొల మాశ్రయించితిన్. 112

ఉ. కోపమువచ్చు మీ కనుచుఁ గొంకక పల్కెద మీకొలమ్మునం
దేపగుచున్న దీయధమవృత్తి యదేమనఁ! బెద్దవృద్ధు తా
నేపసిపాపనో ధనమునిచ్చి కొనున్ గను నంత మృత్యు, వా
పాపిని మమ్ముఁ బోటుల నపారముగాఁగని యిట్లొనర్చెడిన్. 113

శా. పోనీ స్త్రీలు పునర్వివాహమునకున్ బోరామి వాదింతు వి
జ్ఞానుల్ పండితు లేమిపాపమొ! ధనాశన్ గూఁతు వృద్ధాత్ముఁడౌ
వానిన్ జేర్చునపాతురిఁ గూడ దన రవ్వంఁడిచ్చు నన్నోందనా
లానం దమ్ముమెయిన్ భుజింతు రిది యన్యాయమ్ము గాదందునే. 114

శా. కన్యావిక్రియ మాఁగలేని యలవిజ్ఞానుల్ మతోన్నతించుఁ దా
మన్యాయమ్ముగ స్త్రీ పునఃపరిణయవ్యాపార మాపంగ వే
డ్క న్యోజింతురు రెండునుం దగనివే కాఁబట్టి యందొక్కటిన్
మాన్యత్వమ్ము మఱొక్కటిన్ దోసఁగదేమాడ్కిన్ బొసంగింతురో. 115

మ. పతితోఁ గొండొకకాలమున్ సుఖములన్ బ్రాపించి పై వాఁడువో
వుతటిన్ ముట్టివిరక్తమై సకలవరా భోగమ్ములన్ వీడి బో

డితలన్ దాల్చి యతిస్థితిన్ గనుట పాటింపన్ దగున్ గాని చి
న్నితనమ్మందున నాలుగేసులపుడే వా! యిట్టివైరాగ్యముల్. 116

ఉ. అట్టిదయస్సునన్ విధవయై యది యిందుకెఱుంగనప్పుడా
బొట్టెటు గాంచి కొంద "ఱిది పూర్వపునం డిటు పెట్టిపట్టె" నం
చెట్టులొ పల్కుచున్ మఱి యదే పయి నొక్కనిఁ గట్టుకొన్న నాఁ
డిట్టులు పల్కరాదె? యపు డెక్కడికేగెఁ బురాకృతం బహో! 117

తే. గీ. స్త్రీపునఃపరిణయములు సేయవలయు, నంచుఁ దర్కింపఁగానియ్యె యబలలైన
బాలవిధవలపట్లనా! పండితులకుఁ, గల్గుపాండిత్యమెల్లఁ జక్కఁగనడచుట. 118

శా. సౌజన్ మొక్కను కాళ్ళునేఁ గడుగర్ శాపం బటుండంగ లో
నం "శంకర్ మన మిట్టులుంటి మిది యంతర్వాణి వీక్షించి రే
నిం బాలన్ వెలియంచు నొకరేనిన్ వారి వారింప రి
క్కాంబాతుల్ సమధర్మశాస్త్రములన్ గన్పట్టి రెప్పట్టునన్. 119

ఉ. మాలల నంటుకొనిజనమాన్యులు, శూద్రులు చేసి తెచ్చు భ
క్ష్యాలు భుజింపనట్టి గుణగణ్యులు, మీకులమందు నేఁడు తే
రీలలి సంచరించు ఘనులెల్లఁగఁ బంక్తికి నర్హులై పతుల్
కూలఁగఁ బెండ్లిచేసికొను కోమలు లెట్టు లనర్హలౌదురో? 120

శా. ఆమాసూక్ష్మము బండితుల్ గలుగగా! యందెందు విద్యార్థులే
మీ! యేర్పాటుగ నుండిరే? యుచట లేరే? దుర్కులిన్ మాలలున్
సీ! యీమెల్లగ కందు వేనముయిన్ జెప్పంగఁ దామొప్పు వి
ద్యావంతుల్ కులవంతులై విధవ పెండ్లాశన్ గులంబూడెనే! 121

ఉ. కావున నేను నీపిదప కాలమునందలి విప్రజాతిలోఁ
బావనురాలనై మెలఁగవచ్చును సంశయమేల? భార్యగా
నీవు పరిగ్రహించుటకు, నీతులు జాతులు నానకట్టుకున్
గావలెఁ బూర్వపుం దిపుడు గైకొనువా రెవ? రాపచారముల్ 122

తే. గీ. ఎవరుపూర్వపుటాచారమెఱుఁగువారొ, వారలకుశాస్త్రము త్తరవాదియిచటఁ
దక్కువారల కీజోలికపుల డెవ్వ, రేని నడిగిన నొకెత్త రిట్టులనిన. 128

ఉ. నావుడు నవ్వి "యాకాలమునంగల వైఖరు లిట్టులుండుటన్
నీ విటు లంటి తప్పిదమె? నీచులు మాన్యత గాంచఁబట్టి యీ
యీవిధు లిట్టు లయ్యె నిదియే మన పూర్వపుఁగాలమైనచోఁ
బావనపుం గొలమ్ము లిపు పాడయినన్ బుధు లూరకుందురే? 124

మ. సరసంబౌఁగతిఁ బల్కితీవు జలదత్సన్న్యాస మన్నట్టు ని
ష్ఠురమౌ జవ్వనమందుఁ గాంతలకు నెట్టుల్ గూడు వైరాగ్య? మె
వ్వరికో జంకి యొనర్చు నేమములు నిల్వన్నేర్చునే? జన్మమే
బరువై తోఁచెను భర్తలేనిసతికిన్, బైమాట లింకేటికిన్. 125

మ. పతిపోవన్ బలవద్గతిన్ సతిని దగ్ధభర్త్రంగమందుంచి వే
చితి నంటించెడు ఘోరపుంగృతిని వారిన్ గట్టిపెట్టించి రే
మతిమంతుల్, తగవార లిద్యబలలన్ "బాల్యమ్మునందే వివా
హితలం జేయఁగరా దటం" చనిన నీహింసస్థితుల్ తగ్గడిన్. 126

మ. "పదియేఁడుల్ చనుమీఁదఁ జేయఁదగు నాపై రెండు నాఁటంగ రా
దిదివో! స్త్రీలకుఁ బెండ్లికిం జత్రి" యటం చేర్పాటు గావించుచో
ముదికల్ వృద్ధులఁ బెండ్లియాడుటలు తప్పన్ దానిచేఁ దగ్గుఁ దాం
బదిపాళ్లీ మరుపద్రివం, బదియు విద్యాశ్సయ్మతిన్ గాఁదగున్. 127

తే. గీ. ఈడువచ్చినకన్నియ నెవ్వఁడేని, వృద్ధునకు నమ్మఁజూప నెవ్విధిని సాగు?
నక్కటా! యెన్నివృత్తులోయువనినుండఁ, బంద తీవ్రత్రికరణ జీవనముగొందు.

తే. గీ. అప్పవీక్షిత లోకకృపా దాత్మజాత, కిట్టి దురవస్థ గల్గఁ దా నెటులకల్గ
స్త్రీపుంపరిణయములు సేయఁబూని,యుంత వెనుకదీసెనఁట తల్లియొప్పదనికి.

ఉ. అప్పటికాలమందు నెటులైనను నిప్పటివిపరీతికిన్
దప్పని దోఁచ దిప్పని, వృథాఁగ వారలగోడు నోసికో
నొప్పటకన్నఁ బండితుల కొండొక దోసము లేదు పెక్కులా
తప్పుల కొప్పి యీయొకటి తాము సహింప రదేమి పాపమో! 130

తే. గీ. అరయఁగాలేక మిముటు వెలయాడఁగిట బందుగాని,యీ యుగమది నేఁటికాలమందు
ద్రవ్యమిడి పెండ్లియాడిన ధన్యతముల, భార్యలకు నెల్లఁ జెల్లఁగావచ్చుఁగాదె.

ఉ. సాంకర్యమ్ము తటస్థమౌనను చు విశ్వస్తావివాహమ్ము వి
ద్యాంకుల్ పెద్దలు గాదటం చనిరి సత్యంబే, యిదొక్కండె యీ
పంకంబున్ ఘటియించు నో నిటు లనన్ బాగౌ దనంతన్ జగం
బింకం బాకెడిపట్లు నీనియమ మిందెవ్వాఁడు పాటించెడిన్. 132

ఉ. భూతి మొగమ్మునంగలుగ పుణ్యుఁడు ప్రొద్దుట స్నానసంధ్యలన్
జేతము జొన్ప వైదికపుఁ జెయ్వులమానిసి నూటి కొక్కఁడే
నీతఁడెఁ గానరాఁ డిపు డిపేట్టికిఁ? బూర్వపుగాథ లేల? వి
ద్యాతిశయంబు మాని బుధు లందఱు దీనికి నొప్పరాదొకో. 133

శా. వ్యాసాదుల్ ఋషులై నిజమ్ము లయి తద్వాక్యాల్ భవిష్యద్గతిన్
బూసన్ గ్రుచ్చినరీతిఁ జెప్పు టది యున్ బోవండి యూరార! వీ
రే సార్వజ్ఞులు? వీరి కయ్యెడల లేదేలేదు విశ్వాస, మీ
యీ సల్లే నెటు లుందు? భ్రష్టులగు వారే తన్మతోద్ధారకుల్. 134

గీ. అనుచు నాయాయిగోష్ఠిని నతఁడు నదియుఁ, గొంతతడవు వాదమ్ము దమంతసల్పి
"మనకు నీగొడవేటికే? ఘనులు దీని, విందు" రని విరమించి పైవేడ్క దనర. 135

తే. గీ. తమకు ననుగుణమైన వర్తనలఁ గొంత, తడవుగడపి యామీఁద నుదారుఁ డింటి
కరిగి ప్రతిదిన మీరీతి నతిరహస్య, మైనగతి వానిపొందు దా నందుచుండె. 136

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం
బైన పాణిగృహీతయందుఁ
జతుర్థాశ్వాసము.

పాణిగృహీత

పంచమాశ్వాసము.

సరసాంతఃకరణా సు
స్థిరగానాభరణ నిత్యచింతితభగవ
చ్చరణ కవితాదరణ సుక
చిర వితరణ కీర్తికామ సీతారామా.

తే. గీ. అవధరింపు మనంతరం బట్లు కొంత, కాలము రహస్యవర్తన గలుగుమీఁద
వారినోటను మఱియు నవ్వారినోటఁ, దల్లి యొల్లసంగతి విని తల్లడిల్లి. 2

మ. అకటా! పుట్టి రోగముల్, మొదటనే యంతమ్ము గావించి పు
త్రిక యారోగ్యం బొనరించి నా ననుమఁ జేతంబందు నూహించి యీ
సకలమ్ముల్ వెసఁ జేతికిచ్చితి నిసీ! చండాలుఁడై వీఁడు దు
ష్ప్రకృతిన్ మానఁడు సైఁచు టెట్టు లిఁక? నింటన్ వంటు తేవిప్పవుల్. 3

తే. గీ. వేదశాస్త్రమ్ములందు విశేషులైన, రాజసభల మెప్పించి మర్యాద మిగుల
నార్జనముచేసి రీయగ్రహారములను, బూర్వు లివి వీనికతమున బూడిఁగలియు. 4

వ. అని చింతించి యొక్కనాఁటి భోజనసమయమ్మున కొమరున కిట్లను.

శా. అన్నా! చిన్నతనమ్ము నుండియును సంధ్యావందనాసక్తి నీ
కెన్నంగాఁ గడునెక్కు డిప్పు డది తా నేమయ్యె? బ్రాహ్మణ్యమున్
జెన్నని న్విడుచున్న దేమిగతి? నీ చెయ్యుల్ వినన్ గోత్రమై
నన్నున్ గాల్చుచునున్న విట్టిపనులున్, న్యాయంబె? నీబోట్రికిన్. 5

చ. ఎఱిఁగియొ నేరకో మొదట నేవపుఁగార్యము సేసితీవు పైఁ
దిరిగియుఁ బుద్ధిఁబొందితి సతీమణియా కులకాంత యుండ నె
బ్బైతికము మాని యప్పుడుపుడి త్తరిసత్తటి గుత్తగొందువా?
సిరిగల కొంపకున్ గలిగెఁ జేటిఁక మాటలు వేయు నేటికిన్. 6

ఉ. ఎవ్వరిఁ బంపినా వచటి కిచ్చెకుముందను సైన్, తనంతఁ దా
నెవ్వగ వచ్చు? "నెమ్మొడల కెంపుల కేగదా?" యంచు నెంచితిన్
అవ్వగదా? దినమ్మునన రాతిరి చెయ్యలె? నీదు వర్తనల్
నవ్వరె? యెవ్వరేనియు, వినాయకుఁ జేసినఁ గోఁతి యయ్యెనే? 7

క. ఏమేమి వగలు నాఁడెను, లామాదిగముండ కిడితి? వారారారా
సీ! మూర్ఖ! నిన్ను నీపయి, నేమియొనర్చినను బాప మించుక గలదే? 8

క. అని యేమేమో యొదలుడి, కినకతి కనుగుణముగాఁ గెరలి పలికినన్
దనుఁగాని యట్లువినియును, విననిగతిన్ జెవి నొకింత పెట్టక యతఁడున్. 9

ఆ. వె. భయముదీఱ పట్టపగలును రేయును, దాని యింటనుంటఁ దక్క నన్య
మించుకయును లేక యిల్లాలి మాటయే, తలఁపకున్నఁ దల్లి తల్లడిల్లి. 10

గీ. 'అంతకంతకు మీఱఁడయ్యె నహహా! వీఁడు, భార్యఁజూడఁడు వ్యవహారపక్షఁగాంచఁ
డేమిగతి?' యని యెంచి తా నేమియనక, తగినవారిచేఁ జెప్పింపఁ దలఁచె నపుడు. 11

చ. అరమరలేక యింటివ్యవహారము లన్నియుఁ జక్కఁబెట్టుచున్
జిరమున నుండి స్వీయకృపాసేవకు నాశ్రితుఁ డైనయోగ్యు నొ
క్కరుఁ గని "పుత్రు నీతిపథుఁగా నొనరింపు" మటన్న నాతఁ డు
ద్ధురమతి యొక్కనాఁ డతనితోఁ దగ మంతనమందు నిట్లనున్. 12

మ. కులవిధ్వంసకమైన కార్యము వివేకుల్ సేయఁగాఁ జొత్తురా?
కులమన్నన్ గులమా? ద్విజాతి, యది చేజాఱెన్ వచ్చునే? తమ
జ్జ్వలతన్ బ్రాగ్జనిభాగధేయమున సంపాదించి ప్రాయంపు దు
శ్చలముం బూని యధోగతిం బడుటదే చందంబు? నీబోటికిన్. 13

ఉ. జన్మములన్ బొనర్చుటా! విశాలయశమ్ము గణించుటో! సదా
మన్నన కెక్క పండితుల మన్పటా! చుట్టుల నాదరించుటో!
విన్నఁదనమ్ము రాదె? సువివేకము పోదె? పురాకృతంబు ప్రభా
గోన్నతి మన్నగాదె? యిటు లుంపుడుకత్తెలఁ గూడఁ బాడియే. 14

సీ. ముక్తికామినితోడ ముచ్చటించిరిగాని వెలవెలందులఁ గాంచి కులుకరైరి
ఉపనిషత్కాంతల నంచుకొనిరిగాని పశుపుత్రోత్తుల యాసఁ బొఱలరైరి
సాహితీసతితోడ సరసమాడిరిగాని కులవిహీనలఁ జేరఁ దలఁపరైరి
కీర్తిభామినులకు మూర్తినిచ్చిరిగాని కుత్తలం జెలఁపోఁదు గోరరైరి;

తే. గీ. తరతరమ్ములనుండి యిందఱును కమికొ, ఱమ్మువాఁడలు నేఁటి కీలలనకతనఁ
గోలుపడెను నీకు నిహపరమ్ములకు నొక్క, పెట్టఁ జెడఁదగినంత యిక్కట్టువచ్చె. 15

తే. గీ. ఇహమునం దట్టులుండ మీయింటిపూర్వు, లహహ! పరమునఁ జేని వారాంగనాజ
నమ్మునకు సేవపడియె జన్మములు కోర్కె, యించుకయు లేక చేయుట యీవు వినవె?

ఉ. వైదికజాతిలోఁ బొడమి వారనికల్మికి నెల్లవై యని
ర్వేదమనమ్ముతో నిటు వివేకము దక్కి కళత్రయౌవన
శ్రీ దిగులొందఁ బాడు వెలచేడియ నుంచెడి నిన్ను బోటికిన్
మాదిరిసేయ నీ భువనమండలి నొండొక డుండఁ బోలునే? 17

మ. తిరుగుం బోతులు లేరె? వారిఁ గనియున్ ధీజాడ్యమే లేనిచో
నరుఁ డెవ్వాఁ డిల వారకామినుల సౌందర్యమ్ము భావించు? నీ
మరియా దెట్టిది? నేఁటి నీనడత కేమాన్యుఁడు లోఁగుండఁడే? దో
ష్పరికింపందగునే? కనుంగొనుచు మీపాపంబు మాబోఁట్లకున్. 18

శా. దారిద్ర్యమ్ము జనించు, మై సిరి వృథా దైన్యమ్మపాలౌ. సదా
చారం బాఱడి యౌ, యశమ్ము మొదలే సన్న్యాసముం గాంచు,సం
సారం బగ్గని గ్రుగ్గు, నెల్లెడల నిస్సారత్వమే తోఁచు, నీ
వారస్త్రీ సురతప్రశంస దగునే? వర్ధిల్లు సంసారికిన్. 19

క. అని యేమేమో తానే, ర్చిన విధమున బోధసేయఁ జెవిఁగడక యతం
డనయము ననయంపుకన్ వ, ర్తన మానఁడ, విటులమనము తరమే? త్రిప్పన్. 20

వ. ఇట్లు పలువురు సెప్పఁదొడఁగుటయు.

మ. ఇదిగాదంచు మనమ్మునం దలఁచి యయ్యోజాక్షితోఁ "గార్యమి
ట్టిది" యంచున్ దగఁ దెల్పి "మంచి" దనుచున్ డెందమ్ము పొంగార నొ
క్కదినం బాపురి వీడి యిర్వురును దుర్గాపట్టణం బేగుదెం
చి దిగుల్ దక్కి యటన్ వసించిరి ఘనశ్రీ మించు సౌధమ్మునన్. 21

ఉ. ఆపురి వీరిపూర్వులకు నాకరమౌటను దండ్రి యచ్చొటన్
గాఁపుర మాచరింపఁ దగఁ గట్టెను సౌధము, దానిలోనఁ దా
నీపురుషోత్తముండు వెలయింతి నొకర్తుక నుంచెఁ జచ్చెఁగా
కాపురుషుండు నైచ్యఁగలఁడా? యిది దాఁ గనులారఁ గాంచియున్. 22

ఉ. జ్ఞాతులుఁ దక్కుబంధుగులుఁ గాంచి "యహో! యిది యేమివింత? దు
ర్నీతి సహింపఁగా వశమె? నేరుపుమై మరలింత" మంచుఁ బో

సారెఁడు వారి వచ్చుటకె యాజ్ఞనొసంగఁడు లజ్జ పుట్టదు
న్నే? తగుబంధువర్గ "మిహిహీ!" యని యగ్రమునంద నవ్వినన్. 23

ఉ. నవ్వరు కొల్లవా రని మనమ్మునఁ దా నెఱుఁగండొ? యెక్కడో
అవ్వల నాకరంబగుట ప్రాజ్ఞతనుం దగదం చెఱుంగఁడో?
యవ్వనఁగాక భార్యలను నంతరమున్నె పరుండు నై బుధుల్
పుత్రివ్యాఁ బెట్టు దుశ్చరిత రోయని యాయన సేయనన్ దగున్. 24

శా. ఆనీటున్ వెడగుంబొజుంగు భవనమ్ము దెల్లెసన్ గాయనీ
గానానూన రసమ్ములా! యభినయత్కాంతా వినోదమ్ములా!
సూనాస్త్రాగమ చర్చలా! మిగుల మెచ్చంగల్గఁగాఁజేయు లా
స్యాం వానుభవమ్ములా! యొలయు నీయావేళ నా కెవ్వడున్. 25

ఉ. తిట్టఁగనిమ్ము పల్లి, సుదతీమణి భోజన సేద్యనిమ్ము, బల్
అట్టు జనింపనిమ్ము, ధనరాసులు గవ్వలుగాక చెల్లని,
మ్మట్టి యఖండ సౌఖ్యముల నందుచుఁ గష్టమెఱుంగనట్టి యా
పుట్టువుకన్న మిన్నయగు ముక్తి విరక్తి యొసంగ నేర్చునే? 26

శా. ఇచ్చున్ వద్దెలపిద్దెవారలకుఁ, దా నిచ్చున్ దగన్ బాడుచోఁ
బొచ్చెంబింతయు లేనిస్నేహితులకున్ బూఁబోండ్లకో యిచ్చు రా
నిచ్చున్ బంక్తికి నెంతమంది నయినన్, వీక్షింపఁడావంత యే
నిచ్చున్ "ఖర్చిది యాయమింత" యని, వాఁ డేమింకఁ గాసుండెనో? 27

ఉ. తల్లికిఁ జిక్క దిక్క మది దక్క సమస్తము నాలుగేండ్లలో
డొల్లఁగఁజేసి యాపయిఁ గడున్ విలువైన తగు నగ్రహారముం
బల్లెలనిస్తు చాల కవి బంధకముంచి ఋణమ్ముఁజేసి తాఁ
జెల్లఁగఁజేయుఁ బల్వగలఁ జేతికి నెమ్మొక యింత యుండమిన్. 28

తే. గీ. తనదుపంక్తిని నన్నసత్రమ్ము జరుగఁ, గామసత్రమ్ము గణికలకడఁ జెలంగ
నయ్యవారునిఁ గొల్చుచు నెయ్యరెంద, అందఱో సోమరులు వొల్తు రెసక మెసఁగ. 29

ఉ. గాయన గాయనీమణు లొకానొక వేళను బాయకుండుటన్
జేయని చేరికై యతని చేతికి నాటవెలందివోలెఁ దా
హాయిగ జంత్రపుం గల యొయారపు మెసంగఁ బొనంగి లొంగె నా
తీయఁదనంబు మెచ్చు విదీయక గాయనుఁ డెట్టిఁడేనియున్. 30

తే. గీ. గాయకుఁడు వచ్చెనేని యక్కలికిఁ దాను, శిష్యభావమ్ము గైకొని చెలిమికలిమి
దానఁగలుగు విశేషముల్ తగినకొలఁది, నార్జనముచేసి కాని యయ్యనఘు విడదు 31

శా. దాతృత్వమ్మున మించియున్ మిగుల విద్యాసక్తి రాణించియున్
మాత్సర్యము దారదూరగతియున్ మాన్యేతరుంగా నవ
ఖ్యాతుంగాఁ దనుఁ జేయు నాథుఁ డది లోఁగాంచంగ లేకెన్ని లీ
లాతాత్పర్య పరీతుఁడై కడపుఁ గాలంబెల్ల హేలాగతిన్. 32

క. ఆకలికి వస్త్రసంబది, లోకుల కొకరీతినైన, లో నతనికిఁ ద
ద్వ్యాకులచిత్తుఁడగుట న్యాహా కలిగించి "యది భార్యయగు" ననిపించెన్. 33

తే. గీ. "వీనితో నవ్వె మొన్న నవ్వానితోడ, నొక్కటేశయ్యఁ గూర్చుండె నూరకుంట
తగవె?" యని యెవ్వరేనియుఁ దనకుఁ జెప్ప, వినఁడు విననేని నమ్మఁడవ్విధము సుంత.

తే. గీ. నాగరాగట్టు మాని యఖండనీతి, నాకరంబగు కులకాంత యట్లు నవ్వె
లంది వేషభాషాదుల నంది పైకి, సంచరించుఁ గులాచార సరణి విడిగి. 34

మ. ధనమందిచ్చను గాదుగాని యల కాంతారత్న మప్డప్డు నా
థునిఁ జూడన్ గవిగాయకుల్ చనుదు నందున్ వచ్చువానిన్ దనం
తన యేవేళనో వచ్చుఁ జేసికొని విత్తంబిచ్చు భర్తన్ జయిం
పనో నా నాగను జిత్తమిచ్చి కడు సంభావించు గూఢస్థితిన్. 35

ఉ. ఆచెలి కేమిపాపమొకొ పోయిగఁ బాడెడి వానికన్ననున్
వాచవిగాఁ గవిత్వ మొక వైఖరి సుంత రచించు వానిపైఁ
బ్రేమ ఘనంబు, తాదృశుని పొందునకై మది నూరుచుండు నా
లోచన సేయుఁ దన్మయత లోలవిలోచన సారెసారెకున్. 37

తే. గీ. రాజు సంతసమందిన గారవమిచ్చుఁ, బద్దమిడుఁ గవి బచ్చు దాపైచు ముష్టి
యొకని మెచ్చునో కాంత యయ్యెమ్మెకాని, కతనుపట్టాభిషేకమ్ము నాచరించు. 38

ఉ. ఈగతి నప్పుడప్పు డెపుడో ప్రియుఁ డెవ్వరి మన్ననసేయుచుండుఁ దా
నాగజయాన వారికై యాత్మగతిత్వము వెల్లడించు నా
బాగదియెల్లఁ జెల్లరిగఁ బై వినువారలు నవ్వుచుండ్రి హా!
భోగము దాని నంచుకొనఁబోలునె? యెంతటి పందకేనియున్. 39

ఉ. పోయినఁ బోవుఁగాక వెలబోటిపయిన్ మరులూని యెన్నఁడే
నీ యది యంతగాఁ దనదు నెగ్గు ఘటింపదు గాని యొక్కటే
"నా" యని యుంచుకొన్న వెలినాయకన్నను హీనుఁ డున్నె? యే
జాయ సహింపనేర్చు నది జారుఁ డొనర్చు నమర్చు సేవముల్. 40

మ. వ్యభిచారంబన వారకామినుల కావంతేని లజ్జాకరం
బభిమానఘ్నము నంచుఁ దోఁచ "నది గోప్యంబేల? గావింతు" ర
న్న! "భృతిన్ దెచ్చియొసంగు నాథుఁ డదియున్నన్ జీవనంబౌను" నం
చు భయానన్, గులకాంతలీతు లెటువచ్చున్? వాండ్రు సెల్లించినన్. 41

చ. సరసతగల్గువాఁడు గడుసంపద వొల్చెడివాఁడు నూతన
స్మరుఁడన నొప్పువాఁడు మదమత్తుఁడు నౌ విటుఁ డబ్బియున్ దరి
ద్రిరతికి నాస చేయునఁట తా వెలయా, లిది స్త్రీలజాతికే
పరిచితి గన్నదోస మొకబాలిసలన్ వెలిఁజేయనేటికిన్. 42

మ. "ధనమేలా? సొగసేల? చక్కనికవిత్వం బెన్నఁడే నేర్చు వా
నిని మెచ్చన్ దగు, మాటలాడఁ దగు వానిన్ బిల్చి, యవ్వానికిన్
జనవీయన్ దగు, వానితోడ విధిగా సఖ్యంబు గూర్పన్ దగున్
వనితాచిత్తహరుండు వాఁ" డనుచు నవ్వాయాక్షి లో నెంచెడిన్. 43

ఉ. ఏగతినైన మేటి సుకవీంద్రునిఁ గొల్చి కవిత్వ మల్లు నా
యాగతిఁ జక్కనేర్చికొను నాస దినమ్ముగ వృద్ధిఁబొంద నా
బోగముచాన పూనిక మెయిఁ బొత్తములెల్లను జూచుచుండు నా
లోఁ గననయ్యె వాశ్మకులలోలవిలోచనలన్ గవిత్వముల్. 44

తే. గీ. రాధికాసాంత్వనమ్మును రచనఁజేసి, పేరుగనుముద్దుపళని తెల్వియును విజయ
నగరభూపాలుఁ డుంచిన నాతిచాటు, పద్యములు గాంచి యాకీర్తి వశయనెంచి. 45

మ. ప్రియునిన్ గాంచి కవిత్వపుం గరిమమున్ వేశ్య నోశ్లాఘించి త
ద్దయుఁ దావిద్దియయందు నెమ్మనము శ్రద్ధాబద్ధమై యుంటఁ జె
ప్పినను "వారిం బిలిపించి నాకు నది చెప్పింపన్ వలె" న్నాఁగ నా
దయితుం డాప్రియురాలి కిట్టులను విద్యావిత్త్వ మొప్పారఁగన్. 46

మ. కవనంబన్నను మాటలా? యదియుఁ జక్కన్ జెప్ప శాస్త్రాదికం
బవలోకింపవలెన్ బురాకృతపుఁ బుణ్యంబున్నపైఁ గాని యా

చని శాస్త్రజ్ఞులకేనిఁ గల్గ దడిచూసక బొందఁగాఁ బోకు మే
వివరింపఁగలవా! యటుల గలుగు వాభ్యవమ్ములెల్లఁ జెలీ. 47

సీ. చదువఁగావలె శబ్దశాస్త్రాదికమ్ములు వీక్షింపఁగావలె విద్యలెల్లఁ
జూడఁగావలె రాజచూడామణులసభల్ పొందఁగావలె మహాభోగములను
దిరుగఁగావలె దేశదేశాలవెంబడిఁ బడవలెఁ బడరానిపాటులెల్ల
వినఁగావలెను బూర్వవిద్వచ్చరిత్రముల్ దర్శింపవలెను ఛందఃపరిశంప

తే. గీ. కవులు కవులన్నమాత్రాన కవులు గారు, ఎంతభారమ్ము గలదో కవీశ్వరులకుఁ
దెలిసికొంటివె? యిదియు విద్దెలను నెల్ల, ఫలము దీనికి యత్నించు టలంతి యగునె.

క. అన నదియిట్లను "నంతటి, ఘనమగు కష్టమ్ము దానఁ గలదేనియు నె
క్కొని యిపుడు కవిత సెప్పెడి, జనులకు మీచెప్పినట్టి శక్తులు కలవే? 49

తే. గీ. దేవభాషాకవిత్వవిధికి విశేష, శాస్త్రవిజ్ఞాన మది యవసరముగాని
దేశభాషాకవిత్వవిధికి నిదేల? మెఱుఁగ నని చెప్పుటో? నాకు నిదియునెల్ల. 50

చ. ఎనుపటి నాటకమ్ములు ప్ర మున్నటి మేటిప్రబంధముల్ తెనుం
గొనరుచు నేఁటి కైసరుల కున్నవె? శాస్త్రపరిశ్రమమ్ముల
య్యనఘుల సత్ప్రబంధముల నందఱు మెచ్చుటలేదె? ధారయుం
డినయెడఁ జెప్పనొప్పుఁ గడిందిగఁ గల్గుట లెన్నరేనియున్. 51

ఉ. నాపుడు నాతఁ డిట్టులను నాతిరో! నన్నయభట్టుఁ డాది వి
ద్యావిదులెల్ల నాంధ్రమున యందుఁ గవిత్వము చెప్పి రౌఁగదా!
యీ విదితాత్మలొక్క తెలుఁగా? తమ రభ్యసనం బొనర్చు, టా
దేవవచఃకలాపములు తెల్లము సేయవె? వారి పాండితిన్. 52

గీ. తెలుఁగు తెలుఁగని యుద్దాన దిగులె కాని, సంస్కృతమ్మనకన్నఁ గష్టమ్ము హెచ్చు
ఒక్కదానఁ బరిశ్రమమున్నఁ, జాలు దాని, కిద్దానికో! రెంటఁ దగులవలయు.

ఉ. ఇప్పటి కైతగాం డ్రహహా! యింగిలిపీ సాకయింత నేర్చి పై
జెప్పెద రాంధ్రపుంగయిత, సీ! యవి పండితు లాదరింతురే?
తప్పులతప్ప లక్కృతులు తంపుకువెట్టుటకేనిఁ బూర్వమం
దొప్పిరె? వీరిఁ జూచి యొకొ గ్రొత్తకయూరక నీమఁ జనించె వేఁదుఖుల్. 54

ఉ. తప్పని యెవ్వరేని విదితం బొనరించిన నొప్పుకొంటయే
తప్ప నదెందుకో యెఱుఁగు దార్ఢ్యము లేకొక ధార యూఁతగాఁ
జెప్పఁగ నొప్పునే? కవిత, చెప్పినచో నది మానిపెట్టుచే
యొప్పునుగాని పై విడుచు టొప్పునె? లజ్జ గఁట్టివారికిన్. 55

చ. మునుపు మహాకవీంద్రులు సముజ్జ్వలభక్తి నొసర్చు కబ్బముల్
వినుతికి నెక్కఁగాని యపవేదుల కూఁతలు తాటియాకులం
దున నశియించె నోటఁబడు తుంబురులేనియు నిప్పు డచ్చున
చ్చినకతనన్ జగాన విలసిల్లెడి మేటికృతుల్ నశించెడిన్. 56

ఉ. ధార వృథారసమ్మునకు ధారయిడన్ మన సెట్టులొప్పు నో
వీరికి, నెక్కడేనియు వివేకులు గల్గిన వారిఁ గొల్చి త
త్సారము గుర్తెఱింగి తగు శాస్త్రము నేనియు నభ్యసించి యా
పై రచియింపరాదొకో! ప్రబంధము, లేటికి వెఱ్ఱి యల్లికల్? 57

తే. గీ. కాలమహిమమ్ముగాని యేకాలమందు, వచనమురచించువారు కవనమునందుఁ
బేరుగాంచిరి, యెంతటి పేదతనము, వచ్చెఁ గవితాలతాంగి కివ్వారికతన. 58

క. అపశబ్దమ్ములతో వచనపుఁగవితలు మొదలుపెట్టి నారాయణా! మూ
ర్ఖపుమనుజు లక్కటా! కవితపదమ్ములు విఱుగఁగొట్టెదరు నిర్దయులై
గీ. సంస్కృతాంధ్రమ్ములందు వచనకవనము, మున్ను రచియించువారలు నున్నవార
లర్హమగు పాండితియును బహ్యకవనమ్ము గలిగి విద్యావిదుల మెప్పుగాంచువారు. 60

తే. గీ. పా లనుభవించువారు యవాగువొక్క, యపుడు ద్రావిన రిక్తులంచనరు వారి
సరికదా? వారి కదియు యశము ఘటించు, లేమి నది దరిద్రువారి కాలీల యెట్లు?

చ. ఇపు డిఁక నొక్క కర్మ మది యేమన? నేర్చినయంతలోనఁ గ
బ్బపుఁబను లాచరింప నది పండితులొ గవులొప్పఁ జూచి "యీ
కవితము చెప్ప నేల!" యని గాథముగాఁ దల వాయఁ గొట్టి దా
నిపయి విమర్శనం బొకఁడు నింపున రంతరు నుమ్మదంబుగన్. 52

తే. గీ. కుడిచికూర్చుండి యొక్కచో నడఁగియుండ, లేక నీకేల యీవెఱ్ఱి లేమ! యంత
కలసె నేనియు గానమందలి పరిశ్రమ, మమ్ము హెచ్చించి యటఁ బేరుఁగొమ్మ! కొమ్మ.

చ. అన నది యిట్లు పల్కు "నిజమాడితి రైనను గానవిద్యలోఁ
బని యది యెంతచేసినను బాడెడి క్రియ తక్క నర్థమున్

గనెడి తెఱం గొకింతయును గల్గదు దాని విధమ్ము లేనిచో
జననము వ్యర్థమయ్యెడి బొసంగెడి విద్యయె విద్య యెమ్మెయిన్. 64

తే. గీ. అన్ని విద్యలఁ గలుగు సారాంశములును, గవితలో నలరారెడిఁ గానవచ్చుఁ
గాక రాదండ్రుఁ గాక యక్కవుల యత్న, మును బొనర్చెదఁ బ్రాప్తమెట్లను వుపదునో

క. పదకవిత మొదల నేర్చితి, నది నామది కంతకష్ట మనిపింపద యే
రాదవింపలేరు వచనము, గదియింపఁగ నెంతుఁ బద్యకవన మ్మింకన్. 66

క. "ముదివిటులు విధవలంజలు, పదకవిత" లటంచుఁ దిట్టె బహుళాంధ్రకవి
ఖ్యాతయుఁడు శ్రీనాథుండని, చదివితి నాపైఁ గోర్కె చదికిలఁబడియెన్.

తే. గీ. కడుపు చెక్కలుగా నవ్వఁగలుగు నకట!, వేణుగోపాలశతకమ్ము వింటిరికద ?
"ద్విపద కావ్యమ్ము ముదిలంజె దిడ్డిగంత" యనుచుఁ బడఁదిట్టె నతని నేయమ్మ గనెనో.

ఉ. కావున మీర లొక్క కవికంజభవున్ బిలిపించి యాయనన్
జీవనవేతనాదుల వశీకృతుఁగా నొనరించి నన్ను వి
ద్యావతిగా నొనర్చుటది తప్పదు మాకులమందు ముందు వి
ద్యావతు లాంధ్రపుం గవిత ల్లు యశస్విను లుంటెఱుంగరే. 69

చ. అన మనమందు దానిదగు వాక్యకు సంతసమంది "మంచిదే"
యని కడు బుజ్జగించి తగుఁబట్టి కవీంద్రుని రాఁక గోరుచున్
దినములు పుచ్చుచుండ సుదతీమణి యొక్కెడఁ గోరె నాతనిన్
దనపురిఁ దత్సమేతముగఁ దాఁ జనఁగా నతఁడొప్పె నందుకున్. 70

వ. పదపడి యాపాణిగృహీతతో సపరివారమ్ముగ భాగధేయపురమ్ము చని యయ్యెడ నొ
క్క చక్కని బాముగుమాడుగుక వసియించి నిరంతర సుఖమ్ముల నోలలాడుచు సం
గీతాది వినోదమ్ములఁ దేలు నవసరమ్మున. 71

చ. కన్నడసీమనుండి యొక గర్భదరిద్రుఁడు సుంతకైత దాఁ
బన్నఁగ నేర్చువాఁడు నొకపాటిగ గాన మెఱుంగువాఁడు రూ
పోన్నతి లేనివాఁడు వయసొప్పెడి వాఁ డొక బ్రాహ్మణుండు వ
చ్చె న్నిజశక్తిఁ జూపి సిరిఁ జెంద నుదారునిఁ జూచు వేడుకన్. 76

మ. పదపద్యమ్ములు కొన్ని చెప్పి తనదౌప్రావీణ్యముం జూప "నే
మిది! నీవున్ గవనమ్ము చెప్పఁగలవా? యెందెందుఁ బాండిత్యము

న్నది?” యంచుఁ జరిత్రపాండితీగరిమ నాయాయావిశేషమ్ములన్
గదలింపన్ వెఱఁగంది యక్కవి రిక్తత్వమ్ము సూచించుచున్. 73

ఉ. స్కూలున నింగిలీషు నొక కొంత పఠించితిఁ దెల్గు దానితో
లీలగ నభ్యసించితిని లేమి మెయిన్ బయిరెండు సాగమిన్
జాల విచారమంది వెస ఛంద మొకించుక మాచి గానపుం
జాలది పూర్వమే కలిగి సాయ మొనర్పఁగ తల్ రచించితిన్. 74

చ. హరికథ లల్లుచున్ గృహము నందలి రిక్తత వాపికొందు నేఁ
దిరిగెద దేశముల్, తగు సుధీమణి శిక్ష యొకింత లేమి సు
స్థిరగతిగాఁ గవిత్వ మది చెప్పఁగ జాలఁ గటాక్షమూఁచి మ
త్పరిచితమైన యట్టికతఁ బాడఁగ నాజ్ఞ యొసంగ వేఁడెదన్. 75

చ. అన జలజాక్షిఁ గాంచి “చెలియా! కనఁగొంటివె యాతనిన్? కుటుం
బనియతికై ధనాఢ్యులను వంచనసేయఁ గవిత్వమందుఁ గై
కొని వెటిమొత్తి పద్దెములుకొన్ని రచింపఁగఁ జొచ్చె నేను జె
ప్పినయదినొల్ల సత్య మనిపించుట కీతని రాఁక యుగ్మలీ! 76

తే. గీ. ఎందులోఁ జేరకుండెడి హీనులెల్లఁ, గవులలోపల నిమ్యోడఁ గలియుచుండ్రి
ఎల్ల వర్ణమ్ములును గూడి యిచ్చుకంత, యంతరము లేక తురకలయందుఁ గలియు.

ఆ. వె. ఇంగిలీషు చదివి యీకవిత్వము సెప్ప, నేల? దానఁ జెప్ప నేల? రాదు
ఉభయభ్రష్టు లిట్టులొనరింతు రీనాఁటఁ, గవుల కింక నేటి గౌరవంబు? 77

చ. అన సదయాంతరంగయయి యచ్చెలి పల్కు విశేషపాండితిన్
గను కవిచంద్రులిక్కరణిగాఁ జనుదెంతురె? యెల్లచోట్ల కి
య్యనఘుని వాక్యమాధురి సహస్రము సేయఁగఁ జాలు మీరు వ
చ్చిన కవి కాకపోయినను జెప్పఁగ నేర్చుఁ గవిత్వ మొప్పఁగన్. 78

చ. చదివెడి శైలి గానపుఁబసం దలరారుటఁ జేసి చక్కఁగా
మదికి ముదంబొసంగఁదగు మంజులమైన పదమ్ములుంటఁ జేఁ
బొడలు రసంబు, నేరుపును బొల్చెడిఁ దప్పులకేమి? రక్తిసం
పద నడఁగింప నేర్చునె? చమత్కృతిమత్కృతియందు దోసముల్. 79

తే. గీ. దోసముల్ గల్గుఁగాక నిర్దోషమయ్యెగుఁ, గాక రసహీనకృతికన్న ఘనరసాస్ప
దంబగుకవిత్వ మెంతు ముదంబొసంగు, నంకయుతుఁడయ్యు జాబిల్లి హాయినిచ్చు.

శా. ఆమాటల్ విని యయ్యుదారుఁడును దా నంగీకృతిం బూని న
ర్మామాత్యాదులలోనఁ జేర్చికొని యాయావేళఁ బాడించు చే
మేమో యశ్లీల లల్లఁజేయుచును నాయేణాక్షియుం దాను ని
త్యామోదమ్మునఁ గాలముం గడపుచున్నంతన్ దుదిన్ వానికిన్. 82

చ. ఎఱు సోకయింత లేక చరియించుటచే నల కాంతపై మనం
బరిగె యదెంత దిప్పినను నట్టిటు తాఁ జలియింపదయ్యె న
త్తరుణికి నంతకున్ మునుపెఁ దన్మయమయ్యె మనోవికార, మా
యిరువుర లోపమేమి? యట నీతనిదే యపరాధ మెమ్మెయిన్. 83

శా. దానిన్ భార్యగ నుంచుకొన్న యతఁ డంతస్థాపితన్ జేయు క
వ్వానిన్ వీనిని గోప్యమం చెఱుఁగ కవ్వామాక్షి కేళీగృహం
బేనిన్ జేర్చునె? యిట్టులైన నదిగాదే? సత్సతీరత్నమున్
మానం బూడ్వదె? నిత్యసంగ మది యున్మాదంబు గల్పింపదే? 84

ఉ. "స్త్రీలకు గోప్యతాగరిమ చెప్పెడివారలు వెఱ్ఱు" లంచు మూ
ర్ఖాళి వచింతు రిప్పుడిటు లంగనలన్ సభ కెక్కనిచ్చి యా
మూలమునన్ జెడన్ మొగము మూసుక మిన్నక లోనఁ గుందు జ్ఞా
నాలసు లెందఱో యిల స్వయంరచితాగసు లుండి రక్కటా. 85

క. మును పూర్వులైతె యనుభవ, మునఁ జేసిరో? కట్టుఁబాటు మూర్ఖులు దానిన్
గననేరక యిహీహీ! యనఁ, జనునే? తమకంతకన్న శక్తులు కలవే? 86

మ. కలుదారివశ జన దంచుఁ జెప్పుటకునై కల్గిచ్చు నాచెట్టు నా
కలుగూడన్ గలుషమ్ము లంచుఁ దమవాక్కుల్ శాస్త్రముల్గా జగం
బులకున్ బోధ యొనర్చినట్టి సుమహాత్ముల్ కద్దు కైలాసమా
ఖిలులన్ బోలఁగఁ జాలరో? వశ మొకో ఖండింప నక్కట్టులన్. 87

తే. గీ. తమరు విధిలేక చేసెడి తప్పులన్ని, కడుపున కటం చెఱుంగరే ఘనులు, వాని
నొప్పులని చెప్పనొప్పుట యొక్కతప్పు, పూర్వులను దూఱు టిదియుఁ దప్పపయితప్పు.

తే. గీ. స్త్రీకి స్వాతంత్ర్యముండుట చెల్లదంచుఁ, జెప్పుమను వంత వెఱ్ఱియే? చెడికొలమ్మ
నెల్ల గఁగను గల్పదే? యెఱుఁగనేర, కూరక యశాస్త్రకర్తల మీఁ ఱసగునె? 89

ఉ. బోగము దాని కింత తలపోయఁగ నేటికిఁ? గుక్క గోవునుం
గాఁగ నొనర్ప శక్యమె? యగాధము లేగతి నంచెనేనియున్

స్త్రీగతు, లందులోఁ గఱకు చేయనివాఁడు ధవుండు గల్గఁ దా
యోగిని వంటిదైనఁ గను నొక్కఁ క్షణమ్మున భోగినీగతిన్. 90

ఉ. ఆగతి నిర్వరుణ్ మరుని కగ్గలమై మనమంద మ్రగ్గుచున్
సాగమిఁ బొక్కి "యించుకయు సందగునే?" యని దేవు వేఁడుచున్
రాగమె రోగమై తగఁ గరమ్ము నలందుచుచుండి రంతలో
సాగజమాన సాహసము నందె కృతార్థునిఁ జేసె నాతనిన్ 91

క. సామాన్యయయ్యుఁ బరకీయామాన్యతఁ గాంచి వాని నహమో నిశయో
యేమూలనో చరితార్థుఁ, గా మన్ననసేయు నతని కనుఁబ్రామి యొగిన్. 92

ఉ. నాయకు ప్రక్కలో నిమిడి నాతి యొటుల్ కనిపెట్టునో యతం
డాయతమైన నిద్రగను నయ్యెడ మెల్లన లేచి "రాదుగా?
ప్రేయసి" యంచు లో నొగులు ప్రేముడి కాని యొయ్యనమ్ము చేరు నా
మాయలమారి, యయ్యతివ మానస మేమిట ధాత చేసెనో? 93

ఉ. రూపవిహీనుఁ డర్భటుఁడు రూపసి, చీఁకటి వెల్గు, స్థండిలం
బే పఱ, పూరకు డుటయె యింపగు పల్కులు, ధూళి గంద, మే
చాపయు నేని దుష్పతిగఁ జాన కృతార్థతఁ జెందు నేవముల్
దోఁప వొకించుకేనియును దోష్యలికిన్ బ్రియుఁ డబ్బుపట్టునన్. 94

మ. తనకై భార్యఁ బరిత్యజించెనఁట మాతన్ విడి యవ్యాసమై
నను గాదంచును రోసెనంట యొకఁడై జ్ఞాత్యాదిబంధువ్రజం
బునకున్ దూరగుఁడై వెలింబడిన చొప్పున్ గాంచె నంటట్టివా
నిని దా నిట్టులొనర్ప న్యాయమగునే? నీచాత్మ గాకుండనన్. 95

ఉ. ఆతనియందుఁ బ్రేమ మొదలంత నశించియొ? కాదు; లేక ద్రి
వ్యాతిగమైన చిత్తమున నాశ జనించియొ? కాదు; రూపసం
ప్రీతియొ? కాదు; కొండొక కవిత్వ మదింతకుఁ దార్చనొక్కొ? దు
ర్జాతికిఁ గల్గు చంద మనరాదె? వికల్పము లిన్ని యేటికిన్. 96

మ. మగనిన్ రూపమునన్ ధనమ్మునను సమ్మానాతిరేకమ్మునన్
దగు విద్యత్తను దక్కఁ భంగులను మందప్రజ్ఞఁ గాఁ జేయు మేల్
సుగుణుల్ లేకయె యొక్కరీతి మెయి నించున్ మించు గామండ మే
టిగుటిన్ గొల్చునె? సాధ్వి, మానవతు లీశీవుల్ ప్రశంసింతురే? 97

ఉ. "ఓడఁదగు వీఁడు గాఁడనికి వేఁడొకఁడా" నను నట్టి బుద్ధిఁ దూఁ
గాడెడి యుండకత్తెఁ గొని యంతటఁ బోవక పంజరంబునన్
గ్రిద్దరఁ గాకి నుంచుగతి గేహమునం దిడ గేహినీగతుల్
పాడుకొలమ్ముకొమ్మలకుఁ బట్టునె? పైపయి నవ్వియున్న వే? 98

మ. తనకున్ బ్రొద్దుట లేచుటాదిగ నిశీథంబైన యందాఁక న
మ్మను చిన్నమ్మలఁ బెద్దయమ్మలను బై మాతృష్వసృస్తోమమున్
దనతోఁబుట్టువులన్ మరల్ గొలిపి విత్తమ్మిచ్చి భోగించు దు
ర్జనులన్ బుట్టినదాది చూచు చెలికిన్ సాధ్వీత్వ మెట్లబ్బునో? 99

ఉ. ఉంచికొనంగ నేల? వెల యూడిగపుం జెలులన్ జనుల్ నయో
దంచితమైన వర్తనకుఁ దార్పఁగ నేల? పయిన్ దదన్యథా
భ్యంచనలైన వారలకు నప్పఁగ నేల? కటా! భుజంగులన్
వంచనఁ జేసె ధాత్ర యొకపాటివివేకము గల్గఁజేయమిన్. 100

ఉ. ఆచెలి వానిఁ గూడి యిటు లాఁడిపోకలు వోవుచున్ బ్రియా
గోచరమైన ఫక్కి నటు కొన్నిదినమ్ములు పుచ్చె నంత నా
యీ చతురత్వమెల్లఁ దరి నెయ్యెడలన్ వసియించునెయ్యురే
చూచి క్రమమ్ముగా "నిజము సు" మ్మది యంచుఁ దలంచి యొండొరుల్. 101

చ. కలసి యొకానొకప్డు "ఇది నా దది యౌ" నని చగ్గఁ జేసి "యీ
తులువ కిదేమి మూఁడెనొకొ? తోఁచదు శుద్ధదరిద్రుఁ డిక్కకల్
తెలిసినఁ గోపదారి వెతదీయునె? చంపుట కాతఁ డక్కటా!
కలిగెనొకో? దురాత్మునకుఁ గాలము డగ్గఱె యిట్టి దుర్మతుల్. 102

ఉ. విప్రులలో జనించియును వీరుఁ డితండు దుపాయలున్ గటా
ద్లప్రతిమానముల్ గృహమునం దెపుడున్ గనుమా యసీయుఁ దా
రిప్రదమంచు నెంచక ప్రారిన్ బోరి వేఁటకు నేగి కాన జం
తుప్రకరమ్ముఁ జంపుమన దుండగుఁ డిప్పుడవున్ సహించునే! 103

చ. అనవుడు వేశ్యకం డను "నవా! యతఁ డేమి కొనర్చు నట్టి చ
క్కనివిటుఁ దబ్బి సర్వవిధకామములన్ దన కున్న యప్పు డే
మని యిది గోరఁగావలయు నా యథమున్? వరియించినప్డు నా
దని వెనఁద్రోయువారు గలరా? యిది యూతని దోసమెట్లగున్? 104

తే. గీ. అక్కటలికి భాగ్యరేఖ దానట్టిదగుట, వెలికిరాకుండెఁ గాని యీవెఱలితనపుఁ
బోఁడ యిటువంటి యతిథులఁ గూడ దింతఁ గొంద ఱందఱి నిదిమన కేటికోర్త !

చ. ఇది బయలెక్కెఁ బే నిజమగునేని యాతనిఁ జంపనేల? య
ప్పుడిది వధింపు టొప్పగును, మూర్ఖుఁడు గానియెడన్ వివేకసం
పదకలిమిన్ జెలిన్ గృహము పాయఁగఁ జేయుటె మేటితెల్వి, యొ
క్కఁ డినకమానునే? తనదు గ్రాసము లేనుఖ మిచ్చి పెంచినన్. 106

చ. అనుకొన రాదుగాని మన మీతని దౌర్త్యముఁ దిప్పనుండి, యే
మని వరియించె నంతకె సహాసిఁయు చూచినయివ్వెలంది! నే
మని సతి వీడి యీతులువ కబ్బురపుం జనవిచ్చె! వీని ని
వ్వనిత యదెట్లు చేసినను వహ్వారె! మెచ్చఁగవచ్చు నెమ్మెయిన్. 107

సీ. తను దత్తుఁ గాఁ గయికొనినతల్లి "హాలోహాలో" యటంచును దుఃఖమొందుచుండ
తనకుఁ గన్నియ నిచ్చు ననఘుతో నత్తమామలు లోన మలమల మఱుఁగుచుండ
తనుఁ గట్టికొన్న యాయత్తమరాలు భార్య సంతతధారావృష్టి నేత్రములఁ గురియ
తనయుపక్ష్యపు టాసఁ దలకించుగా వేల్పు పితరులెల్ల నిరాశఁ బెట్టుదిట్ట

తే. గీ. నెందుకీ ముదితోత్తుతో నిటకునటుకు, గాలిఁ దిరుగాడునాకటుఁ గాక సారెఁ
బయనములోన నుప్పుడు దనవైనవాక్కు గుఱుతెఱుఁగనివీనిఁ జేరఁగవలయు ?

ఉ. మానవులెన్ని? పూవుఁబనుమాళ్లు గుడం దగు తోఁటలెన్ని? పై
నీడుపచింపరాఁ దగని వెన్నిసిరుల్? తన కేమివచ్చెన
వ్వీడు విడన్? విడెన్ సరియె పెక్కటి సూర్యపురమ్ముఁ జేరుటన్
బూడిద! యేటికిప్పురినిఁ బోవలె వర్తన వద్దె కొంపలన్. 109

శా. ఆప్పాల్ సేయుటకప్ప వే తెలుపఁగఁ డీపూర్వ్యతయం దెల్లుఁడన్
బప్పా గూడఁగ మిగ్రింగుమండి రిపుడీ ప్పాపాత్ము రా ల్ట్రులేక
దప్పుంగాక యదృష్టమే యిదియు నీతం డిట్టలోనైనఁ దా
విప్పా న్నేత్రము, లున్నమట్టుఁ గయికన్ వీక్షించి రక్షించెడిన్. 110

చ. అన వతియోర్కు డిట్టులను "నాతని కెవ్వ రెఱుఁగఁ జెప్ప వా
ర్పివఁ డెవరెన్ని చెప్పినను వీడిఁడి, యంతటఁ బోక చెప్ప వా
నినె వెలిఁజేయు నయ్యతివ నేరుప దెట్టిదొ? యింత పెంకె వా
నినిఁ దన దానుఁ జేసికొని నిక్కెడి నీగ్గెడి శిష్యఁ గడిన్. 111

ఉ. ఎవ్వరినేని లెక్కయిడ దెంతటి వానికి నేని మ్రొక్క దీ
క్షావ్రతశాలివై మనసుకోరిక దీఱఁగ నందు నెంతు నేఁ
డివ్వగఁ జేయఁబోకు దగినదే యిది యైన మ రేమి లాభమో?
నవ్వెదఁ గుంభజుం గిది యథార్థ మటంచుఁ దలంపఁ డింతయున్. 112

చ. అన మతి యొక్కఁ డిట్టులను "నా చెలికోలికిఁ బోవ నేల? యా
యనవుచు దానికిన్ గలసె నాకిరి యుఁ, దప్పు లొనర్చెఁ గాక యా
తని కవి యొప్పులేయగు వృథా మనకేటికిఁ గంతుశోష! యే
మని "తగువార" మంచు నిది యాతనితోఁ గదియింప నేర్తుటో!. 118

క. అదివేశ్య, యితఁడు విటుఁడు, డ్యాది తప్పెట్టులగు? భార్యలైనవనితలే
వదలంగ నేరరీదు, ర్మదపుం జైనముల, నోరులమా! కేమిటికిన్. 114

క. మన మేల నిమిత్తశ్యాము, గనవలయున్ దీఁ బాపగతి దాఁగదు పైఁ
జనుఁ దనయంతన యది యా, య్యానుపునఁ దోడ్పడఁగ రాదె? యంచవలసిన్.

క. "ఏకట్టున నిప్పాడిన, నాకట్టె కాలు" నన్న మనవసరం బీ
పోకలు తగు యోగ్యులకున్, వాకొవ్వఁగ రాని, వింత వంతేమిటికిన్.

క. అని మిన్న కుండి రంతటఁ, జనియెన్ మతి కొన్ని నాళ్ళు, చయ్యన నక్కా
మినికి వినాశనకాల, మ్మను మాఁడెన్ తెలిచో సుబుద్ధి వొడముదే?

వ. ఇట్లు దినదినమ్మును గోరిక లీరికలెత్త నత్తలోదరి చిత్తమ్మున నుత్తలపాటు దక్క యుక్కుకవి యుక్కున కొక్కుడు మక్కువఁ దక్కుచు సొక్కుచు నున్నంత నొక్క నాఁటి రేయి యథాపూర్వమ్ముగ గానాదినోదమ్ములఁ గాలహరణం బొనరించి నిశీథమ్ము గుటయును. 118

చ. తన దయితుండుఁ దాను మఱిఁ దక్కిన నెచ్చెలుఁ గొత్తభర్తయున్
బెనుగది సందునం దిమిడి వేఱుగ శయ్యలఁ బవ్వళించి యాం
డిన యపు డెప్పుకానిపయి డెందము వాలిను సాహసించి "యీ
జను లెవరేఁ గందు" రని చాన మదిన్ దలపోయు చొప్పుగన్. 119

మ. అందెల్ చప్పుడు సేయకుండుగతి నొయ్యారమ్ముగా లేచి దీ
ప్తిం దెల్పొంది వెలిఁగిపమూర్ఛ గుఱిచేఁ జేరి మూస్పదుం జూచి "వ
చ్చెం దన్వంగి" యటంచు మేల్కనిన యా చోరపిరీయున్ జేరి యా
నందింపన్ దొడఁగెన్ దదీయమగు డెందం బెంత పాపాత్మమో 120

ఉ. ఆలలి యొల్లఁ దాఁ గని యుదారుని స్వాలకుఁ డెంతయేనియున్
బాలకుఁ డయ్యె లోనఁ "దన బావకు నప్పకు దూర మౌటకున్
మూల మిదే" యటంచు దలపోసి "యి దేఁటి నైఁ బోయినన్
మేలగు నప్ప" కంచు మతి మీఱిన తోషము నోపమున్ దగన్. 121

ఉ. అల్లన లేచి దీపము కృపామ్మన వెల్గఁగఁ జేయునంత నా
వాల్లకపాణి మున్నె తనదౌ శయనీయముఁ జేరి "యింక నే
కల్ల వచించినన్ వలదుఁగు గాదిది నీనికి స్పష్టమాయె నీఁ
డల్లరిసేయుఁ" నంచు మది నల్లలనాడి దిటమ్ము గాంచియున్. 122

వ. ఉపాయమ్మునఁ బిల్లవానిఁ బిలిచి మంతన మ్మగు సెడదం దీసికొనిపోయి వెలవెలం
బోవుచు దీనమ్మగు చందమ్మున మెల్లన నిట్లను. 123

ఉ. తమ్ముఁడ! నన్ను నప్పగ నెదం దలపోయుము నేను నట్టి చం
దమ్మున నిన్నుఁ జూతు నొక తప్పొనరించితి నెట్లు గర్వలోఁ
బమ్మిన పేర్మిఁ బెట్టికొని బావ యశమ్మిఁక రక్షచేసెదో
తమ్ముడలెన్ స్వబుద్ధికృతకార్యము గా దిది మోస మయ్యెఁజూ!. 124

ఉ. ఈవిధి దాఁప నేమిగల? దే నొక నిద్దుర వోయి లేచి మీ
బావయటంచుఁ దగ్గఱిలిఁ బాపి యతం డెటు లూహ చేసెనో
భావజు మర్మకర్మముల పాలొనరింపఁగఁ జొచ్చె నింతకున్
జీవము నీదు హస్తమున జిక్కెఁ గృతాగసురాల నెమ్మెయిన్. 125

ఉ. పాపపు నిద్రమత్తు పొరఁబాటొనరించెను గాక లేనిచో
"రూపసి" యంచు వానిపయి రోషము జరించి స్వయంవరమ్ము గా
నాపగిదిన్ బయిన్ బడితినా? యిపు డేచున నేమి లాభమౌ?
దీపము కొంప దీసె. దన తేజము నంతకె పాయునేట్రికిన్. 126

మ. అది గాకన్ని విధాలఁ జెప్పినను నీ యామూఁక దానెందు కీ
గదిలోఁ జేర్చవలెన్? వినందు కద! యాకర్మమ్ము నేఁడబ్బె నాఁ
డుది యంచున్ మగవాఁ డటంచు నొకకట్టుంబాటు లేమన్న ని
గ్గది దక్కుంగలదే? యిఁ కేమనుచు నేఁ బ్రాణమ్ముతో నుందునున్. 127

చ. అరమరలేమి సిగ్గుఁడి యంతయుఁ దెల్పెద నంతలోననే
నరసితిఁ గొన్ని సంగతుల "నాయన కా" రని, యప్పుడేని దు

శ్చరితుఁడు పోవనిమ్మనిన సమ్మతి చెందఁగ వచ్చునా? "యిదే
దొరకెను సం" దటన్న గతి దుండగుఁ డయ్యె నిఁకేమి సేయుదున్? 128

చ. ఎవరిని బట్టినన్ విడువ రేను వచించితి నేనిఁ గోపముం
దవులు నొకప్డు చూచితివె? "ధర్మమె? భార్యను వీడు" టంచు నే
మివిలి వచించుచున్ గనిన మిక్కుటపున్ మరియాద, వేఱ చె
ప్పవలయునే? యెఱుంగనివి భావగుణమ్ములు నీకు నున్నవే? 129

ఉ. ఎన్ని విధాలఁ జెప్పినను నించుకయున్ విన రేమిసేతు? నా
మె న్ననుజామకన్నఁ గడుమేటిగఁ జూడకయున్న దుర్యశో
భ్యున్నతి మిమ్ముఁ బొందు టటులుండఁగ నెల్లరు నంతకన్నను
న్న న్ననువార లన్న "నిను నాలుక గోసెద" నంచుఁ బైఁ బడున్. 130

ఉ. దగ్గఱవాఁడు నీ పలుఁగుదాగుడుఁబోతు లదేమి చెప్పిరో?
యగ్గిఁ దోసమబ్బినను నబ్బెనుఁగాక వచింపఁ జెల్లునే?
మ్రగ్గి గృహమ్ములో నిముడుమానవతీతిలకంబుపట్ల నే
యెగ్గును, నెంతయుం దగదె? హీనులఁ గొంపలు గూల్చు కూళలున్. 131

చ. నిజమగు దోసముల్ గనియు నిండగృహస్థులు వృద్ధకాము లా
ర్యజనులు మాడకున్న యటు లక్కడనే మఱతుర్ దురాత్ములా!
ప్రజలకు గీడు సేయుటయు వర్తనమాట నసత్యమేని దా
ని జగతి కెక్కఁజేయుదురు నీచులఁ జేర్చికొనంగఁ జెల్లునే? 132

ఉ. పుట్టెఁడు ప్రేమతోఁ బతి! భోగున నాయమ యేద్వ దారమున్
గట్టిన యామెకన్న ననుఁ గాదనరాదె? యెటుల్ వచించినన్
బట్టినపట్టు వీడ రని బావ నెఱుంగుదు గాదె? యింతకున్
గట్టిఁడివైన మామె నటు గాటియువెట్టెసి నేమి సేయుదున్. 133

ఉ. ఆయమ మేటియై గృహమునందు సమస్తము చక్కఁబెట్టు నే
పోయిఁగ నాపెచాటున విహారపు భార్యగ నుండి యిర్వగన్
బాయక కొల్వఁగాఁ దలఁతు బానిసతొత్తులు భార్య లౌదురే!
"వేయికి నుండునే" యనుచు వీరపతివ్రత దాన నే మగున్. 134

చ. పతిరత యయుండె నేనియును నారగభూమణి, దాని కెట్టులో
ప్రతిన చెనున్ గుటుంబినికి రా వటు దుష్కృతు "లేమి" యంటివా!

పతి గల యింటి కెక్కరణి సంఘము చేరదు చేరనేని యు
న్నతగుణు లుందు రం దవగుణమ్ముల నొప్పులు మొప్పొనర్పరే! 185

చ. తనుఁ బతియన్న భ్రాంతిమెయి దగ్గఱఁ జేరిన దుర్జనుండు గా
కునికిఁ బయిన్ బడన్ గలఁడె? యోగ్యుఁడు కొండొకనాతి యెట్టిదై
నను దనతల్లిగాఁ గనఁడె? న్యాయము దుర్మతి కేలతోఁచు? నె
వ్వని ననవేల? నాదు తలవ్రాఁతకు దుఃఖము నందఁగావలెన్. 186

చ. అని తనదైన తెల్వి యది యంతయుఁ జుట్టిపడన్ బతివ్రతాం
గనయును బోలె నీతులను గల్పనసేయుచు నప్పగారిపై
ననుమతి చూపు టాదిగల యా కథ యంతయుఁ జూచి వాని నె
మ్మనము గరంగి నీగతి సమంజసమై కృప దాని కిట్లనున్. 187

ఆ. వె. ఇంత చెప్పనేల? యే నెటి కాయన, తోడఁ జెప్పవాఁడ? దుడుకు చెంద
వలదు, తెల్లవాఱ వచ్చె నిద్రింత ము, పోద మదిగో చుక్క పొడిచె ననుచు. 188

తే. గీ. చేతిలోఁ జేయి వేయించి చెలియుఁ గొంత, యంతరంగమ్ము విశ్వాసమందఁబోయి
యల్లఁ గనుమూసి నిద్రించునదియు పోలె, నభినయించుచునుండె నయ్యవసరమున. 189

ఉ. వాఁడును "దీన వేమగునొ? వామవిలోచన" కంచు లోన న
వ్వాడుచు "దాఁటుకోఁ గలిగి నంతటిదే చెలి" యంచు మెచ్చుచున్
"గూడిక కంతరాయ మొనఁగూడునొకో" యని చింత నొందుచున్
వేడుక దక్క "యెప్పు డిఁక వేఁగునొకో!" యని యెంచుచుండఁగన్. 140

క. కాకమ్ము లఱచె మన్నె, "కోకో" యని కోళ్ళు గూసెఁ గోకమ్ములు సు
శ్రీకలిమి విఱ్ఱవీఁగె ది, వాకరుఁ డుదయించెఁ దెల్వి వఱలె జగమ్ముల్. 141

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వర ప్రణీతం

బైన పాణిగృహీత యందుఁ

బంచమాశ్వాసము.

పాణిగృహీత.

షష్ఠాశ్వాసము.

అకపటహృదయాంతర్ని
త్యకలితనాదస్వరూప దాతృకృతశ్రీ
ప్రకటితయశస్క బాహా,
నికలాజాలాభిరామ సీతారామా.

తే. గీ. అవధరింపు మనంతరం బయ్యుదారుఁ, డించుకేని యెఱుంగమి నెప్పటట్ల
నత్తలోదరితో మాటలాడఁడు గాని, యబల యొక్కింత మది సందియమునఁ బలుకు. 2

మ. తనమర్మం బది గుట్టెఱుంగు ననుచున్ దన్వంగి యబ్బాలునిన్
గన మాటాడఁ, దదగ్రిమందు మసలంగా సందియం బందు నూ
తనుఁడా ప్రేముడికానిమోము గని తండ్రిన్ జెందు వేయేల? జీ
వనమే బర్వగ నెంచు మించినత్రపాభారమ్ము లెట్లోగదా. 3

వ. అట్టియెడ నుదారుం డచ్చెలిమిన్న చిన్నవోయినవిధమ్మున నున్న తెఱంగునకుఁ దన కన్నులు బన్నమ్ము గన్నయట్లు చింతించుచు సంతాపమ్మగ్గలమ్ముగ డగ్గఱఁ జేరి బుజ్జగించి యిట్లను. 4

క. తెలవాఱిన మొదలెప్పుడు, కలికిరో? గానమ్ము లేక కవితయు కృషిలోన్
మెలపుమఁ గలకలలాడెడి, తలఁ పేమిట్టి కిదినమునఁ దావగ చెడియెన్? 5

మ. కవి యేమయ్యెను? గైత యెంత దడఁగె? జోకలీమాఱు నేమిటలోఁ
జవి నానాఁటికి హెచ్చెనో? యడిగెనో? చంద్రాస్య? పద్యమ్ము లె
య్యెవియేనిన్ రచియించితే! చదువు మేదీ? చూత మందెందు నె
ట్టివిశేషమ్ములు గల్గునో? వెడఁగుబోటీ! యింత వంతేటికిన్.

ఉ. వచ్చిననాఁటఁగోలె నిటు వామవిలోచన? యొక్కనాఁడునున్
ముచ్చట దక్కి యుండ వరమో మయి యీఁగనియంతవంతలోఁ
జొచ్చినదానిఁ బోలె నిటు చూచిన నొక్కవిధాన నుంటి వే
పొచ్చెములేనిదాని కిటు పోలునె? నీవ సునీలకుంతలా. 7

క. చెప్పుమ మది యెట్టిదైనన్, దప్పక తీర్తు ననఁ దరుణి తడవికొనుచుఁ దాఁ
జెప్పఁదగిన దొం దుండమి, నప్పటికిన్ బొసఁగుహేతు వది కల్పించెన్. 8

క. కల్పించి మిగుల నేరుపు, జల్పనశక్తియును గల్గు సఖి గానఁ దగన్
బొల్పి యది యక్కృతమున ద్విగుల్పానినచుదియుఁబోలెఁ గోమలి పలుకున్. 9

ఉ. మాటల కేమి లోపమగు? మానసవైఖరి మాటెఁ గానిచో
నేటికి దాఁచి పెట్టితిరి? యేఁ గనకుండఁగ నిన్న జా, విదే
నాఁటను జూడ లే దొకటి నాకును మీకు రహస్య మున్నదే?
చాటొనరింపఁగాఁ దగిః సంగతి నా కడఁగంగ నేటికిన్? 10

క. మిము నమ్మ కాదె? నాము, ట్టములకు ద్వైవ్యతి నె తటక్కరులా? కటా!
క్రమముగ నను నేటొక టగు, క్రమమునఁజా చెదరు తప్పగలిగనె? చెప్పుఁడీ. 11

క. మీయాజ్ఞ మీఱితినొ? మీ, కాయాసకరమ్ము లైనయాయా కోర్కుల్
పాయక కోరితినో? న, న్నీయెడ నసుఁ జూడ నేల? యే లాతినొకో? 12

ఆ. వె. మొదలనుండి నన్ను నెద నిట్లు భావింతు, రేని యింత చింత పూనకుండఁ
బూవు లమ్మచోటఁ బుడక లేగతి నమ్మ, దాన? మీరెఱుఁగని ధర్మమున్నె? 13

క. ఇఁక మిమ్ముఁ గొల్చు స్నేహితు, లకటా! నను గారవింతురా? వినరే? నా
యెడఁ డొకటి గొట్టినను మా, ధుకరపువాఁ డొకటి గొట్టఁ దొరఁకొనకున్నే? 14

ఉ. పేరిమి దప్పుచో నిచటఁ బెండెలు వట్టుక పేర్ల నేల? యిల్
చేరుదువా? యటన్న మది చెల్లగు పంజరమందుఁ గొన్ని నా
శీర్కరము దా వసించి పయి లేచి చనంగ స్వజాతి దానిపైఁ
గారము నూలుఁగాని తగు గారవమున్ బచరించి యేలునే? 15

క. కాలమునకుఁ బెలి యయితిన్, బలవంతపుబ్రాహ్మణార్థవైఖరి మీకున్
జాలక నగుదాన నైతిన్. దలవ్రాఁతకుఁ జింతసేయఁ దగదే? నాకున్. 16

క. అని బుడిబుడి దుఃఖమ్మునఁ, గనుఁగవ నశ్రువులు దొలఁగఁగా గద్గదని
స్వన మొలయ మాట లాడఁగ, ననువుపడనివిధము దోఁప నది విరమింపన్. 17

చ. "ఇది యొక హేతు వౌనె చెలి? యింతటివంతకు, దాన నేమి యా
న్నది? యడఁగంగ నేల? కనినంతన యేమనువాఁడ? జూడు మ
య్యది యటఁ బెట్టియున్న" దని యాతఁడు తెచ్చి యొసంగునంత న
మ్మదిత పఠింప దించుకయు మో మటు త్రిప్పదు వ్యాజమూర్తియై. 18

క. దాని కతఁ డంతయేనియు, లో నొగిలి తదంగనాతిలోలుం డగుటన్
"మానిని? విను వినిచెద నీ, వా నేరము సైఁప" మనుచు నారంభించెన్. 19

క. శ్రీరస్తు చిరంజీవి యౌ, దారునకున్ దల్లి శోభనావాప్తిగ నా
శీరాదిపూర్వకమ్ముగ, మీ తిన ప్రేమమున వ్రాయుమే లే మనినన్? 20

మ. కనువారెవ్వరో? నీ వెఱుంగవు నినుం గన్నట్టులే పెంచి పె
ద్దను గాఁ జేసి గృహస్థుగా సలిపి సంతానార్థ్యుఁగాఁ జూడకే
చనె మీతండ్రి, యభాగ్యురాల నగుటన్ జాయాప్రజాదూఱు నిన్
గన శీలించితి నేటి కీబతుకు? ప్రాక్కర్మమ్ము నిందార్హమే? 21

క. కడచినదానిని పొరెకుఁ, దడవిన లాభమ్ము గలదె? దారకు నీకున్
బడదయ్యెఁ బురాకృతమి, య్యెడ దానిట్లుండె దాని కెవ్వరు కర్తల్. 22

క. "ధనమును వెచ్చించితి" వని, మనమున దిగులొందఁ గలదె? మనుమలు దీనిన్
దినఁగ, మనమూఁడు పొట్టలు, చనకుండునె? చాలఁ జిరుగఁ జదరయుఁగాదే? 23

క. చెప్పితిఁ జెప్పించితి నీ, యొప్పమి యును దెలిసికొంటి నూఱట గన లే
కిప్పుడిఁక నొకటి వ్రాసెద, నప్పా? యిద్దానికైన ననుమతి గొనుమా? 24

ఆ. వె వయసు కొద్దియైనవాఁడవు గాన నీ, కిష్టమైనకన్నె నేటి తెచ్చి
కొనుము పెండ్లి చేసి ధనమెల్ల మీ కిచ్చి, సంతసింతు మేను సతియుఁ గాంచి. 25

గీ. ఇంక నొకమాట భార్యయం దిష్టమింతు, కయును లేదేని యీ పెండ్లిగాని సుఖను
ఖాల మేమిట్టు లొప్పుటగానునుమ్ము, గేస్తు వగు టెక్కరణినైనఁ గీర్తికరము. 26

క నీయిష్టమెట్టులేని స, తీయుతుఁడవు గమ్ము నీకుఁ దీపి గలుగు నా
రోయువిధ యంట్రివా? యది, పాయనిదే మేము చెప్పవానరమె యనటన్. 27

క. అని వినిపించిన విని యు, వ్వనజాక్షియు సతనిఁ జూచి "వయసున్ గోమరున్
గోనములు గలసతి యుండఁగఁ, జను నే? నీ కిట్లు మమ్ముఁ జక్కన్ బెట్టన్. 28

తే గీ నీవు బాగుగనే యుందు నింద నాది, యెందు కీఱవ్వ? నీకు నే నెప్పుడేని
"భార్య వదలు" మటంచుఁ జెప్పనుగదా? వి, వేకవంతు లెఱుంగని విధులుకలవె 29

క. అని తనమనమునఁ గలవిసు, వునవో యిచ్చకమొ కాని పోలఁతి తగుగతిన్
దనకున్ బోధించిన నా, తనిమనమును గొంతకొంత దారన్ మరగన్. 30

తే. గీ ఉత్తరమ్మును వినిచిన యువతి దానఁ, గొంతశాంతించినట్టుల కుటిలుఁడతఁడు
తలఁచె నాజలజాక్షి యట్టులనె యభిన, యించె మదియున్న తెఱఁగది రూటకుఁబోవు. 31

క. ఆగతిఁ గొన్ని దినమ్ములు, నేగుటయును నప్పుడేని యింతిమనము దా
బాగుపడదయ్యె దానివి, రాగపుగతి గాంచి దాఁ గరము శంకితుఁడై. 32

ఆ. వె. ఒద్ద నుండువారి నొక్కొక్కరిని నల్ల, నల్ల నడుగుటయును నంద ఱెఱిఁగి
యున్నవారలైన నూరకయుండిరె, వ్వరికి వలయు నిట్టిపాడుగోడవ. 33

క. స్యాలకుని నట్లు యమగుణ్ము, బాలకుఁ డగుకతనఁ దగినవనుత్రవ బొంకన్
జాలక యున్నది యున్నటు, లాలలనకుఁ జేష్టయెల్ల నతనికిఁ జెప్పెన్. 34

క. దానివయి దానిదగుకవి,తానూనా నాసక్తియును సహాయము గా "నీ
ఘూనిక తో త్రిటు చేయుట,యే నిజ" మని కనలు గదుర నిటు లెద నెంచెన్. 35

క. ఎవఁడేనిఁ జెప్పినను నమ్మ వశము గా దించుకయును మాయ తెలియఁగఁ దే
యవ్వనిదనె యక్కఁగ గను వీ,నినిపు డయమున దోసమెట్లు నేనూహింతున్. 36

క. అని వచ్చెడికోపము మ్రను,దనమది మును పొంతుకొన్న తాత్పర్యము గ్రి
క్కున మ్రింగఁ గొన్ని నిముసము,లవయము నితికృతివిమూఢుఁడై మారిప్పడియెన్

ఆ. వె. ఎనిమిదేండ్లనుండి యేకశరీరమై, యున్న వన్నెలాఁడి యొక్క యింత
లోన శత్రు వయ్యె,లో మాఱ వెనుకట్టి, చిన్నె లెన్నఁబకునె? చేటుదక్క. 38

క. అట్లు మారిప్పడి యతం డొక్కంతతడవునకుఁ దెలిసి

తే. గీ. ఎఱుఁగ కుంటిని గాని యీహీనబుద్ధి,యెల్లపుడు నిట్టిదే దీనియెడల నిట్టి
చపలభావమ్ము గలదని సారె నొక్క, చెప్పఁడే? మొట్టమొద లొక్కస్నేహితుఁడు

మ. అకటా! పిన్నటినాఁటు నుండియును నత్యాసక్తతన్ సూత గా
నక పేర్మిన్ భయభక్తులన్ గొలుమ ధన్యన్ మాఱ్వ నిల్లాలి నా
రక యీతొత్తువలన్ దగులొక్కని విచారమ్మాదు మన్నంగఁ జే
యుబుచేష్టన్ దగినట్లొనర్చ నిదియే యుక్తంబు దా నెమ్మయిన్. 40

చ. ధనమును వమ్మొనర్చితిని దల్లికిదవ్వయి తాఁరిగుఁబోతులం
దును నొకపద్దు కైకొని యథోగతికిన్ దగువాఁడనైతి నీ
యనుచితకృత్య మంతయును నక్కట! యిద్యాని కాదె? హేతు వే
మనుకొన నేమి లాభ మగు? నన్నియు నింతకుఁ దీరెఁ బూర్తిగన్. 41

ఆ. వె. ఏ తెలుంగనైతిఁ గాని యీదుష్టురా, లింత కింతమఁది నివటుఁ జూచి
"ఇంతకన్న బుద్ధిహీనుఁడు లేఁ"డను, యశము నాకు జగతి కంపెనొక్క. 42

క. అని పశ్చాత్తాపమ్మున, గని హితులకుఁ జెప్ప రండగర్భ మగుటఁ గా
దని యటునిటునున్ దోఁపక, తనలోఁ దా నిమిడి యస్వ్యావారుం డుండన్ 43

చ. క్రిమముగ శంకఁ దక్క యలకంజపిలోవన "నాథుస్యాలకుం
డమలినచిత్తుఁడే" యనుచు నాత్మమదం బొకయింత గాంచుచున్

"కలకంఠులకు తన్నుఁ జూచుటకును రాకేటు తక్కెనొకో!" యంచుఁ గేలిస
ఙ్గము విడి వచ్చె నచ్చెలి యనువారుఁడు చింతిలుచున్న చోటికిన్. 43

మ. వచ్చెనుగాని రాత్రి యొకవైఖరి స్వప్నము గాంచి యుంటచే
నచ్చపలాక్షి యందుఁ గల యాత్మప్రవృత్తిన్ దలపోసి "నీకు రావా
లెచ్చటఁ గాని యేమొ విధి యెట్లొనరించునొ" యంచు సంశయం
బచ్చటఁ జరింప నగ్రమునన్నే యొక భంగిని నిల్చె రిత్తగన్. 44

చ. నిలిచినయంత నచ్చెలికి నేత్రము గ్రాఁ జల్లియుంచె దానికిం
దలరక దక్షిణంపునయనం బగుటన్ మఱికొంత సందియం
బొలయఁగ "నారకే యిటుల నుండుటయున్ గల" దంచు దాని లో
దులుపుచు దేనితోఁ సమంతోయ్యలి దాల్చుచు నట్లె యుండఁగన్. 45

ఉ. ఎవ్వఁడు దేనిగాలి యొకయించుక సోఁకినఁ దుల్లి చూచు నిం
కెవ్వఁడు చేరరాక కెరు రేగి యెదన్ దమిఁ గౌఁగిలించు నిం
కెవ్వఁడు భారమం చెఱుఁగ కిప్పటి కంకమునందు నిల్పు వాఁ
డవ్వగలాఁడి వచ్చుటను నాత్మ దలంపఁ కుమారుఁ డశ్వసేన్. 46

క. అటు నిలువంబడి చింతాజటిలమ్మగునతని చిత్తసరణిన్ గల దే
మిట్టి యొకో? యిటు లింతట్టిలో, మఱిమఱి యాతనికిఁ గల్గు మర్మ మదేమో? 47

క. స్యాలకుఁడు తంపి పెట్టెనొ?, బాలకుఁ డతఁ డేటి కట్టి పని యొనరించున్
గూళలెవరేని వానికి, నీల యిడి వచింపఁ జేసిరేమో? మరలన్. 48

ఉ. ఏ నొనరించుచేష్ట యది యాచినవాఁ డొకరుండె కాక యీ
వానగసేన కెల్లెఱుఁగ వచ్చె? నెఱుంగక యేమి చిల్లి దా
గానని కన్నులన్ భయముఁ గంపము నొందుచుఁ బాలు దాగి నే
గ్గానరె? కొంపఁ దీయుటకుఁగాఁ బ్రయత్నించిరొ యేమొ? యీసునన్. 49

చ. ఎటు దొంకున్? ఘనాంగనకు నిట్టికొలమ్ము వయస్సు రూపము
ల్గ్రుటికము పేర్మి గూర్మి గల కాముకుఁ, డేటికిఁ బోతి? వానితోఁ
గుటిలుఁడు వానికైత యది గొంతుక గోసె, దరిద్రుఁ డేటికి
న్నటి కరదెచ్చెఁ గూళవిధి యద్దము లెవ్వరి నెట్లు సేయునే? 50

ఉ. హాయిగఁ బద్దెముల్ చదివినంతటు వానికిఁ జిక్కెఁ గాని యీ
కోయనికోఁత దన్నెఁ దెలిసికొని గమ్మకిఁ జెప్పె? పాపబుద్ధి. ఛీ!

ఛీ! యని యూతఁ డింక నెడఁ జేసినఁ "జాలును" నంచు జీవమున్
రోయక యెట్టులుందు? సరిరోయుఁ బదల్ ననుఁ జూచి నవ్వఁగన్. 51

ఉ. ఎంతటిభాగ్యమే? యనుచు నెంతయదృష్టమె? యంచు నెంతబల్
వింతలె? యంచు నెంతపార లేరితలంపులె యంచు ముక్కుపై
నింతులు కేలు పెట్టికొని యెల్లపుడున్ స్తుతియించు వారు నీ
వంతయె నిక్కమైనను రవంతయుఁ గానవు జీవనస్థితుల్. 52

గీ. మెఱుఁగు బాలువజాతిలోఁ బొడముపలుగు, లేదఁ సంసారిజనులతోఁ ద్రవలేదె? యక్క-
కిందునే? నేయి" యని మోమునెదుట నెల్ల, వారు నిండుఁప బ్రతికిన భాగ్యమేమి. 53

చ. పొడమితి నేకొలమ్మునను పొందితి మిక్కుటమైనభోగముల్
కడపితిఁ గాల మెల్ల వృథ గాక సుఖమ్ముల కెల్లరయి చనన్
జొడిగితిఁ గట్టితిన్ గులముతో యువ్వలు తెల్లసిబా సనంగ ని
త్యెడఁ నిఁక నేమియైన నగు నెంతయు శాశ్వత మీశరీరముల్. 54

ఉ. ఐనను నాత్మహత్య యది యంత శుభప్రద మంచు నెంచమిన్
నా నెఱజాణచెయ్దముల నాయకుఁ గాదని నమ్మఁ జేసి నా
పై నెవ రిట్లు చెప్పిరొ? కృపారహితుల్ కపటాత్ములిప్పుడ
క్కొని దురాత్ములన్ విడలఁగా నొనరించెదఁ గాక యంచుఁ జొగిన్. 55

ఉ. చిత్తము గట్టి చేసికొని చిన్నతెఱంగిడజాణ గానలో
నుత్తలపాటు లేనిచెలియుం బలె డగ్గఱఁ జేరి వెన్కయై
యుత్తలిగాఁడు బోడి కను లల్లనఁ జేతుల మూసి నంతలోఁ
దత్తరమంది "యెవ్వ" రని తక్కుగకంజసమాగమమ్మునన్. 56

క. మెత్త వడెడిది త్తమ్మును నొత్తిగిలన్ జేసి, చేతు లొక్కింతన దా
నెత్తి వెలిఁ జిమ్మి "సీ!సీ!, తొత్తా! నను ముట్టఁ బోకు తొలఁగు" మటన్నన్. 57

ఆ. వె. డిల్లవోయి తనదు డెందమ్ము పటిమనై, కట్టు దప్పఁ "గలలు కల్ల గావు
కలనమునను గాంచసత్యముల్ నిజ"మని, మనసు మరల ధైర్యమునకుఁ జొనిపి. 58

క. "పరకీయచందమునకున్, జొరబడితిం గాని నుంతసొమ్ముగకై క
క్కురితిం బడనుగదా? యే, తరుణులకున్ లేని విట్టి దశ" లని వగచున్. 59

వ. అని తాఁ త్రిదువాటి యవ్వారిజాక్షి చురచురఁ జూచుచు. 60

ఉ. ఎప్పుడు లేనిరీతి యిది యెట్టిది? యింతటితిట్టు తిట్టి, నే
త ప్పొనరించితిన్?, వెనుక దారి యదెల్లను దప్పె నింతలో
నెప్పులుగుల్ మఱేమి వచియించిరి? నవ్వుల కిట్టు లాడుటో?
చప్పుడు గాక యుండ నను సాగఁగ ద్రోలు నుపాయమో? కదా. 21

తే. గీ. భార్యఁ బాలింపుమని నిన్న వచ్చియున్న, యుత్తరమ్మునఁ జిగురున నున్నయట్టి
తల్లిమాటను బాటింపఁ దలఁచుటొక్క? యే నెచటికేగుదాన? నిన్నిపుడు విడిచి.

తే. గీ. వయసు దార దోసి వచ్చినయప్పటి, నుండి నిన్నుఁ గొల్చి యొకటనైన
భేద మిత లేనిపేర్మి మెలంగిన, దాన నెటుల నిపుడు తలఁగుదాన? 63

తే గీ. వంటబ్రాహ్మణుతోఁ గాని బట్టలుతుకు, వానితోఁ గాని బంట్రౌతువానితోడఁ
గాని లోకమ్ముతోపాటుగా నొకింత, కులికితినో యెంచుకింత మీకులికిపాటు? 64

ఉ. ఇంతకుఁ దప్పు లేనను నికృష్టవణిక్ జను నే? తిరస్కృత
స్వాంత నొనర్ప, నొక్కయెడ నచ్చుటయున్ గలుగున్ దొసంగు; ర
త్యంత విచారణల్ వలయునా? "యదె దున్నకు దూడ పుట్టె" న
న్నంతన "పట్టుదె" మ్మనఁగ నౌనె? భవాదృశుఁ డైనమేటికిన్. 65

చ. అని నిలుపోప రామి నయనాంచలసంచలదశ్రుమాలికల్
పెనఁగొని గద్గదస్వనము పేరి వచస్సృతి దప్పఁ జేయ నా
తనిపదముల్ శిరమ్మునకుఁ దాకఁగ నొయ్యన వ్రాలి యేడ్చె న
క్కనకనిభాంగి యాతనికిఁ గంటఁ దడిన్ జనియింపఁ జేయుచున్. 66

క. విరిసెడికోపము పొరిఁబొరిఁ, బురికొనఁగాఁ జేసికొని నపుంసకుగతి ద
త్తరపాటు దక్కియుంచుక, తరలి మరలఁ బల్కె నయ్యుదారుఁడు దయతోన్. 67

క. ఎక్కడిది నీ కెక్కడిసే, నెక్కడినమ్మకలు? వలపు లెక్కడ? కొన్నా
ళ్లక్కఱ పడి తిరిగితి మ్మామక్కువ లన్నియును నాఁటిమాటలు చెలియా! 58

క అప్పటినీవును వేఱొ, యప్పటియానేను వేఱొ యప్పటికాలం
బిప్పుడు రమ్మన వచ్చునె? యిప్పటికిన్ దగినరీతు లిప్పుడు వచ్చున్. 69

ఉ. రొక్కము లేక కాదు నిను రోసియుఁ గాదు మఱొక్కలేమకున్
దక్కియుఁ గాదు చెప్పెద యథార్థపుసంగతి చిత్తశాంతిలోఁ
గుక్కలరీతి నొక్కవెలఁదోమలికై పలుమంది చేరినన్
జిక్కు లనేకముల్ గలుగు ఛీ! యసహించి విరక్తి చెందితిన్. 71

క. అని యట నిలువఁజాలక, చని వేఁబోక్కుచుఁ గొంత శాంతించియు న
వ్వనితన్ సుకవిన్ సహితమ్ముగ నె యిలు వెడలింప నెంచి కఱకువాదముఁగన్ 72

ఆ. వె. తగినమిత్రు నొకని దగ్గఱఁగాఁ బిల్చి, కార్య మిట్టి దని యనఁగా నతండు
సంశయించి పిదపఁ జాన యున్నెడ కేగి, యిట్టులనియెఁ జిన్నయెలుఁగు దోఁప.

చ. వెలఁదిరో! యుగ్రుఁడై యటఁచు వెల్గుమ నుండెఁ దటాల్న నిర్వ్యథం
దొలఁగుము లేనిచోఁ గలుగుఁ దొందర లెట్టివియేని యింకఁ బైఁ
బిలువఁగ వచ్చు నీ వపుడు పేరిమిమై నటు రాను వచ్చు, నిన్
దలఁచిన నీరు గాఁడె? యిటు తా వృథగా వెడలింప నేటికిన్. 73

క. అని యెన్ని చెప్పినను న, వ్వనిత వినదు దానియెడల భయభక్తులతోఁ
జను నాతఁ డేమి సేయు? నె? వనిత మగు? దాని నచోటు వాసన్ జేయన్. 74

క. పదపడి లోఁబడ యగుటన్, గదలించెన్ సుకవి నిల్లు గదలి చనెడియా
త్మదయితు చందమ్మునకున్, మదిఁ దనదశకన్న వెలఁది మలమల మఱుఁగున్. 75

క. అటు లొక్క రెండుదినములు, కటకట! యని యెల్లరకుఁ గలి? యనశన
స్ఫుటకఠినోపోషణముల, నటఁ గదలక యతనికరుణకై కాచునెడన్. 76

తే. గీ. కరుణ యొదవియు నాతఁడక్కలికి యెఱుఁగ, నుంశవిధమున దాఁచి "యి
ట్లొంటినింటు, విడుచుపిమ్మటకలసిన డిదికిటుకు, రమ్మనినబుద్ధిగానుండురమణి" యనుచు

క. లోనెంచి దాని నానా,నూనవిభూషణకదంబ మొకట్రియుఁ గొన క
మ్మానినియిలు చేర్పించియు, దానిజనని కిట్టువార్త దా నంపించెన్. 78

క. నీకామిని దుర్మదంపుఁ, బోకిళ్లను నాకు రోఁత పుట్టెఁ "జను" మంన్
వే కదలదు రెణ్ణాళ్లై, శోకించుచు లంఘనముల నుఱ్ఱుక్కుచు నుండెన్. 79

తే. గీ. దానియాస్తి యావత్తు నీదగ్గఱ కిపు, డంపితిని నీవు వచ్చి నీయాత్మజాతఁ
దీసికొనిపొమ్ము లేనిచో దీనిని బల, వంతముగ నిల్లు వెడలింప వలసి వచ్చు. 80

క. అనుమాట వినినయంతన, చని తా నవ్వేశ్యమాత జామాతను నే
ర్చినరీతి వేఁడికొని యాత్మనిచవుఁ గాన కంతఁ దనయన్ గనియెన్. 81

క. మెలమెల్లన బోధించియుఁ, జలమున రానొల్లననెడిచానన్ బలిమిన్
వెలికిన్ గొని చనె నదియు,వ్వేఁ దనయిలు సేరి లోన వగచుచునుండెన్. 82

క. ఇదియంతయు విని "దైవము, బ్రిదికించె న్నన్ను నాదుపట్టయి" యని య
మ్మదిత యిలుసొచ్చెఁ గవ్యపుశరదు "దదియేమనునో" యనెడిశంక వెఱబడన్. 83

చ. కళవళమందుచున్ వెతలఁ గందుచుఁ గుందుచు నున్నబోటి య
వ్వల వలపున్ మగండటకు వచ్చినయంతన తేఱిచూచి వె
ల్వెల దిగఁద్రావి యాతనిచవిన్ బడి యుల్కఁగ సొగ నద్దిరే!
వెలచెలి కబ్బునవ్విరహవేదన లీఁద నశక్య మెట్లగున్. 83

ఉ. "ఏమిటికై వరించితివొ యివ్విడఁగుంగవిఁ దీఱెఁగాదె! యా
యామద మెల్ల, నింకయిన నవ్వలి కంపక కొంప కేమటం
చీమెయి దూర్చెదే?" యనుచు వృద్ధ వెసన్ దలనోరు మొత్తుకోఁ
గోమలి లెక్కసేయకయ కూటములన్ గరఁగించునక్కవిన్. 84

ఉ. అగతి నిర్భయంపుసుఖ మందుచు నాగజయాన లోన నా
నాగతి "నాప్రియుం డిటకు నాకయి నాఁ దనయుంత వచ్చి బ
ల్లోఁగినవాఁ డెటుల్ దలఁపులో ననుఁ బాయఁ గలండు దుర్మతుల్
వాఁగెడికూఁతలన్ విడుచువాఁడె! యతం" డని యెంచు సారెకున్. 85

చ. అచట నుదారుఁడున్ దరుణికై వగఁ జెందుచు నెప్పుడేనిఁ దా
న చని వెలందిఁ జూచుటకునై మది నెంచియు నట్టులెఁచో
"సచివులు భృత్యులున్ మిగులఁ జౌకఁగ నెంతు" రటంచుఁ గొంకు "న
వ్విచికిలగంధి సాటి పదివేలను లే" రని లోనఁ జింతిలున్. 86

క. డోలాయమాన మగుమది, తో లీలలు దక్కి యతఁడు తొయ్యలిఫోటో
లాలోకించుచుఁ గుందుచుఁ, గాలమ్మును గడుపుచుండెఁ గళవళపడుచున్. 87

క. ఆరీతియొల్లఁ గని "య, వ్వారాంగన యిటకు మరల వచ్చుట తగ దం
చారూఢి నతనిమిత్రులు, వారించెడివలను జూచువా రయి కడఁకన్. 88

తే. గీ. దానియప్పటివర్తనఁ దథ్యముగ నెఱిఁగి "యిప్పటికేని యాగంగులాఁడి
వాని వదలదు నీకు నీవంత యేల?, కావలసె నేనిఁ బట్టియీఁగలము మేము" 89

క. అనుడు "నటులాచరించు నె?, వనితకుఁ బొరపాటు మొదల వచ్చెనుగా క
ప్పని బుద్ధికృతము గా" దని, తనమదిలో నున్న తెఱఁ గతండు వచింపన్. 90

క. వారును నొకసమయము గని, యారామామణికిఁ గవికి నరుచేరిక క
న్నారంగన్ జూపంగ ను, దారుని రాగాంకురము మొదటికి నశించెన్. 91

క. తనతప్పిదమును బ్రియుఁడే, కనలారఁగఁ జూచుటయును గాంత యొకవిధం
బున నప్పుడు బొంకి నమ్మమి, నన రానితెఱంగు లెల్ల ననిపించికొనెన్. 92

చ. పదపడి యింక నాతనికృపన్ గడియించుట దుర్లభం బటం
చెదఁ దలపోసి యాన మొదలే నశియింపఁగ ధైర్యమంతయున్
వదలి "యిఁకేట్టిబెట్టుసరి! వైఖరి బొత్తిగఁ దప్పె" నంచు న
మ్ముదిత "యుపాయ మిట్టి" దని మూఁటికి నెంచి కృతప్రయత్నయై 94

మ. తనకున్ దానయి యొక్కరేయి యతనిన్ దర్శించి దీనాస్య యై
యనుమాన మ్మొకయింత లేక చరణమ్మందున్ శిరం బుంచి, పే
ర్మి ననున్ వేఁగరుణింపఁ దప్పదనుచున్ మే లెంచు మంచున్, వచిం
పనిదయ్యున్ స్ఫురియింపఁ జేసి కరుణన్ బాటింపమన్నంతటన్. 95

ఉ. కుందుచు నింటి కేగి దవమం గలతెల్వి యదెల్ల దైన్యపుం
జందమునంద చేర్చి యొకజాబిటు వ్రాయఁగఁ బూనె నద్దిరా!
చందనగంధులెట్టిఘనసాహస మైన నొనర్చి బొంకి నా
గుం దమచెయ్యలన్ వెనుకఁ ద్రొక్కఁగఁ జేయుదు రెట్టి కృద్ధునిన్ 96

క. యమ్మా రార్వె గారికి, నమ్మినమీదాసి చరణనతముఖి యై దం
డమ్ములు సారెకు మ్రొక్కుచు, నిమ్మెయి వ్రాసికొనుమనవు, లియ్యవి యయ్యెన్

చ. ఎనిమిదియేండ్లనుండి మిము నీక్షణమున్ బెడఁబాయనైతిఁ గా
దని తమ రూరికిన్ జనినయప్పుడు కాలము లెక్కపెట్టుచున్
దినములు ప్రుచ్చుదాన నిదె దేవునిచెద్దియి నాలు నాళ్లనుం
డి సెనరు మాలి మీరు కరుణింపమి నీగతి నుంటి నొంటిగన్

క. ఇఁక నుండఁజాల నాచే, యొకుటిలచేష్ట లవి యెన్నియో మనమున లె
క్కకుఁ దా మెఱింగి యోజిం, చి కరుణ నిల్పఁ దగు నాదుజీవము తటితోన్

క. పే రేల చెప్పవలె నన్, బ్రేపించి రిటుమీకుఁ బ్రియము గలుగు వా
రారయ కాదుర్బోధకు, ధీరత్వము గోలుపోయితిన్ జెడితి నిటుల్

క. నాకర్మమ్మునఁ గలపని, యేకారణమైన నేమి! యిటు లోకపఠిఁ దాఁ
జేమారె నిక్క మిది పై, శోకించితి మొదలఁ దెలివి చొప్పడదయ్యెన్. 100

చ. తదుపరి యొంత యేడ్చినను దాఁ "జెయి గాలినమీఁద నాకులన్
పెదకుట, కంటి దయ్యె ననుపోఁడి గా గణియించి యిట్టిబె
ట్టిద మగుకంతకున్ జొనుపుచే యొకయాటగ నెంచి వార న
స్నది పొనరింపఁ జేసి, రెవరైనను గర్మము దాఁటువారమే? 101

క. ఈగతి నాతల వ్రాసె వ్ర, హ్మాగతి విధి, తలఁపు మిమ్ముఁ దగులమి నోరన్పై
రాగిల్లి మనఃపూర్వక, భోగము గావింప లేను పొరఁబడి చెడితిన్. 102

ఉ. ఏకాలమందుఁ బుట్టినను నిన్నిదినమ్ములనుండి మీగృహాం
బేకనివాస మాటు నిఁక నిప్పుడు పుంగొలపుంగృహమ్మున
న్నాకుఁ బదమ్ము లాగవు ధనమ్మను వద్దు సునమ్ము వద్దు నా
రాఁకిటు మాత్రి మొప్పుము కరమ్ములు మోడ్చితి నేడ్చితిన్ సఖా.

చ. కడుపున కింత యన్నమును గట్టుకొనంగను బ్రాఁతచీరలే
నిడుఁ డిది చాలు నాయసువు లెంతకు నీ చెడుమేన నుండు న
క్కుడదనుకన్ భవచ్చరణకంజములన్ గని పెట్టుకుండు నిల్
దుడిచెదఁ బిక్కలన్ బఱతుఁ దొట్టికర్మము నెంచుమన్ ప్రియా.

ఉ. ఇచ్చక మంచు నెంచకుఁ డిఁకెన్నఁడు నన్నును గూడ వద్దు పై
రచ్చను వ్రాసి యిచ్చెదను రాగి దుకాణియుఁ గోరకుండ లో
నచ్చదు నాకుఁ దల్లికిని నాథ? యెటుల్ వసియింతు నింట, నా
ముచ్చటిదొక్కటే, చిగురుము ద్దిటు చెల్లఁగఁ జేయు మెమ్మియున్. 106

ఉ. మీ రెటు సేయు మన్న నటు మీఱక చేసెదఁ గన్నులార మి
మ్మారయ టొక్కటే వలతు నన్యము గోరను మీదుదాసికిన్
చేరిక నిచ్చి పాదములఁ జేర్పఁ డదే పదివేలు దీని నిం
కేరికిఁ జూపకే పనుపుఁ డించుకవార్త, క్షమింపుఁ డన్నియున్. 107

క. ఇచ్చయొ యనిచ్ఛయో మీ, రిచ్ఛపలస్వాంత కిపుడ యోర్పఱుపవలెన్
బొచ్చెమ్ము వలవ దది మీ, యచ్చరములతోడ వ్రాయ టుభ్యర్థింతున్. 108

క. అనివ్రాసియంపుటయు దా, నిని గని యాతండు మనము నీరగుటయు మా
నినిఁ దలఁచి తలఁచి తనలో, ననుకొను నిక్కరణిఁ బేర్చు మగ్గల మగుడున్

మ. అకటా! యంతటి దాని కిక్కరణి దైన్యం బింత వాటిల్లునే?
వికలత్వం బకటా! నృపాంగనగతిన్, వేయంది సేవించు దా
నికి దాస్యం బుచితం బె! యెంతవగపున్ జిత్తమ్మునన్ లేనిచో
సకి యీనీచత కొప్పునే!, చెలిరో! పశ్చాత్తాప మిట్లున్నదే? 110

క. కానిమ్ము నిన్ను మరలన్, బూనిక మైఁ గొన్న మొగము పొంతను లోకుల్
"ఛీ! నిన్నుఁ" డనుచు నుమియరె!, నానేరం బేమి? యిపట నాశీఘ్రణికో. 111

పాణిగృహీత.

ఉ॥ నీటును గోటునున్ దగిననేరుపు నోరపు వన్నెచిన్నెలున్
దేటయుఁ దెల్వియుం గలుగు నెయ్యపుఁ బొయ్యెలు లెందఁ దేని నీ
పాటి వెలందు లౌదురె? సెబాసు! బళా! వహవా! వహవ్వ! నీ
మాటలసౌరు తీరు గలమానిని నేను జగానఁ గానఁగా.

చ॥ గఱగఱ లాడు గాగరలు కంగులు రంగు లెసంగు రైకలున్
హారువును మురువ్వనం దగుపయంటలు పోడరు లత్తరుల్ విరుల్
గర మలరారుభూషలును గాక వెలందు లటంచుఁ గల్గిరే?
సరసిరుహాక్షి? మీకొలము చానలలో నిను దక్క నొక్కడన్. 112

చ॥ అగుదువు సోయగమ్ము గలయట్టి విలాసిని వైన నేమి? నీ
సొగసును జూపు నోపులును సుందరి! వ్యర్థము లంచుఁ జెప్పఁగా
దగు నది యేమనన్ వినుము తన్విరో? యోగ్యత లేనియప్పు డ
మ్మగువను బొందువాఁ డనగ మాలఁడొ? మాదిగవాఁడొ? గాఁదగున్. 114

తే. గీ. ఎంత సౌందర్యముండిన నేమి ఫలము? యోగ్యత యొకింత గలుగని యువతిమణికి
నెన్నఁగ లెట్టి హృదయేశు డెట్టి కులుకు లుండినను బొట్టు లేదన్న ముండ యనరె?

తే. గీ. నిన్ను నిందించుకన్న చు నన్ను నేన, నింద యొనరించుట దిసుంచి చంద మతివ!
గాన నావంటి విశ్వాసహీనుఁ డెందుఁ, గాన రాఁడు జగమ్మునఁ గలికిమిన్న.

ఉ. ఎందటి నైనఁ జూచితి నికెందటి నైనను జూడనుంటి నో
సుందరి! నీదు చంధమును సొంపును నింపు దలంపు నింపు నే
మందు! నవారవిందవదనా? పద నామొద నాటఁ బోవు నీ
కుం దగునంద కానిఁ గయికొందువు నా కయి కుంద నేటికిన్.

క. అని యచ్చెలి తనయెమటన్, గనుపట్టిన భాతి దోఁపఁగాఁ బల్కుడియా
తని చందము గని దూతిక, యను, "నయ్యా! నన్నుఁ బంపరా! యఁకనైనన్". 117

క. దానఁ దెలివొంది "తనయు, జ్ఞానభరం బది యొతింగెఁ గా!" యని లజ్జన్
లో నొందుచుఁ "జను ముత్తర, మే నీ తే" దని వచింపు మేట్రికిఁ దదయన్,

చ. అన నదియేగ, నంతవఱకా జలజాక్షి యటుఁ "బోయి దూతి రా
దనుకొను లేఖ తెచ్చునొకొ?" యంచుఁ దపించు "నో సంగమందు నే?"
యని ధృతి గాంచు "నట్టి యడియాసలె" యంచు నిరాశ నించు "దే
వుని దిని ప్రాణముల్ విడుతు నే" ననుకొంచుఁ గశించు మందులన్. 119

ఉ. నేర్చియు నేరనో యిటుల నే నొనరించితిఁ దప్పు, దాన బల్
పేర్చినయాగ్రహమ్మునను బ్రేమ యొకింతయు లేక యింత న
న్నేర్చునె! భార్యనే? పడపుటింతిని గానె? యిదెంత దోస మీ
చర్చ యదేల? యాతనికిఁ జచ్చి యశ మ్మొనఁగూర్చు టొప్పదే. 121

క అని కృతనిశ్చయయై విషమును సిద్ధము చేసికొని యమోఘవ్యవసా
యనిబద్ధచిత్తయై యుం,డు నెడఁ దటి కేగి యయ్యనుంగుఁ జెలియున్. 122

క. "ప్రియు త్తర మీ లే" దన, నత్యంతామగ్నఘూర్ణితాంతరయై "ప్రా
ణత్యాగమె వర మిఁక సం, స్తుత్యనుగుణంపుబ్రతుకు చొప్పడ నేలా?

క. మును వేశ్య లొక్కకొందఱు, తనువుఁ విటుతోడ వీడి తద్దయుఁ గీర్తిన్.
గొని రేను విటువియనమతి, కని ప్రాణం బూడ్చి సుచిరయశముఁ గొందున్

క. అని మరల మనము వెనుఁదీ, సినఁ ద త్తరపాటు దక్కి చెలి సంక్షేప
మ్మునఁ దనయుద్యమమును నా, తని కీగతి వ్రాసెఁ దెగువ దైవారంగన్.

ఉ. ఇంతకు మున్ను మీకు లిఖియించిన కమ్మప్రకార మేను మీ
చెంత భవత్పదాబ్జములసేవకు నై బ్రదుకన్ దలంతు నో
కాంత! బహూక్తు లేల? యది కష్టము? యిష్టము? నేఁటిరాత్రి కే
పంతము మాని తెల్పు టది బాగని యెంచి నమస్కరించితిన్. 125

క. అని వ్రాసి మరల నంపినఁ, గనుఁగొని లోలోన నతఁడు కరుణవొడమియున్
వెనువెంటఁ గోపఁ మొబ్బఁగఁ, దనలో దా ని ట్లొకింత తల్లడ మందున్. 126

ఉ. చచ్చుట నిక్కమే యగు విశాలవిలోచన, చావ యుండుఁ గా
కిచ్చట కెట్లు రాఁ దగు? నిహీ! యని యెల్లరు నవ్వరే? సరే
యచ్చటులాక్షి యీపయిఁ గులాచరణం బొనరించి కాలముం
బుచ్చుటకన్నఁ జచ్చుటయె పోలికడు మే లగు నెన్నిభంగులన్. 127

వ॥ అని యుద్దానిం దలంచుకొని.

ఆ. వె. ఇప్పుడు చావ నేల? యింతకు మున్న చ,చ్చినది నీవ కాదు చెలి యమిన్న
వీఁడు నట్టివాఁడె, ఖేదమ్ము ల్గునే?, మనకు నెన్నఁడేని వనజనయన. 128

ఉ. పుట్టరే? గిట్టరె? జనులు పుట్టిన నే మగుఁ? గిట్ట నేమగున్?
గట్టుగ నర్తనమ్ము చెడి కాపథవర్తను లైనవారి కె

ప్పట్టున సౌఖ్య ముండ దథవా యొకపట్టునఁ గల్గుఁగాక దా
నిట్టిద యౌ నిసీ! చెడితి నెమ్మెయి నన్ విడఁగొట్టి తంగనా.

మ. గృహిణీవ్రతమందు నీవుఁ గలరక్తిన్ గాంచి నీహేతువై
"బహుదుశ్శీలయు మీకొలమ్మె గుణముం బాటించు" నం చెంచితిన్
మహిళారత్నమ! యన్నియున్ వ్యథలె నీమాటల్ సెబా! సింతయున్
బహి వెట్టన్ బడి ప్రాణ మోర్చు మనుచున్ వాంగెన్ విధాత్రృం డహో.

ఉ. ఏనును జీవ మోర్చుకొనికే ప్రియతింతునో? దాన నేమగున్?
మానిని! యాఁడుదాని కది మన్ననఁ దెచ్చెడునట్లు పూరుషుం
డేని నొసంగఁ దెక్కరణి నిన్ విడియుండుదు నేమెయిగమ్ముతో
నే నినుఁ బూర్వమున్ బలె గణింతు? ఘటింపవు రెండునున్ జెలీ. 182

క. అని యత్తుదిశాబునపును, దనప్రియుత్తరము నిడక తరుణీమణి దూ,
తిని నంపుడు దా నచ్చెలి,విని యావె నొడలు వీడ విసమున్ మెసవెన్. 183

క. అక్కటతన సత్తలోదరి, మిక్కుటమగు నార్తిగూరి మృతి గనుటయు నీ
వెక్కసపువార్త విని మది,నెక్కుడు చింతించె వాతఁ డిదియొప్పదొకో. 184

చ. అయ్యదియెట్టిదైన, హృదయంబు సదా తదధీనమౌగతిన్
నెయ్యముమై మెలంగునలనీటు వడంగుబొజుంగు నేఁటి క
ట్టొయ్యలి యాత్మ హేతువున దుక్కుమెయిన్ మృతిఁజెంద నెంతగా
దయ్యముసేఁతకై వగచి తాళఁగలే కెదఁగుందఁగావలెన్. 185

క. పగవారల మృతికైనను,దగు వారలహృదయమునకుఁ దాపము దవులున్
మిగులఁ బ్రియమైన యాస్త్రీ,యగపుంగని కతఁడు శోకమందుట తగదే! 186

చ. అరసితిరే? యుదారుగతి, యక్కట! యెంతయు వచ్చె! దివ్యమా?
మురిగ యశంబు గంగఁబడెఁ జొక్కపు మేని పసం ధసంగ దు
ర్భరమగు పాతకం బొకటి వైఁబడె దుఃఖముతోడిపాటహో
దురితపుసంత వారసతితోఁ దగునే? తగులాట మేరికిన్. 187

వ. ప్రదపడి యయ్యుదారుండును.

ఉ. దానిప్రసక్తిమెల్ల దిగఁద్రావి స్వకీయపురమ్ముఁ జేరి యా
పైని స్వభార్య దాను నొకపాటి గృహస్థుపొలెక్కు నుండి ర

జ్ఞాన మడల్లఁ బోయె భవసాగర మెందు నసార మంచు లో
లో నెఱిఁగెన్ మహాత్మ్యుడల లోలుఁడు గామియు దానఁ జేసె నిన్. 138

క. ఆపయి వేశ్య లనినఁ ద,ద్వ్యాప్తవృత్తి గలవార లనిన నత్యధికాసూ
యాపవరుఁడై చూచు స్వ,లోపములన్నియును దలఁచి లో లజ్జించున్. 139

చ. తనభయ మింత లేమిని యదాయద లౌనలయగ్రహారముల్
గనుఁగొని వానిపై ఋణము గల్గుటకున్ మది రోసి వానినె
ల్లను వెసఁ దీర్చి తల్లి తనలక్షణముల్ గని సంతసింప నీ
తిని గనె నెల్లభంగుల సుదీర్ఘయశం బనిశంబు గ్రమ్మఁగన్. 140

గద్య.

ఇది శ్రీకింకవీంద్రఘటాపంచానన విద్వత్కవిబాలకళానిధి
బాలసరస్వతీ శతావధానితిరుపతివేంకటేశ్వరులచే
రచియింపఁబడిన పాణిగృహీతయందు
సర్వమును
షష్ఠాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

సంపూర్ణము.